
ఆంధ్రసచిత్ర
వారపత్రిక




13-9-61
25 నయాపైసలు



మహాయాత్ర
ఫొటో ఎస్ జి శేషగిరి (కోయంబత్తూరు)




పిల్లలందరికీ ఇష్టం
బ్రౌన్ అండ్ పాల్సన్‌వారి బ్లామాంజి



బ్రౌన్ అండ్ పాల్సన్
సువాసనగల కార్న్‌ఫ్లవర్

బ్లామాంజి నోట్లోవేయగానే కరిగిపోయే అత్యుత్తమ ఫలాహారము దీనిని మీరు బ్రౌన్ అండ్ పాల్సన్‌వారి సువాసనగల కార్న్‌ఫ్లవర్‌తో చేస్తే సర్వదా భోగ్యమైన సఫల సిద్ధం, ఎందుచేత నవగా బ్రౌన్ అండ్ పాల్సన్‌వారి కార్న్‌ఫ్లవర్ మెత్తని సమాన చిక్కదనముగా మిశ్రమ మగును ఏమాత్రమూ ముద్దగా కరుడు కట్టదు అది 5 రుచికరమైన సువాసనలలో లభించుచున్నది వనిల్లా, రాస్‌బెర్రీ, కారమెల్, స్ట్రాబెర్రీ, పైనాపిల్ బ్రౌన్ అండ్ పాల్సన్‌వారి ఇతర వివిధ రకములు, పేటెంట్ కార్న్‌ఫ్లవర్, రైస్లీ వెరైటీ కస్టర్డ్స్, కస్టర్డు పౌడరు.



బ్రౌన్ అండ్ పాల్సన్
ఫ్లేవర్డ కార్న్ ఫ్లవర్

కార్న్ ప్రాడక్ట్స్ కొ., (ఇండియా) ప్రయివేట్ లి.,

ఉచితం ఉత్సాహకరమైన కొత్త ఫలాహారముల ఉచిత పుస్తకము కోసం ఈ కూపన్, పూరించి పంపండి ఇంగ్లీషు, హిందీ, తమిళం, తెలుగు గుజరాతీ, మలయాళం, మరాఠీ, ఉరుదు లేక బెంగాలిభాషలలో లభించును (అక్కర్లేని భాషను కొట్టివేయండి)

తపాలా ఖర్చుల నిమిత్తం 25 న పై. తపాలా బిళ్లలను నేను ఇందుతో పంపితిని

శ్రీ శ్రీమతి కుమారి ....

చిరునామా ....

డిపా నం APW-9

కార్న్ ప్రాడక్ట్స్ కొ (ఇండియా)
ప్రైవేట్ లిమిటెడ్
పోస్టుబాక్సు నం 994, బొంబాయి 1
ఈ బహుమతి భారతదేశంలో మాత్రమే

ద. భారతదేశంలో ఏజెంట్లు ప్యారి & కం లి.

ఉత్తరాలు

ఢిల్లీ లేఖ

30—8—61 తేదీ సంచికలో ఉత్తరాల శీర్షికలో 'న్యూఢిల్లీ లేఖ' ను గురించి సోదరి 'శిరీష కుసుమ' శ్రీకృష్ణగారిని విమర్శించడం ఏమీ బాగా లేదు

రాష్ట్రపతి ప్రాణం రక్షించడమే ప్రధాన సమస్య అయినప్పటికీ, ప్రభుత్వ ఆస్పత్రులలో వారికే నమ్మకం లేకుంటే, సాధారణ ప్రజలకేం ఉంటుంది ? తాము నడుపుతున్న వాటిపై తమకే గురిలేకపోతే ఇక వాటిని నడపడం దేనికి ? 'ప్రాణం' అంటే అందరిదీ ఒకటేగదా ! గొప్ప, బీదా తారతమ్యా లుండకూడదనే ప్రజాస్వామ్య సిద్ధాంతం ఇక్కడ దెబ్బతింటుంది హోదా ఉన్న వారికి ప్రత్యేక చికిత్స ! సాధారణ ప్రజలకు సాధారణ చికిత్స !!

అ దేవ్ (రాజమండ్రి)

గళ్ళనుడికట్టు

66 వ గళ్ల నుడికట్టు లో అడ్డము 11 కు మీరిచ్చిన ఆధారం "అటునుంచి అంగీకారం"నకు సరియైన జవాబు, అనుజ్ఞ అని నా అభిప్రాయం కాని 66 వ గళ్ల నుడికట్టుకు జవాబులో మీరిచ్చిన జవాబు "ప్రతిజ్ఞ" సరియైన జవాబు కాదు

మొడియం దేవవ్రత్‌గుప్త (పాతకొత్తచెరువు)

శబ్దరత్నాకరం చూడండి

హోటల్ వ్యాసం

సి వి రాజగోపాలరావుగారు వ్రాసిన "కామితార్థప్రదాయినీ కాఫ్యాలయదేవతా" అను శీర్షికలో ఈనాటి కాఫీ హోటళ్ళు మన దైనందిన జీవితంలో ఎలా సహకరిస్తున్నదీ చక్కగా వివరించారు ఇట్టి ప్రజాభిరుచులను తీర్చిదిద్దగల వ్యాసమును అందించినందుకు నా ధన్యవాదాలు

వి సి వెల్మకల్ (గుంతకల్లు)

* * *


"కామితార్థప్రదాయినీ కాఫ్యాలయ దేవతా" చదివాను చాలా బాగుంది వారు అనినట్లు ఈ దినములలో కాఫీలలో "పాలపొడి"ని విరివిగానే వాడుచున్నారు ఇదేవిధముగా ఇతరవాటినిగూర్చి కూడ వ్యాసాలు వ్రాసి వాటినిగూర్చి తెలుపగలరని ఆశిస్తున్నాను

ఎం సత్యనారాయణ (మెదక్)

అరిసెలు

మందరపు పద్మగారు వ్రాసిన "అరిసెలు" కథలో అరిసెలు పెనంమీద వండినట్లు వ్రాసినారు అరిసెలు ఎలాగున ఉంటవో తెలియని పెరిశాస్త్రులుగారివలెనే కథ వ్రాసిన పద్మగారికి అరిసెలు ఏలా వండుతారో తెలియదను కుంటాను పూర్వకాలపు పిండివంట గనుక తెలియకపోవచ్చు.

[illegible] ★


బెణికిందా?
రవ్వంత అమృతాంజనము రాయండి
నిమిషంలో నొప్పి తగ్గుతుంది
జలుబూ, జ్వరాలూ, ఒళ్లు నొప్పులు — వీటన్నిటికి అమృతాంజనం ఉపయోగించండి మీ కుటుంబాని కది శ్రీరామరక్ష నొప్పి కలిగినప్పుడు ఒక్క పిసరు రాస్తే చాలు ఇంట్లో ఒక్క సీసా ఉంటే నెలల తరబడి అటివస్తుంది
AMRUTANJAN
The Pain Balm
Amrutanjan Limited
అమృతాంజన్ లిమిటెడ్
మద్రాసు-4, బొంబాయి-1,
కలకత్తా-1, న్యూఢిల్లీ-1
JWT AM 1428


బిన్‌టెక్స్
చేనేత వస్త్రాలు
చెక్కు చెదరని — రంగుచెరగని — చక్కటి బట్టలు
బిన్నీవారి సహాయ సహకారాలతో తయారై విక్రయించబడుతున్నాయి
BINNY & Co (MADRAS) LTD
BINTEX
MADRAS
లుంగీలు
తలగడా గలీబులు
చీరెలు
తువ్వాళ్లు
దుప్పట్లు
ధోవతులు
తెరలుగానూ, బల్లలమీదా వాడే బట్టలు
చొక్కా గుడ్డలు
బిన్‌టెక్స్ చేనేత వస్త్రాలను మీరు కళ్లుమూసుకొని కొనవచ్చు గట్టి దారమే వాడాలని ఖచ్చితంగా చెప్పి నేయిస్తారు బిన్నీవారు సాంకేతిక విషయాలలో సలహాలు, డిజైన్లలో సూచనలూ ఇచ్చి తోడ్పడతారు రంగు వెలిసిపోకుండా, బట్ట పిగిలిపోకుండా కొలతలు ఖచ్చితంగా ఉండేలా కట్టుదిట్టంగా తయారయేట్లు చూస్తారు
మా అనుమతిపొంది, ఈ క్రింది బోర్డును ప్రదర్శించే బిన్నీమిల్స్ స్టాకిస్టులవద్ద బిన్‌టెక్స్ చేనేత వస్త్రాలు దొరుకుతాయి
WE STOCK
QUALITY FABRICS
THE BUCKINGHAM CARNATIC C'Y LTD MADRAS
THE BANGALORE WOOL EN COTTON SILK MILLS C'Y BANGALORE
BINNY & CO. (MADRAS) LTD
బిన్నీ & కంపెనీ (మద్రాసు) లిమిటెడ్, మద్రాసు
JWT/BY/BX 1390

బుధవారం · 13-9-61
ప్లవ సం॥ భాద్రపద శుద్ధ తదియ
సంపుటము 53 సంచిక : 53

స్థాపితము:
1908

* * *

ముఖ్యసంపాదకుడు
శివలెంక శంభుప్రసాద్

* * *

సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ

* * *

విడిప్రతి : 25 న. పై
సంవత్సర చందా : 13-0-0 రు

* * *

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టివీధి, మద్రాసు-1

★

ఊమెన్ కార్టూన్స్ — లోకంపోకడ



'అతడు వెళ్లిపోయేవరకు ఇక్కడే దాక్కుందాం. కనిపించామా ! పార్టీ ఎన్నికల నిధికి విరాళం ఇవ్వమని ప్రాణం తీస్తాడు.'

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు:
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు


విషయానుక్రమణిక

శ్రీశైల ఆలయ ఉద్ధరణ నిధి

'ఆంధ్రపత్రిక' సేకరిస్తున్న శ్రీశైల భ్రమరాంబా మల్లికార్జున స్వామివారి ఆలయ ఉద్ధరణ నిధికి సెప్టెంబరు 2 వ తేదీనాటికి రు. 41,150-91 వసూలు అయింది. యథాశక్తి విరాళాలు ఇచ్చి, ఈ పవిత్రమైన కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందని ప్రజలకు, ప్రజాసంస్థలకు విజ్ఞప్తి చేస్తున్నాము.



మూడవ ప్రణాళిక అంతానికి 2½ లక్షల టెలిఫోన్ లైన్లు ఏర్పాటవుతాయి అప్పటికింకా దేశం భాగ్యవంతం కాకపోయినా, ప్రతిగ్రామీణుడు టెలిఫోన్‌లో మాట్లాడటం నేర్చుకుంటాడు
అయూబ్ కాలక్షేపం
ప్రశ్నలు వేయకండి!
మీరు మా దేశ రాజకీయాలలోజోక్యం కలిగించుకోరాదు
రక్షించండి! రక్షించండి! భారతదేశం మా వ్యాపార ప్రతినిధిని బెదిరిస్తున్నది
చైనా వ్యాపార ప్రతినిధి



పెట్రోలియం పరిశ్రమల అభివృద్ధికి భారతదేశం, ఇటలీల మధ్య కుదిరిన ఒప్పందంపై భారత్ తరఫున శ్రీ [illegible] సాని, ఇటలీ తరఫున శ్రీ డా॥ గ్యూసెప్పేరట్టీ సంతకాలు చేశారు.

న్యూఢిల్లీ లేఖ

శ్రీకృష్ణ

రెండు జర్మనీలున్నవన్న ప్రధాని కాశ్మీర్ మాట ఏమంటారు? విశాఖ ఎరువుల కర్మాగారానికి ఎసరు

విదేశాంగ వ్యవహారాలపై చర్చ 'పంచాయితీ' ఆందోళన ఇవి ఈవారం ఇక్కడి ముఖ్యాంశాలు. రాజ్యసభలో విదేశాంగ వ్యవహార చర్చలో ప్రసంగిస్తూ మన ప్రధానమంత్రి శాంత్యన్వేషణలో రెండు ముఖ్య సత్యాలను గమనించాల్సిన అవసరం ఎంతైనా వుందని నొక్కి చెప్పారు. అందులో మొదటిది రెండు జర్మను రాజ్యాలున్నాయనేది. యుద్ధం ద్వారా తప్ప ఓడర్—నిస్సేహద్దులను మార్చేందుకు అవకాశం లేదనేది రెండో సత్యం. తర్కమనేది అటూ రాజకీయమూ కాదు ఇటు దౌత్య నీతీ కాదు. పై రెండు విషయాలు భారత పాకిస్తాన్‌ల మధ్య కాశ్మీర్ విషయంలో శాంతి మార్గాన్వేషణకు గమనించదగ్గ ముఖ్య సత్యాల్లాంటివే. కాశ్మీర్ విషయంలో కూడా యుద్ధ విరమణ హద్దును మార్చాలంటే యుద్ధం తప్ప వేరే అవకాశంలేదు. దురాక్రమణను అంతమొందించాలని కొందరు పెద్దలు నిరర్థకమైన వివాదాలు ఎన్నిచేసినా రెండు కాశ్మీరులు ఉన్నవనే విషయం యదార్థం. మన ప్రధానమంత్రి యదార్థ పరిస్థితులను గమనించాలిసిందని పాశ్చాత్య దేశాలకు చెప్పగలిగినట్లయితే ఆయన మందలింపులు తర్కదూరం కారాదు.

ఈ తర్కం నేను పాకిస్థానుకు మద్దతిస్తున్నానని కాదు. భారత దేశానికి ఏవిధంగానూ సంబంధించని విషయంపైన ప్రధాన మంత్రి చేసిన అనావశ్యక ప్రసంగానికి వెనకవున్న తార్కికజ్ఞానం సంగతి చెప్పాను.

ఈ విషయాన్నే ఇంకో రకంగా చూద్దాం. రెండు జర్మనీల అస్తిత్వమే నిజమైతే కొంప మునుచుకుపోయినట్లు ఆదరాబాదరా కమ్యూనిస్టు చైనాను గుర్తించిన భారతప్రభుత్వం తూర్పు జర్మనీ ప్రభుత్వాన్ని దౌత్య సంబంధాల రీత్యా ఎందుకు గుర్తించనట్లు? ఇజ్రేల్ ఉనికి కూడా ఒక వస్తు సత్యమేకదా! మరి శ్రీ నెహ్రూ ఇజ్రేల్ ప్రభుత్వాన్ని ఎందుకు గుర్తించరు? కమ్యూనిస్టు చైనా మాదిరిగానే ఇజ్రాయిల్ అస్తిత్వము కూడా సత్యమే అయినా ఆదేశాన్ని మన ప్రధానమంత్రి అరబ్బు ప్రపంచానికి ఎక్కడ కోపంవస్తుందోనని గుర్తించేందుకు సాహసించడంలేదు.

తూర్పు జర్మనీని గుర్తించటంలో కలిగే అపాయాలు కూడా పెద్దవే. తృతీయ పంచవర్ష ప్రణాళికకు సహాయంగా పశ్చిమ జర్మనీవారు ధనాన్ని గుప్పిస్తున్నారాయె! దౌత్యసంబంధాలరీత్యా తూర్పు జర్మనీని గుర్తించిన మరుక్షణం ఈ సహాయం కాస్తా చుక్క మిగలకుండా ఇంకిపోతుంది.

*   *   *

రక్షణమంత్రి కృష్ణమీనన్ గురించినే ఇటీవల చేసిన కొన్ని వ్యాఖ్యానాలు పలువురి విమర్శలకు గురి అయినాయి. ఈ క్రింది విషయంపైన ఆ విమర్శకులు కొంత దృష్టి ప్రసరిస్తే చాలా బాగుంటుంది. అగస్టు 18 వ తేదీన లోక్‌సభలో ప్రశ్నల కాలంలో రక్షణమంత్రి కృష్ణమీనన్ ప్రసంగిస్తూ గత ఏడు మాసాల్లో పాకిస్తాన్ విమానాలు 14 పర్యాయాలు భారత వ్యోమ పరిధిని అతిక్రమించాయని తెల్పారు. అసలు అందులో కొన్నింటిని పాకిస్తాన్ అంగీకరించలేదు. ఇక మిగిలినవాటి విషయంలో అట్లు హద్దుదాటిరావటం అనేవి యాదాలాపంగా ప్రమాదవశాత్తూ జరిగాయని అంది—

(60 వ పేజీ చూడండి)

'నాటకానికి ఫస్ట్ ప్రయిజు యిచ్చారు సుభా' అంటూ మెరిసే కళ్ళతో లోపలకు దూకాడు కృష్ణ. న్యాయమైనటు పరీక్ష స్వచ్ఛమైన స్నేహ్యాలు కుర్రాడిలాగ ఉన్న అతని ఉత్సాహం మైన నీళ్ళు చిలకరించినట్లయింది సుభద్ర కిమ్మనక పోవడంతో

'నీకు సంతోషాన్ని కలిగించడంలేదా ఈ వార్త' అని రెట్టించి అడిగాడు కృష్ణ

'అబ్బ, ఉంటిపిల్లాడై పోతున్నారండి మరీను'

'నీలా ఒక్కసారి ముసలితనం రావాలంటావా?'

'లేకపోతే యిల్లంతా ఎగరండి వద్దన్నానా?'' అని యింటిపనిలో మునిగిపోయింది సుభద్ర

అప్పటికిగాని తెలియలేదు అది వంట యిల్లని తిగబుట్టలోంచి పచ్చిమిరపకాయలు తొంగి చూస్తున్నాయి స్టెయిన్‌లెస్‌స్టీల్ సామానంతా తళతళా మెరుస్తోంది, గదిలోపడ్డ సూర్యరశ్మికి రఘు గిన్నెలు సవరిస్తున్నాడు కత్తిపీటతో కూరల చెక్కు తీస్తోంది సుభద్ర ఒక్కసారి ఏదో అని పించింది ఆ గిన్నెల్నీ చెంబుల్నీ చూస్తే 'ఈ గిన్నెలకీ, చెంబులకీ ఉన్న విలువ, ఆడవాళ్ళు యిస్తున్న విలువలో కొంతభాగం మనుష్యులకు యిస్తే ఎంత బాగుండును' అనిపించింది కృష్ణకు

విసురుగా బయటికి వెళ్ళిపోయాడు కృష్ణ

'వెళ్ళండి, ఉద్ధరిస్తారా ఏమిటి ? ఇదోవేషం' అని ముక్తసరిగా ముగించింది సుభద్ర

ఈలోగా పిల్లాడు రఘు పాలకు ఏడిచాడు

'నువ్వొకడివి నా ప్రాణానికి వడుకో. పగలూ నిద్రపోనియ్యవు రాత్రీ నిద్రపోనియ్యవు' అని వీపుమీద ఒకటివేసి పడుకోబెట్టింది

ఒకగంటసేపైన తర్వాత యింటికి వచ్చాడు కృష్ణ ఏవో పొట్లాలు పుచ్చుకుని 'అవి ఏమిట'ని సుభద్ర అడగలేదు

'ఇందులో ఏమున్నాయో తెలుసా?' అన్నాడు కృష్ణ కాస్సేపటి క్రిందటికోపం అంతా ఏ గాలిలో కలసిపోయాయో అన్నట్లున్నాయి ఆ మాటలు

'పెద్ద తెలియడానికేముంది ? డబ్బు తగ లేసి రఘుకి చొక్కాయో, నాకు చీరో తెచ్చి ఉంటారు—అంతేగా' అంది మామూలుగా

కృష్ణకు ఏమీ తోచలేదు ఏమిటి ఈ మనిషి తత్వ ? మూడేళ్ళబట్టీ చూస్తున్నాడు ఈ మూడేళ్ళలో కృష్ణకు అనేకసార్లు గౌరవం జరిగింది ఎన్నో బహుమతులు వచ్చాయి ఎప్పటికప్పుడు ఎంతో సరదాగా యింటికి రావడం, సుభద్ర ఒక్క విసురుతో ఆ ఉత్సాహాన్ని నీట గలపడం జరుగుతూ వచ్చింది

అసలు సుభద్ర ఎక్కువ చదువుకున్నదికాక పోయినా, ఆమెను తనకు కావలసినట్లు మలచుకో గలననే ఆశతో పెళ్ళికి ఒప్పుకున్నాడు

మనుష్యులు మిషన్లు కాదనీ, వాళ్ళను అనువుగా మలచుకోవడానికి కావలసిన ముడిపదార్థం అందరి దగ్గరా ఉండదనీ, ఆకారం ఒకటైనా ప్రతివాళ్ళూ ఒక్కొక్కళ్ళనీ తెలుసుకోడానికి యిష్టపడలేదు కృష్ణ

ఆవాళ రాత్రి కృష్ణ సుభద్రను సినిమాకు రమ్మన్నాడు 'నాకు తలనొప్పిగా ఉంది. నేను రానండి మీరు మీ స్నేహితులతో వెళ్ళండి' అంది.

'నువ్వు మాత్రం స్నేహితురాలివి ఎందుకు కా గూడదు ? సుభా, నువ్వు స్నేహితురాలు కాగలిగి నప్పుడు, నా అనుభూతిలో భాగస్వామిని కాగలిగి నప్పుడు, నాకు అంతకన్న ఏం కావాలి ?' అన్నాడు.

సుభద్ర ముఖంమీద కొంటెగా పడుతూన్న ముంగురులను మునివేళ్ళతో తమాషాగా తాకాడు

'మీ పద్ధతులు మీవి నా పద్ధతులు నావి. మీరు మీ పద్ధతులు మార్చుకుంటారూ, నావి నేను మార్చుకోవడానికి ? మీరు మహా రచయితలు. నాలాంటి చదువుకోనిదానిని చేసుకున్నారు పాపం ! అంది సుభద్ర

కృష్ణకు ఒక్కసారిగా కోపం వచ్చింది కాని కొంచెం తమాయించుకొని 'అదికాదు సుభా, మనం ఎంతహాయి గా ఉండచ్చో చూడు! నువ్వు గనక నాకు చేయూత నియ్యకపోతే నేను ముందుకు పోయేదెలా ? నే నిట్లాగే గుమాస్తాగానో, ఆఫీ సరుగానో ఉండిపోవాలనా నీ ఉద్దేశ్యం ? మనిషి తలుచుకుంటే చెయ్యలేనిదేముంది ? రాముంచూడు! ఆ ఫూళ్ళో ఎందుకూ పనికిరానివాడిగా, మారని రూపాయిగా చెలామణి అయ్యాడు ఒక రోజున. అతడిని ఆదరించేవాడు ఎక్కడా కనిపించలేదు. కాని అధైర్యపడ్డాడా ? లేదు కృషిచేశాడు తన విలువ చూపించాడు ప్రపంచం అతడిని నెత్తిన పెట్టుకుంది తనని చెప్పుదెబ్బలు కొట్టమంది .

'ఏరామం అండోయ్, మీ కథలో రామం సంగతా?' అని నవ్వింది సుభద్ర

పాలపొంగుపై నీళ్ళు చిలకరించినట్లయింది కృష్ణ గుమాస్తాగా బ్రతుకుతున్నమాట నిజమే కాని తను గుమాస్తాగా అయితేనేమిటి, తాపీపనివాడుగా అయితేనేమిటి, నాలుగు వేళ్ళూ నోట్లోకి వెళ్ళడంకోసం అందరూ పని చేస్తున్నట్లే తనూ పని చేస్తున్నాడు అందరూ పనిలో మునిగిపోయి మిగతా జీవితాన్ని ఖాళీతో నింపేస్తారు వాళ్ళకి ఉద్యోగమే సాధనమూ, లక్ష్యమూను ఈ విష యాన్ని ఎన్నిసార్లో సుభద్రకు చెప్పాడు కృష్ణ జీవితాన్ని ఆశలతో నింపేసి దాంట్లోంచి జీవితంతో నిండిన సాహిత్యంతో నింపాలని తపస్సు

వచ్చే ప్రతి దైన్యపు ఘడియా, ఆ తపస్సులో నీళ్ళుపోసి ఆర్పెయ్యడానికి ప్రయత్నిస్తున్నాయి

అప్పటికి సుభద్రతో ఏమీ అనకుండా బయ టకు వెళ్ళిపోబోతూంటే రఘు కళ్ళు నులుపు కుంటూ లేచాడు ఒకసారి చేతుల్లోకి తీసుకుని బయటకు వెళ్ళిపోయాడు

బయటకు వెళ్ళాడన్నమాటేగాని ఏమీ తోచ లేదు చాలా వేగంగా పరుగెత్తేవాడిని బలవంతంగా ఆపుచేసినట్లనిపించింది ఆక్షణంలో

బజార్లో సుందరం కనిపించాడు కృష్ణ అదోలా ఉన్నాడు కృష్ణలో ఎప్పుడూఉండే ఉషారు లేదు

''ఏమోయ్ ముఖం వేలవేశావు?'

'నా ముఖం ఎట్లా ఉంటేనేంలెద్దూ'

'అదేమిటి యివాళ వేదాంతం చెబుతున్నావు?'

'ఫకీర్లలో కలిసిపోదామనుకుంటున్నాను'

'ఏం నాయనా, సీరియస్ నవల ఏమన్నా వ్రాస్తు న్నావా ఏమిటి ?'



"సీరియస్ నవలాకాదు, డిటెక్టివ్ స్టోరీకాదు నా బ్రతుకే అట్లా ఉంది"

'చెప్పవోయ్ వన్ను యిచ్చుకుంటావుగాని'

'ఏం చెప్పేదిరా సుందరం నా బ్రతుకు యిట్లా అయిపోయింది చివరకు ?'

మురళీధర్



చివరికేమిటి పాతికేళ్ళులేవు—మళ్ళ్ళీ మొద ట్నుంచే ఉన్నావోయ్ యింకా

ఈ రచయితల బ్రతుకులే యింత! వాళ్ళ సాహిత్యం మహోజ్జ్వలమూ, జీవితం మహానరక మూను అంతదాకా ఎందుకు. ఎందుకులే

అవి ఆపు చేశాడు

సానుభూతిలేదు ప్రపంచంతో అనబోయి ప్రమింగేశాడు కృష్ణ

కృష్ణ యింకా సీరియస్‌గా ఉండటం చూసి అయితే నిజంగానే అన్నాడు సుందరం మాట పూర్తి చెయ్యకుండానే

కృష్ణ సుందరం కాలేజిమేట్స్ ఇద్దరూ ఒకే ఆఫీసులో పని చేస్తున్నారు కృష్ణ మొదటినుంచీ చాలా సున్నితమైన మనస్సు కలవాడు ఏ చిన్న

(౬౮ వ పేజీ చూడుడు)



దైవజ్ఞ పాతూరి శ్రీరామమూర్తి

13-9-1961 బుధవారము మొదలు
19-9-1961 మంగళవారము వరకు

మేషం.

(అశ్వని, భరణి, కృత్తిక 1 పా.)

మీ మనస్సును ఆందోళనపరచిన కలహాలు క్రమంగా తొలగిపోతవి పెద్దవారితో సంప్రదింపులు సులభంగా అనుకూలిస్తవి వృత్తివ్యాపారాలకు సంబంధించిన పెద్దపెద్ద బాధ్యతలను ధైర్యంతో నిర్వహించగలుగుతారు. వెంటనే ఫలితం కనుపించలేదని ఆందోళనపడతగిన సమయం కాదు స్నేహితుల నిమిత్తం మీరుచేసిన శ్రమ ఈ సమయంలో అక్కరకు రాకపోవచ్చు. బంధువుల వద్దనుంచి విస్మయవార్తలు వస్తవి ఆరోగ్యం గతవారంకన్నా మేలుగా ఉంటుంది. ఇతరులతో మీరు చేసుకున్న ఒప్పందాలు సకాలంలో నెరవేరటంవల్ల కీర్తి ప్రతిష్ఠలు పొందగలుగుతారు విద్యావినోద కార్యక్రమాలతో మనశ్శాంతి లభిస్తుంది వారాంతంలో స్వల్పవిషయాలలో పట్టుదలలు పెరుగుతవి వస్తువులు పోగొట్టుకుంటారు 18, 19 లలో పుణ్యకార్యాలు, భాగ్యలాభం.

* * *

వృషభం :

(కృత్తిక 2, 3, 4 పా, రోహిణి, మృగశిర 1, 2 పా.)

ఎదటివారి మాటను సరిగా అర్థం చేసుకొనక పోవటంవల్ల అనవసరంగా ఖర్చులు పైన వేసుకొంటారు ఈ సమయంలో వృత్తిలో క్రొత్త పద్ధతులను అనుసరించవలసిన అవసరం కలుగుతుంది. అనేక సమయాలలో మీ మాటను అనుసరిస్తున్నట్లే నటిస్తూ, క్రియలో మాత్రం విరుద్ధంగా ప్రవర్తించేవారు ఉంటారు జాగ్రత్తగా ఉండటం అవసరం పిల్లల ఆరోగ్యాన్ని గురించిన ఆందోళన తగ్గుతుంది ప్రయాణం చేయవలసి రావచ్చు. మిమ్ములను గురించి ఎవరు ఏవిధంగా భావించినా ధైర్యంతో వ్యాయసమ్మతంగా పాటుపడ గలుగుతారు ఆదాయం గతవారంకన్నా తగ్గుతుంది కుటుంబంలో ఏవిధమైన ఒడుదుడుకులు లేకుండా ప్రశాంతంగా ఉంటుంది తూర్పుదిక్కునుంచి లాభవార్తలు తెలుస్తవి వస్త్రాలు, ఆభరణాలు మొదలయినవి కొంటారు 16, 17 తేదులలో వినోదాల నిమిత్తం ఖర్చు మిత్రలాభం

గ్రహస్థితి

కర్కాటక సింహాలలో శుక్రుడు, సింహంలో రాహువు, సింహకన్యలలో సూర్యుడు, కన్యలో కుజ బుధులు, మకరంలో గురు శనులు, కుంభంలో కేతువు, తులా, వృశ్చిక, ధనుస్సులలో చంద్రుడు

* * *

మిథునం :

(మృగశిర 3, 4 పా, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

ఈవారం మనశ్శాంతి అంతగా ఉండదు త్రిప్పట, ధనవ్యయము అధికం అవుతవి శ్రమను భరించలేక విరమించుకుందామని అనుకున్న పనులలోనే తిరిగి ప్రవేశిస్తారు. వృత్తి ఉద్యోగాలలో ప్రతిఒక్కరిమాటను నమ్మవద్దు విశ్రాంతిలేకుండా పనిచేయవలసివస్తుంది. ఆదాయం మామూలుగానే ఉంటుంది సాధారణంగా ఇతరులతో చెప్పటానికి వీలుకాని సమస్యలు ఎదురు అవుతవి అపవాదులు రాకుండా చూచుకొనండి అన్నివసతులు ఉన్నప్పటికీ సమయంలో వెతుకుకొన్నట్లే ఉంటుంది ఈ సమయంలో భూములు, ఇండ్లు మొదలయిన వాటిమీద డబ్బు వినియోగించటం మంచిదికాదు స్నేహితులకు సలహా ఈయటం మంచిదికాదు 15, 16 లలో దుబారాఖర్చు వస్తునష్టం.

* * *

కర్కాటకం :

(పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష)

ఎంత ఆలోచించినా సమయంలో అక్కరకు రాకుండాపోయే అవకాశాలున్నవి ఒకసారి చేసిన పనినే తిరిగి చేయవలసివస్తుంది ఏ విషయంలోనూ ముందుగా మాట మిగలవద్దు స్నేహితులు మిమ్ములను నిరుత్సాహపరుస్తున్నా పట్టుదలతో కార్యం సాధించగలుగుతారు వృత్తిలో ఏర్పడిన ఆటంకాలు తొలగిపోయి సకాలంలో మీ మాటను సాధించుకోగలుగుతారు మీ మాట నేర్పుతో పెద్దవారి మంచితనాన్ని పొందగలుగుతారు పిల్లల ఆరోగ్యం కొంత మేలుగా ఉంటుంది పుణ్యకార్యాలు అనుకున్నప్రకారం చేయగలుగుతారు వృత్తికి సంబంధించిన పనులలో మధ్య మధ్య మార్పులు చేయవలసివస్తూ ఉంటుంది విద్యావ్యాసంగాదులలో శ్రమ అధికంగా ఉంటుంది 17, 18 తేదులలో శత్రువులవల్ల కార్యభంగం అనారోగ్య సూచనలు

* * *

సింహం :

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

మీ స్వంత ఆలోచనప్రకారం ముందుకు వెళ్ళటానికి అవకాశం ఉండదు ప్రతిపనిలో బంధుమిత్రులు జోక్యంకలిగించుకొంటూ ఉంటారు.

డబ్బుమాత్రం అవసరాన్నిబట్టి బహు జాగ్రత్తగా వినియోగించుకోనవలసిన సమయం సాధారణంగా అప్పులు ఇచ్చే బాధ్యతలు పెట్టుకో వద్దు వ్యవహారాలతో జయం లభిస్తుంది శుభ కార్యప్రయత్నాలు ఇప్పుడే అనుకూలించక పోయినా ఉత్సాహకరంగా ఉంటుంది వృత్తికి సంబంధించిన కార్యక్రమాలలో మీరు అనుకొన్నంత ఫలితం లభించదు అయితే ప్రతిబంధకాలు లేకుండా పనులు జరుగుతవి మీ శక్తిసామర్థ్యాలను ఇతరులకు వినియోగించికూడా ప్రతిఫలాన్ని ఎదురుచూడటానికి అవకాశంలేని పరిస్థితి ఏర్పడుతుంది 15, 16 తేదులలో మిత్ర విరోధం, దేహశ్రమ, ధనలాభం

కన్య

(ఉత్తర 2,3,4 పా, హస్త, చిత్త 1, 2 పా)

ఈవారం మీ హోదా పెరుగుతుంది ఖర్చులతోబాటు ఆదాయంకూడా బాగుంటుంది రాజకీయాలలో మీ మాటకు విలువ లభిస్తుంది ఉత్తరదిక్కునుంచి ప్రోత్సాహకరమైన వార్తలు తెలుస్తవి కుటుంబంలోనివారి ఆరోగ్యం తాత్కాలికంగా లోపిస్తుంది మీరు నిర్వహించవలసిన పనులు పట్టుదలతో సమయం దాటకుండా నెరవేర్చుకుంటారు మీరు ఎదురుచూడకపోయినా బంధుమిత్రుల ఆదరాభిమానాలు లభిస్తవి లోగడ మీరు పెట్టిన పెట్టుబడికి తగినట్లు ఫలితం లభిస్తుంది అధికారంతోపాటు భారంకూడా పెరగవలసిన సమయం పిల్లలమూలంగా ఆనందం పొందగలుగుతారు వాహనాలు ఎక్కే సమయాలలో బహుజాగ్రత్తగా యుండండి 13, 14 లలో ధనప్రాప్తి, అధికారులతో ప్రసంగాలు, ఇష్టవస్తుప్రాప్తి

* * *

తుల

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

ఈవారం గ్రహస్థితి కొంతవరకు అనుకూలంగా ఉన్నది ముందుగానే ఎదటివారి మనస్సును గ్రహించి అందుకు తగినట్లు నడచుకోగలుగుతారు ధనాదాయం క్రమంగా పెరుగుతుంది ఏపని ప్రారంభించినా చివరసమయంవరకు అనుకూలవాతావరణం కనుపించదు కాని, తలవనితలంపుగా పరిస్థితులు అనుకూలిస్తవి ముఖ్యంగా మనోధైర్యం బాగుంటుంది పిల్లల ఆరోగ్యం మధ్యమధ్య తారుమారు అవుతూ ఉంటుంది సాధ్యమైనంతవరకు జాగ్రత్తపడుతూ ఉండటం మంచిది తరచు పదిమందికీ మీ సలహా, సహాయము అవసరం అవుతవి పరిశ్రమకొద్దీ తృప్తికరంగా ఫలితం పొందగలుగుతారు పుణ్యకార్యాలనిమిత్తం ఖర్చులు, శ్రమ అధికంగా ఉంటవి బంధువులవద్దనుంచి సంతోష వార్తలు వస్తవి 15, 16, 17 లలో అకస్మాత్తుగా ధనలాభం, వినోదకార్యక్రమాలు, ప్రయాణం.

* * *

వృశ్చికం :

(విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

చాలా ప్రోత్సాహకరమైన సమయం ఇతరుల వద్దనుంచి రావలసినధనం సక్రమంగా వస్తుంది కుటుంబంతో శుభకార్యాలు నెరవేరుతవి శరీర బడలిక అధికం అవుతుంది తోటివారిసలహా మీకు నచ్చకపోవటంవల్ల శ్రమ, ఖర్చులు పెరిగే అవకాశాలున్నవి బంధువుల రాకపోకలవల్ల ఖర్చు కనిపిస్తుంది వృత్తివ్యాపారాలలో మిమ్ములను ఇబ్బందిపెట్టే మనుష్యులు తొలగిపోతారు ఒకానొకసందర్భంలో అపవాదులు వస్తవేమోననే భావం తోస్తుంది కాని, దైవికంగా మీయందు పదిమందికీ మంచి అభిప్రాయం తోస్తుంది ఆదరాభిమానాలు లభిస్తవి. ప్రయాణాలు అనుకూలిస్తవి క్రొత్తపనులలో ప్రవేశించతగిన సమయంకాదు 18, 19 తేదులలో సంఘంలో గౌరవం, బంధువుల వల్ల అనుకూలత, ద్రవ్యలాభం

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా)

మీ మంచితనంతో పదిమందిని ఆకర్షించగలుగుతారు బంధువర్గంలో పేరుప్రఖ్యాతులు బాగుంటవి ధనాదాయమార్గాలలో ఇంతకు ముందున్న అభ్యంతరాలు తొలగిపోతవి వృత్తిలో గౌరవం బాగుంటుంది ఫలితంమాత్రం పెద్దగా పెరిగే అవకాశాలు లేవు సాహసకార్యాలలో ప్రవేశిస్తారు వ్యాపారంవంటి పనులలో అధికంగా డబ్బు వినియోగించవలసివస్తుంది లోగడ మీరి పోతారనుకున్న స్నేహితులు ఈ సమయంలో మీ మాటను మన్నించి ఆదరిస్తారు ప్రయాణాలు అనుకున్నప్రకారం జరుగకపోవచ్చు కుటుంబ బాధ్యతలు పెరుగుతవి ఒకేసారి అనేకరకాల ఖర్చులు ఎదురుకావచ్చు కాని, అప్పులు మాత్రం చేయవద్దు 16, 17 లలో వృథాశ్రమ, మంచి చెప్పబోయినచోట కలహాలు

* * *

మకరం

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా)

అన్నీ మామూలుకార్యక్రమాలే అయినా ఎప్పటికప్పుడు మనస్సుకు క్రొత్తగా తోస్తూ ఉంటుంది పరస్పర భేదాభిప్రాయాలుగల మనుష్యులను ఒకదారికి తీసుకునివస్తేగాని మీ పని సకాలంలో సక్రమంగా జరగదు ఖర్చులు ముందుకన్నా పెరుగుతవి అదృష్టవశాత్తు ధనకష్టం లేకుండా సంఘంలో చెలామణికాగలుగుతారు విలువగల వస్తువులు కొంటారు పిల్లల ఆరోగ్యం గురించి జాగ్రత్తగా ఉండండి వారం రెండవ భాగంలో అనుకోకుండా కలహాలు వస్తవి వ్యవహారాలలో తోటివారివల్ల మోసం జరుగకుండా చూచుకొనండి పడమర, ఉత్తరదిక్కులనుంచి అనుకూల వార్తలు వస్తవి. 18, 19 లలో మను లతో నిరుత్సాహము, సంచారము, నీచులతో కలహాలు.

* * *

ఈవారము ధరలు

బంగారు ధర ఈవారం హెచ్చు తగ్గులతో కూడి ఉంటుంది మొత్తంమీద మందిలో నిలవగల అవకాశాలున్నవి వెండి ధర క్రమంగా తగ్గుతుంది పసుపుధర కొద్ది మందిలో నిలుస్తుంది ప్రత్తిధర అకస్మాత్తుగా పెరిగే అవకాశా లున్నవి నూలు ధర వారం ఆరంభంలో మందీ అయితే 16 పైగా కొంచెంగా పెరగవచ్చు వేరుశనగపప్పు ధర తగ్గే సూచన లున్నవి వేరుశనగనూనె ధరలో మార్పు కనుపించదు నూవుల ధర మాత్రం పెరుగుతుంది నూనె ధర మందీ వచ్చి పెరుగుతుంది గోధుమల ధరలో మందీ వచ్చి క్రమంగా పెరుగుతుంది మిర్చి ధరలో తేజీ సూచనలు కనుపిస్తవి. ధనియాల ధరలో పెద్ద మార్పు కనుపించదు

కుంభం :

(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూ భాద్ర 1, 2, 3 పా.)

మనశ్శాంతి తక్కువ తరచు కలహప్రసంగాలు వస్తూవుంటవి మీమాటను నిరాదరణ భావంతో చూచేవా రుంటారు కుటుంబంలో తలపెట్టిన పనులు నిరభ్యంతరంగా జరుగుతవి వృత్తిలో మాటపట్టింపులవల్ల దండగ ఖర్చులు పైనవేసుకోవలసి వస్తుంది దూరమందున్న బంధువులవద్దనుంచి అనుకూలవార్తలు తెలుస్తవి ఇతరులకు మంచిమాట చెప్పతగిన సమయం కాదు ఆయుధాలు, అగ్నిమొదలయినవాటితో నిర్లక్ష్యంగా ప్రవర్తించవద్దు వారాంతంలో చోర భయం 16, 17 లలో సంఘ కార్యాలు, వృత్తిలో గౌరవం

* * *

మీనం :

(పూ భాద్ర 4 పా, ఉ భాద్ర, రేవతి)

దైవబలం బాగున్నది వ్యవహారరంగంలో మీ శక్తి పనిచేసి విజయం సాధించగలుగుతారు దేహశ్రమ ఇంతకుముందుకన్నా తగ్గుతుంది మీమాటచాకచక్యంతో సమర్థులయిన పెద్దమనుష్యుల సరసన స్థానం సంపాదించగలుగుతారు కొంతవరకు చేసివిడచినపనులు ఈ సమయంలో అనుకూలించి లాభిస్తవి ఇతరుల కలహాలతో మధ్యవర్తిత్వం చేయవలసివస్తుంది ఆడంబరం ఎక్కువ నౌకరులతో పేచీలు రాతగిన సూచన లున్నవి మీ ఆరోగ్యం అంత తృప్తికరంగా ఉండదు 13, 14 తేదులలో అందోళన, విలువగల వస్తువులు కొంటారు. కార్య భారము అధికం,

మనమూ మన దేహస్థితీ

డా॥ గాలి బాలసుందరరావు

డిఫ్తీరియా

టాన్సిలైటిస్ తర్వాత అతి సాధారణంగా కనుపించే కంఠవ్యాధి డిఫ్తీరియా అయితే, టాన్సిలైటిస్‌లాగా డిఫ్తీరియా తేలికగా పోయేదీ కాదు, దీర్ఘస్థితిని అందుకునేదీ కాదు వెంటనే కనుక్కొని తగిన చికిత్స చేయకపోతే రోజులలో, ఒక్కొక్కప్పుడు గంటలలో ప్రాణాలు తీసే భయంకరమైన వ్యాధి

ఈ వ్యాధికి కారణమైన క్రిమిని క్లెబ్స్—లోఫ్లర్ అనే శాస్త్రజ్ఞులు కనిపెట్టేరు ఈ క్రిమిలో అనేక రకము లున్నవి వ్యాధి తీవ్రత్వం వ్యాధికారక క్రిమి రకమునుబట్టి ఉంటుందని కొందరి విశ్వాసం

సాధారణంగా యీ వ్యాధి 1 నుండి 15 సంవత్సరముల వయస్సు గల వారిలో వస్తూ ఉంటుంది కాని వయస్కుల్లో రాదనే నియమ మేమీ లేదు వర్షాకాలంలోనూ చలికాలంలోనూ ఎక్కువగా కనుపిస్తుంది స్కార్లెట్ జ్వరం, తడపర (Measels) వచ్చిన తరువాత అనుబంధ వ్యాధిగా డిఫ్తీరియా రావచ్చును చిన్న వయస్సులో ఆడపిల్లలలోనూ మొగపిల్లలలోనూ సమానంగానే యీ వ్యాధి ఏర్పడినా, వయస్కుల్లో స్త్రీలలో ఎక్కువగా కనిపిస్తుంది ఉష్ణదేశంలో కంటె శీతల దేశాల్లో ఎక్కువగా కనిపిస్తుంది

మశూచికంలాగా డిఫ్తీరియా రోగిలో శాశ్వత మయిన యిమ్యూనిటీని (రోగ నిరోధకశక్తి) కలిగించదు ఒకమారు డిఫ్తీరియా వచ్చినవారికి మళ్లీ మళ్లీ రావచ్చును కంఠంలో యీ వ్యాధి క్రిములు ఉన్నవారు గాలి విడిచినప్పుడూ, దగ్గినప్పుడూ బయటికి వచ్చే నీటితుంపరలు యితరులు పీల్చినప్పుడు వారి శరీరతత్వము ఆ వ్యాధికి అనుకూల మైనప్పుడు యీ వ్యాధి ఏర్పడుతుంది ఈ క్రిమిదోషం ఉన్నవారు ఉపయోగించిన పాత్రలు చేతిరుమాళ్లు ఉపయోగించినప్పుడు, ఈ క్రిమిదోషం ఏర్పడిన పశువులపాలు త్రాగినప్పుడు యీ వ్యాధి రావచ్చును కొన్ని ఆవు పొదుగులలో ఈ క్రిమి కనిపించింది.

ఈ వ్యాధికి ప్రధాన లక్షణం కంఠంలో, ఒక తెల్లని పొర ఏర్పడడం ఈ పొర ఫేరింగ్సులో ఏర్పడవచ్చు ముక్కులో ఏర్పడవచ్చు లేరింగ్సులో ఏర్పడవచ్చు ట్రాకియాలో (కంఠంలో వుండే శ్వాసనాళం) అప్పుడప్పుడు ఈసాఫెగస్ అనే కంఠోదరములను కలిపే నాళంలోనూ, కడుపులోనూ కూడా ఏర్పడవచ్చును కాని అతి సాధారణంగా యీ పొర టాన్సిల్‌మీదనో దాని పరిసరములోనో ఏర్పడి ఏదో ఒక ప్రక్కకు ప్రాకుతుంది ఈ పొర విస్తరించి ఒక్కొక్కప్పుడు శ్వాసనాళ ద్వారమును వాసెనలాగా మూసివేస్తుంది అప్పుడు వూపిరి ఆడక ప్రాణమోనం ఏర్పడుతుంది ధాతువుల్లో ఉండే సీరం అనే ద్రవపదార్థము, చచ్చిపోయిన జీవకణములు, క్రిములు వీటి కలయికతో యీ పొర ఏర్పడుతుంది డిఫ్తీరియా క్రిమి శరీరంలో ప్రవేశించినప్పుడు కంఠంలో వ్యాధి కలిగించక నేరుగా వూపిరితిత్తులలోనూ, మూత్రాశయములలోనూ ఇన్ఫ్లమేషను కలిగించవచ్చును నరముల లోపలిభాగమును ఈ క్రిమినుండి ఉత్పత్తి అయిన విషపదార్థం నాశనంచేసి వాటికి సంబంధించిన కండరములను శక్తిహీనములుగా చేసి, వాటిలో కార్శ్యచము (కృశించిపోవడం) కలిగించవచ్చును హృదయమే ఆగిపోవచ్చును

క్రిమి శరీరంలో ప్రవేశించిన రెండు రోజుల నుండి పది రోజుల వరకు 'అంకురావస్థ' (Incubation) వుండి తరవాత వ్యాధి లక్షణములను కలిగిస్తుంది

డిఫ్తీరియా పొర ఏర్పడే ప్రదేశమునుబట్టి డిఫ్తీరియాను మూడు రకములుగా విభజించవచ్చును (1) టాన్సిలు మీద దాని ప్రక్కన ఉన్న 'పాసిస్' అనే మ్యూకస్ మెంబ్రేను తడికలమీద ఏర్పడే రకం (2) లేరింగ్సు (శబ్దపేటిక) లో ఏర్పడే రకం (3) ముక్కులో ఏర్పడే రకం

పాసిస్‌లో ఏర్పడే డిఫ్తీరియా సాధారణంగా చిన్నపిల్లలో వస్తుంది పెద్దవారిలో అరుదుగా వస్తుంది. బిడ్డలో చిరాకు, తలనెప్పి, కాళ్లలోనూ చేతుల్లోనూ తీపులు ఏర్పడుతవి ఆశ్చర్యకరమైన విషయం యేమిటంటే ఆరంభస్థితిలో గొంతులో నెప్పిగాని అక్కడ మార్పులుగాని ఏర్పడకపోవడం. ఒక్కొక్కప్పుడు డోకులు, విరేచనములు ఏర్పడవచ్చును

జలుబు, నెమోనియా ఇన్‌ఫ్లుయెంజా యిటువంటి జ్వరాల్లో మొగం ఎర్రబడి గాంభ్రించి వుంటే, డిఫ్తీరియాల్లో బిడ్డ మొగం పాలిపోయి కళాహీనంగా ఉంటుంది కంఠం జాగ్రత్తగా పరీక్షిస్తే టాన్సిల్ ప్రాంతంలో, తెలుపు గోధుమ రంగు కలిసిన గౌరవర్ణం కలిగిన తెల్లని మచ్చలు కనిపిస్తవి క్రమంగా యివి పెద్దవై, ఒకదానితో ఒకటి కలిసి పొరగా ఏర్పడుతుంది ఈ పొర, అంగిలి మీదకు కొండనాలికమీదకు, అంగిలివద్ద వుండే నాశికారంధ్రములవైపుకూ పాకిపోతుంది పరిసరములలో వుండే కంఠభాగములు ఇన్‌ఫ్లేం అయి, ఉబ్బి బాధ కలిగిస్తవి క్రమంగా డిఫ్తీరి—యా పొర గౌరవర్ణం నుంచి, నలుపుదేరిన ఆకుపచ్చ రంగు పొంది నోటిలోనుండి దుర్గంధం ఏర్పడవచ్చును ఈ పొరను దూదికుచ్చితో తుడిస్తే, టాన్సిలైటిస్‌లో చీము కణములలాగా, తేలికగా వూడి రాదు బలవంతంగా పీకితే అట్టు కట్టిన వుండుమీద పొరను పీకినప్పుడు రక్తం వచ్చినట్లు, డిఫ్తీరియా పొర పీకినప్పుడు కూడా రక్తం వస్తుంది కంఠ ప్రదేశంలో లింపు గ్లాండులన్నీ పెద్దవై కంఠానికి మాల వేసినట్లుగా కనిపించవచ్చును కాని యీ స్థితి యీమధ్య కనిపించడంలేదు నాలికమీద కోటింగు యేర్పడి, పగిలి, ఉండవచ్చును డిఫ్తీరియాలో పెద్దగా జ్వరం ఉండదు 99 నుండి 101 డిగ్రీలదాకా జ్వరం ఉండవచ్చును ఆ జ్వరం రెండు మూడు రోజులలో నార్మల్‌కు వచ్చేస్తుంది సాధారణంగా యితర జ్వరములలో నార్మల్‌పైన ప్రతిఒక డిగ్రీ జ్వరానికీ, నాడి పదిసార్లు ఎక్కువ కొట్టుకుంటది డిఫ్తీరియాలో యిల్లా కాదు టెంపరేచరుక్కు సంబంధంలేకుండా నాడీ వేగం పెరిగిపోతుంది నిముషానికి 110 నుండి 120 వరకు వ్యాధి తీవ్రమైనప్పుడు ఇంకా వేగంగానూ నాడి కొట్టుకోవచ్చును (59 వ పేజీ చూడండి)



బ్రాండెన్‌బర్గ్ గేట్

బెర్లిన్ సమస్య


రెండవ ప్రపంచయుద్ధానంతరం జర్మనీని వేరువేరు భాగాలుగా మిత్ర రాజ్యాలవారు పంచుకున్నారు తమ భాగంలో రష్యన్లు కమ్యూనిస్టు ప్రభుత్వం నెలకొల్పారు పాశ్చాత్య రాజ్యాలు తమకు వచ్చినభాగాలలో ఎన్నికలు జరపగా పశ్చిమ బెర్లిన్ ప్రభుత్వంఏర్పడింది అంటే, రెండు జర్మనీదేశాలు ఏర్పడ్డాయన్నమాట

బెర్లిన్ పట్టణం తూర్పు జర్మనీ మధ్యలో ఉన్నా మొత్తం దేశాన్ని విభజించినట్లు మిత్రరాజ్యాలవారు విభజించుకున్నారు తూర్పు బెర్లిన్, పశ్చిమ బెర్లిన్ అని రెండు పట్టణాలు ఏర్పడ్డాయి పశ్చిమ బెర్లిన్ పాశ్చాత్య పట్టణాలవలె షాపులతోనూ, ఆధునిక సౌకర్యాలతోనూ నిండి ఉంటుంది తూర్పు బెర్లిన్ అంత కళకళలాడుతూ ఉండదు ప్రతిరోజూ కొన్నివందల మంది తూర్పు జర్మనీనుంచి పశ్చిమ జర్మనీకి కాందిశీకులై తరలిపోతూ ఉండేవారు ఇటీవల ఈ 'వలస'ను తూర్పు జర్మనీ ప్రభుత్వం ఆపివేసింది ఇది కొంతకాలంగా రష్యా పాశ్చాత్య దేశాలమధ్య ఏర్పడిన అభిప్రాయ భేదాల పర్యవసానమేనని చెప్పాలి

పశ్చిమ బెర్లిన్ ప్రస్తుతం పశ్చిమ జర్మనీ అంశంగా ఉంటున్నది క్రుశ్చేవ్ ఇది పనికిరాదంటున్నారు పశ్చిమబెర్లిన్ 'అంతర్జాతీయ'మైన నగరంగా ఉండాలంటున్నారు తక్షణం ఉల్‌బ్రిష్ట్ ప్రభుత్వంతో సంప్రదింపులు ప్రారంభించాలంటున్నారు ఉల్‌బ్రిష్ట్‌తో సంప్రదించడం రెండు జర్మనీలు ఏర్పడినట్లు గుర్తించినట్లవుతుంది గనుక ఇది వీలుపడదని ఆడెనాయర్ వంటివారు ప్రకటిస్తున్నారు ఈ అభిప్రాయ భేదాలు మరొక ప్రపంచయుద్ధానికి దారితీస్తాయని చాలామంది అభిప్రాయం ఇది నిజమయినా కాకపోయినా రెండు జర్మనీదేశాలుత్వరలో ఏకమవుతాయనుకొనటం ఆత్మవంచనేనని గుర్తించక తప్పదు ★



రష్యన్ యుద్ధస్మారక చిహ్నం



తూర్పు బెర్లిన్ సరిహద్దుల్లో ఒక చోట సాయుధ సైనికులు



హైదరాబాదు నగరపాలక సంఘాధ్యక్ష పదవికి నూతనంగా ఎన్నికైన శ్రీరామమూర్తినాయుడుచేత మంత్రి శ్రీ ఎం నరసింగరావు మేయర్ దుస్తులు ధరింపజేశారు

మనమూ-మనరాష్ట్రం **కౌండిన్య**

మద్యనిషేధంపట్ల ఆర్థికమంత్రి విచిత్రవైఖరి కొత్త మేయరు పరిపాలనకు ఆదిలోనే హంసపాదు

తెలంగాణాలో మరో అయిదేళ్లవరకూ మద్యనిషేధం అమలుజరుపడం అసంభవమని రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి వ్యక్తిగతమైనదంటూ ఒక అభిప్రాయం వెల్లడించారు అంతమాత్రంచేత వారు మద్యనిషేధానికి వ్యతిరేకులని అనుకోరాదు కేవలం ఆర్థికదృష్టితో రూపాయి అణాపైసలు బేరీజువేసి చెప్పినమాట అది ప్రజలకు ప్రయోజనకరంగా ఉండే ఏ మంచి సంస్కరణ ప్రవేశపెట్టాలన్నా డబ్బే ప్రధానంగా ఎంచి అటువంటి సంస్కరణలను వ్యతిరేకించడం సర్వే సర్వత్రా ఆర్థికమంత్రులకు ఉండే జబ్బే మన ఆర్థికమంత్రి కూడా అందుకు అతీతులుకారు

తెలంగాణాలో మద్యనిషేధం అమలుజరిపితే రాగల ఏడెనిమిదికోట్ల నష్టం భర్తీచేయలేమని బ్రహ్మానందరెడ్డి భయం మద్యనిషేధం అమలుజరిపే రాష్ట్రాలకు కేంద్రం సహాయపడి నష్టంలో కొంత భరిస్తుందని ప్లానింగ్ కమిషన్ తరఫున శ్రీమన్నారాయణ చెప్పినా ఆర్థికమంత్రికి నమ్మకం కలగలేదు పైగా రాష్ట్రాలకు వచ్చే నష్టం 80 కోట్లదాకా ఉంటుంది కేంద్రం ఎలా భరించగలదని ఆయన శంకించారు అయినా కేంద్రం తనకు అధికారపూర్వకంగా ఏమీ వ్రాయలేదని ఒకవేళ నష్టం పూర్తిగా భరించడానికి వారు ఇష్టపడ్డా మద్యనిషేధం అమలువిషయమై ఆలోచించవలసిందేగాని వెంటనే అందుకు సిద్ధపడలేమన్నట్లు ఆయన చెప్పారు

మద్యనిషేధం అన్నది ఒకరి ఇష్టానిష్టాలపైనా కష్టనష్టాలపైనా ఆధారపడినటువంటిది కాదు అన్ని రాష్ట్రాలు క్రమేపీ మద్యనిషేధాన్ని సంపూర్ణంగా అమలుజరపాలని రాజ్యాంగచట్టంలోని ఆదేశసూత్రాలలో స్పష్టంగా పేర్కొనబడింది 1954 లో కేంద్రప్రభుత్వం నియమించిన మద్యనిషేధసంఘం దేశమంతటా మద్యనిషేధం అమలుజరపాలని సూచించింది 1956 లో లోక్‌సభ ఈ విషయమై ఒక తీర్మానంచేస్తూ ద్వితీయ ప్రణాళికలో మద్యనిషేధం అమలుచేయడమన్నది ఒక కార్యక్రమంగా స్వీకరించాలని, అందుకు ప్రణాళికాసంఘం తగువద్ధతులు రూపొందించాలని సిఫార్సు చేసింది ఈ తీర్మానానుసారం ప్లానింగ్ కమిషన్ మద్యనిషేధం క్రమేపీ అమలుచేయడానికి తీసుకోదగు తొమ్మిదిరకాల చర్యలను వివిధ రాష్ట్రాలకు సూచించి ఉంది అనేక రాష్ట్రాలు ఈ చర్యలను అమలు జరిపాయి

ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో ఉండగానే ఆంధ్ర ప్రాంతంలో మద్యనిషేధం అమలులోకి వచ్చింది ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత దీన్ని తెలంగాణాలో కూడా ప్రవేశపెట్టడానికి ప్రయత్నం జరిగినా తెలంగాణా నాయకుల వ్యతిరేకతవల్ల ఇంతవరకూ సాధ్యపడలేదు ఇప్పుడు వారి వైఖరిలో కూడా మార్పు వస్తున్నదని మద్యనిషేధానికి తామంతా ఇప్పుడు అనుకూలురమని మొన్న మొన్ననే ఉపముఖ్యమంత్రి శ్రీ కె వి రంగారెడ్డి ప్రకటించి ఉన్నారు తెలంగాణాలో వాతావరణం సుముఖంగా మారుతున్న ఈ తరుణంలో శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈ అభిప్రాయం ప్రకటించడం చన్నీళ్ళు చల్లినట్లుయింది మద్యనిషేధంవల్ల పోయే అబ్కారీ ఆదాయం తేలికగా తోసివేయదగ్గదని అనటంలేదు కాని జనబాహుళ్యానికి ప్రయోజనకారియైన ఒక సంస్కరణ విషయంలో కేవలం డబ్బే ప్రధానం కారాదు. ఈ సందర్భంలో ప్రణాళికాసంఘం చెప్పిన మాటలు గమనార్హం మద్యనిషేధంవల్ల వచ్చే అబ్కారీ నష్టం తాత్కాలికమేగానీ శాశ్వతం గాదు ఒక్కొక్కప్పుడు అంచనా వేసినదానికన్నా ఇది తక్కువే ఉండవచ్చు పైగా ఈ సంస్కరణవల్ల త్రాగుడు మానిన జనం ఆరోగ్యవంతులై వారి ఉత్పత్తిశక్తి కూడా పెంపొందుతుంది గనుక జాతీయాదాయం పెరిగే సావకాశం ఉంటుంది అదిగాక తెలంగాణాలో మొత్తం తొమ్మిది జిల్లాలలోనూ ఒకేసారి మద్యనిషేధం పెట్టి నష్టమంతా నెత్తినవేసుకోకుండా అంచెలవారీగా ఈ ప్రణాళిక ఆసాంతానికి పూర్తిగా అమలు జరుపవచ్చుగదా అలా అయితే ఏటా కొద్దిగా వచ్చే నష్టాన్ని వీలైతే సొంతంగా లేదా కేంద్ర సహాయంతో భర్తీ చేసుకోవచ్చుగదా

కేంద్రం ఇచ్చే సహాయం ఎంతో ఎంతకాలం ఆ సహాయం ఇస్తుందో ముందుగా తెలుసుకోకుండా మద్యనిషేధం అసంభవం అసాధ్యం అనటం శోచనీయం

హైదరాబాద్ మేయరు శ్రీరామమూర్తినాయుడి పరిపాలనా హయాం ఆదిలోనే హంసపాదు పడింది చట్టాన్ని అతిక్రమించిన వెండి బంగార నగల వర్తకులను సమర్థిస్తూ తను చిక్కుల్లో పడటమే గాక ఇటు కమీషనరుకు అటు ప్రభుత్వానికి చిరాకు కలిగే పరిస్థితి తెచ్చిపెట్టారు కార్పొరేషన్ గౌరవ ప్రతిష్ఠలను కాపాడవలసిన వ్యక్తి వాటిని వమ్ముచేయాలని పూనుకున్న ఒక వర్గాన్ని బలపర్చడం, కార్పొరేషన్ సిబ్బందిని తెగనాడడం,

(54-వ పేజీ చూడండి)

హరివంశము

సాందీపనిపర్వం - 27

ఆకాశమునం దంతటను శబ్దము నిండియున్నది

ఆ శబ్దము ఋషులకు అర్థవంతమై వేదముగా, వేదాంతముగా అవభాసించినది అది ప్రణవమైనది ఇప్పుడు ముక్తిమంటపమున మ్రోగిన గంటలును అకార మకార ఉకార నినాద నినదములుగా మ్రోగినవి ఓంకారము శబ్దమయ ప్రపంచముగా పరిణమించినట్లు, అకార ఉకార మకారములై ఉద్గీథములై విరిసినట్లు మొరసినవి ఆ అర్ధరాత్రివేళ పరమశివుడు తాండవారంభి కాగా, ఆయన కాలిగజ్జెలు గల్లురన్నట్లు మ్రోగినవి పరమశివుడు నాగకంకణుడు ఆ కంకణములు తాండవారంభవేళా సరంభవేగమున గిర్రున తిరిగి కర్రున ఒరిసికొన్నట్లు విచిత్రఫూత్కార రమ్యములై స్తోత్ర ఫణితులను వెళ్లివిరిసినట్లు ఉన్నవి ఆ గాలిలో ఆ ధ్వనులు కదిలిరాగా దూరమునకు అవి శబ్దములై అర్థములై విన్పించినవి పరమశివుడు శ్రీ కృష్ణదేవుని సంస్తుతించుచున్నాడో ! అవతారగానము చేయుచున్నాడో ! ఆశబ్దములు కాశికను ఆవరించియున్న ఆకాశమునం దంతటను మధురసంగీత గీతికలై నిండిపోయినవి ఆకాశమున చంద్రుడు దేవతల మనస్సునుపోలి ప్రకాశించుచున్నాడు నక్షత్రములు దేవతల కన్నులనుపోలి వెలుగొందుచున్నవి దిక్కులు దేవతల శ్రవోయుగళులు ! అవియు శబ్దములచేత ముఖరితములై గాంధర్వగ్రామమును పట్టినట్లు నిట్టగిల్లుచున్నవి పరమశివుడు అష్టమూర్తి ఆ మూర్తి సర్వమునందును వ్యాపించియున్నది కాబోలు సర్వమును అప్పుడు వైష్ణవస్తోత్ర విచిత్రశయ్యారవ్యమై అత్తమిల్లినట్లు ఉన్నది

జ్ఞానవాసికవద్ద అందరకును ఆ శబ్దములు స్పష్టములై, అస్పష్టములై వినవచ్చుచున్నవి ఒక్క శ్రీకృష్ణదేవుడు, ఒక్క బలరామదేవుడు మందహాసము చేసినారు ఆ మందహాసరోచిస్సులు చంద్రుని వెన్నెలల కన్న అందములై కాశికయందంతటను చిందినవి ఆ వినవచ్చు ధ్వనులే అంతలో స్పష్టములు అంతలో అస్పష్టములు తక్కుంగలవారికి విన్పించుచున్నవో ! విన్పించుటలేదు అవ్యక్తములైనధ్వనులు వ్యక్తము లగుటలేదో ! అవి అవ్యక్త మధురములై యున్నవి అందరును వినుచున్నారు అందరును వినుటలేదు ఆ ధ్వనులు వారి అంతఃకరణమునందు, చిత్తమునందు, బుద్ధియందు సోకియు సోకనట్లు గుండె గొంతుకలోన నిలిచిన గీతములను పోలి అనుభూతిమాత్ర పర్యవసితము లగుచున్నవి వామాక్షి పసిపిల్ల అది మరియు చెవులు రిక్కించి విన్నది వినుచున్న దనగా, ఆ శబ్దములను చెవులకు పట్టించుకొని మనస్సునకు ఎక్కించుకొని, అవ్యక్తములైన వాటిని వ్యక్తములుగా చేసుకొనుచున్నది దాని మనస్సు ఆకాశమువలెనై, అచ్చట ఆ మనోకాశమున అవ్యక్తములైన ఆ శబ్దములు ఛందస్సులై విడులుచున్నవి ఆ విడులుచున్నట్లు దానికి తెలియదు అది శ్రీ కృష్ణదేవునివంకనే చూచుచున్నది ఆయన ముఖమున పడిన చంద్రకిరణముల చివళ్లు నల్లనై, తనువులు నీలములై, ఆకాశమునకు నైల్యముతెచ్చినట్లు కన్పించుచున్నవి శబ్దములకు రంగు ఉన్నదో ! అది ఆ పసిదానికి నీలవర్ణమై అవభాసించినది భగవంతుడైన బాదరాయణుడు వేదములను విడదీసినాడు వామాక్షి ఆ శబ్దములను విడదీసినది దానిముఖమున చంద్రుడు ప్రకాశించినాడు చంద్రుని కాంతిని దాని ముఖము కాంతి తిరస్కరించినది దాని కన్నులలో శ్రీకృష దేవుడు మెరసినాడు అది ఉచ్చైఃస్వరమున అన్నది

> "సహస్రశీర్షా పురుష సహస్రాక్ష సహస్రపాత్
> సహస్రధార సాహస్రీ సహస్రాత్మా దివస్పతి
> భూమిం సర్వమివాంప్రావ్య సప్తద్వీపాం ససాగరాం
> అణుః సర్వత్రగోభూత్వా అత్యతిష్ఠ ద్దశాంగ ళం!



> త్వమేవేదం జగత్సర్వం యద్భూతంయద్భవిష్యతి
> త్వత్తోవిరాట్ ప్రాదురభూత్ స్వమాట్ చైవ
> జనార్దన
> తవవక్త్రా జ్జగన్నాథ బ్రాహ్మణో లోకరక్షక
> ప్రాదురాసీ త్పురాణాత్మన్షట్కర్మ నిరతః సదా!

ఆమె ఒక్కర్తుకయే ఆ గానము చేయుచున్నదా ! అది ఒక్క కంఠమా ! ఒక కోటికంఠములు ఆదేగానము చేయుచున్నట్టు లున్నది కాశిక యంతయు ఒక్కముఖముగా గానము చేయుచున్నట్టు లున్నది ముక్తిమంటపమున మ్రోయుచున్న గంటలు మరియు స్పష్టము లగుచున్నవి ఇప్పుడు మురజముల ధ్వనులు, వాదిత్రముల మ్రోతలు భోరున మ్రోయుచున్నవి అందరికిని ఇప్పుడు శబ్దములు స్పష్టములై విన్పించుచున్నవి అందరి హృదయములను ఆక్రమించుకొనుచున్నవి అందరును అనుచున్నారు శ్రీకృష్ణదేవుడును, బలరామదేవుడును మందహాసముద్రావలంబితులై వెలుగొందుచున్నారు

> "సజాన్యస్తు తథా బాహ్వోరాసీత్ సంరక్షణే రతః
> ఊర్వోర్వైశ్యస్తథా విష్ణో పాదాచ్ఛూద్ర
> ఉదాహృతః
> ఏవం వర్ణా జగన్నాథ తవదేహో ద్భవార్జున
> మనసస్త్వవ దేవేశ చంద్రమాః సముద్భవత

శీతాంశురస్మి ప్రభలు సర్వ భూతములకు సుఖకృత్తులై ప్రకాశించినవి సర్వప్రాణి విలోచనమైన సూర్యుని కాంతులు చల్లనై ఆ చంద్రమండలమున నిండియున్నవో ! చంద్రుడు ఆనందతన్మయుడు కాగా శాంతిదములైన వెన్నెలలు జ్ఞానవాపికలో ప్రకాశించినవి

> సుఖకృ త్సర్వభూతానాం శీతాంశురమితప్రభ
> అక్ష్ణోః సూర్య స్సముత్పన్నః సర్వప్రాణి విలోచనః
> యస్యభాసా జగత్సర్వం భాసతే భానుమాన శి
> ముఖా దింద్రశ్చ అగ్నిశ్చ ప్రాణాద్వాయురజాయత
> నా భేర భూదంతరిక్షం తవదేవ జనార్దన
> ఉత్త్యరాసీత్తు మహాఘోరా శిరసస్త్వ గోపతే
> పద్భ్యాం భూమి సముత్పన్నా దిశ శ్రోత్రా
> జ్జగత్పతే

భగవంతుడు రథమును ఆయత్తముచేసినాడు దారుకుడును రథమును పూన్చినాడు అందరును తిరిగి రథములను అధిరోహించినారు వామాక్షికి ఒడలు తెలియుటలేదు సుదాముడు ఆమెను ఎత్తుకొని రథమును అధిరోహించినాడు దానిని ఒడిలో కూర్చుండబెట్టుకొనినాడు శ్రీకృష్ణసారథికము, సుదామ మహానంద వామాక్ష్యధిష్ఠితము, రథము కదిలినది ఉద్ధవాధికాధిష్ఠితము, దారుకసారథికము రథము కదిలినది ఆ ధ్వనులును ఆ రథముల వెంట కదిలినది ఇప్పుడు వామాక్షి గానము చేయుటలేదు ఎవ్వరును గానము చేయుటలేదు ఆకాశమే తద్గీతములచేత శబ్దించుచున్నట్లున్నది

> ఏవం సృష్ట్వా జగత్సర్వం వ్యాప్యసర్వం వ్యవస్థిత
> వ్యాప్య సర్వానిమాన్ లోకాన్స్థిత సర్వత్రకేశవం
> తతశ్చ విష్ణునామాసి ధాతో ర్వ్యాప్తేశ్చ దర్శనాత్
> నారా ఆపః సమాఖ్యాతా స్తాసామయనమాదితః
> యతస్త్వం భూతభవ్యేశ తన్నారాయణ శబ్దితః


రథములకు వెనుకను, ముందునను పార్శ్వములయందునను, పైనను ఎవ్వరో కదులుచున్నట్లు, కదులుచూ వైష్ణవస్తోత్రములు చేయుచున్నట్లు సర్వము అవభాసించుచున్నది రథములు నెమ్మదిగా కదులుచున్నవి గానముగూడ మంద్రమై, మందమై, మధురమై వినవచ్చుచున్నది


> హరసి ప్రాణినోదేవ తతో హరిరితిస్మృత
> శంకరోసి సదాదేవ తత శంకరతాం గత
> బృహత్వాద్బృంహణాత్వాచ్చ తస్మాత్ బ్రహ్మేతి
> శబ్దితః

కాశికయంతయు ఆదమరచి నిద్రించుచున్నది సుషుప్తిలో మునిగియున్నది అంతకన్న ఆనందమేమియున్నది! జీవుడు తన్నుతాను చూచుకొన్నాడు అచ్చట జాగ్రతలేదు స్వప్నము లేదు తానైన తేజస్సుమాత్రము సత్తయు, చిత్తయు, ఆనందమై ఏకమై అద్వితీయమై వెల్గుచున్నది అప్పుడు కాశిక ఉన్నస్థితి అది అదియే ఈ గానముగా పర్యవసించినదో ! ఆ గానము మరియు అర్థవంతమై,

(55-వ పేజీ చూడండి)

హారీత శివశర్మ





'ఈ ఆర్టిస్టుగాడిపని పట్టించాలి. వీడి బండారం బయటపెట్టాలి'
అని అన్నాడు ప్రసాద్ కసిగా. కాని ఎలా?...

మాధవపురం ఇంకో పావుగంటలో చేరు కుంటాం, లే!" ప్రసాద్ అప్పటికే సిద్ధమయిపక్క చుట్టేసుకుంటూ నన్ను లేపాడు ఆ కంపార్ట్‌మెంట్‌లో మేమిద్దరమే ఉన్నాం నేను లేవకుండాపడుకునే కిటికీలోంచి బయటికి చూస్తూ ఉండిపోయాను

మాధవపురం నాకేం కొత్తకాదు చిన్నవూరేఅయినా సిమెంటు, చక్కెర 'టెక్స్టయిల్స్'—ఈ మూడు ఫాక్టరీలూ ఉండటంచేత వ్యాపారానికిమంచి కేంద్రంగా ఉండేది ఈ ఫాక్టరీలు మూడిట్లోనూ పెద్దవాటా మాధవపురం మాజీ జమీందారు రంగారావుగారిదేననివిన్నాను ఈయనతో నాకంత పరిచయంలేదుకాని పనిమీద తరచూ ఆయన వూరు వెళ్ళవలసివచ్చేది

"లేవోయ్! ఇంకా పడుకేవేటి?' అని ప్రసాద్‌మళ్ళీ నన్ను హెచ్చరించాడు బద్ధకంగా లేచికూర్చుని ఆవలించాను

"సూర్యారావుని స్టేషన్‌కి రమ్మన్నాను వెధవవస్తాడో రాడో!" అన్నాడు ప్రసాద్ నేను సమాధానమివ్వకుండా నుంచుని నా సామానుసర్దటం మొదలుపెట్టాను సూర్యారావు రంగారావుగారికి కొంచెం దూరంబంధువు ఇప్పుడతనికోసమే ప్రసాద్ మాధవపురం వెళ్తున్నాడు.







ప్రసాద్ ఒక పెద్ద ఫుట్‌బాల్ 'టీమ్'కి మేనేజర్—ఒకప్పుడు తను కూడా ప్రఖ్యాతి పొందిన ఆటగాడేకాని కాలువిరిగి రిటైరైన తర్వాత టీమ్ మేనేజర్‌గా 'కోచ్'గా మళ్ళీ కొంచెం ప్రఖ్యాతి గణించాడు ప్రసాద్ వాళ్ళ టీమ్ దేశంలో పెద్ద టీమ్‌లలో ఒకటి ప్రతి సంవత్సరం అఖిల భారత దేశపు పోటీలలో ఫైనల్స్ వరకైనా వస్తూ ఉండేది ఇది చాలామట్టుకు ప్రసాద్ ప్రభావం వల్లనేనని విన్నాను సూర్యారావు ఈ టీమ్‌లో పెద్ద ఆటగాళ్ళలో ఒకడు త్వరలో పెద్ద పోటీలు రాబోతున్నాయి కనుక 'ప్రాక్టీస్'కు రమ్మని ప్రసాద్ ఉత్తరం రాసినా, టెలిగ్రాం ఇచ్చినా బదులులేకపోవడంతో ప్రసాద్ తనే మాధవపురం ప్రయాణమయ్యాడు

"వాడు రాకపోయినా పర్వాలేదులే రంగారావు గారు స్టేషన్‌కి కారు పంపిస్తారు" ప్రసాద్ రంగారావుగారికి చిన్నప్పటినుంచీ స్నేహితుడు ఎప్పుడు

(45-వ పేజీ చూడండి)

మున్నా గోల్‌కీపర్



వనితా వాణి

నా జూకు తిళ్లు

"నాజూకుతిండ్లు" వ్యాసము చదివాక నవ్వా ందికాదు తిండి విషయం కూడా పత్రికలో ర్చించదగ్గట్టి వ్యాసం కాదేమోననిపిస్తుంది ొప్పొట్టుగా ఉంది ఎవరి కడుపు పట్టింది వారు ింటారు కొందరికి రెండు గారెలు తింటే సరిపో కుంది కొందరికి అర్ధశేరు పప్పు గారెలు కూడా ాలవు. వీరు ఫేషనుగా తినేవారినే వ్రాశారు ాని యిప్పటికీ శేరు బియ్యము అన్నం ఒక్కొ మనిషి ఇక్కడ పనిచేసేవారు తింటారు ఇంక ారిని రాధగారు చూస్తే బకాసురు లంటారు ాబోలు తక్కువ తింటే నాజూకు, ఎక్కువ తింటే అషాఢభూతి ! ఎక్కువ తినేవాళ్ళ తక్కువ తినాలని, తక్కువ తినేవాళ్ళు ఎక్కువ తినాలని వ్యాసాలు వ్రాసేకంటే స్త్రీకి పనికివచ్చే కుట్లు అల్లికలు, వంటలు, స్త్రీ నోచే నోములు, వ్రతాలు, ఇలాంటివి సంసారంచేసే గృహిణికి ఎంతో ఉపయోగ పడుతాయి

శ్రీమతి కృష్ణవేణిరమణయ్య (అల్లూరు)

*　　*　　*

ఈ రోజుల్లో ప్రతివారికి నాజూకుతిళ్ళు తినటం అలవాటయిపోయింది ఈమధ్య మా బంధువు లింటికి వెళ్ళాము వాళ్ళ అమ్మాయి మేమున్న మూడు రోజులు కాస్త ఎంగిలిపడి లేచిపోయేది అంతే అది సిగ్గుచేత భోజనము చేసేదికాదో లేక 'స్టయిల్' గా తినటమో అర్థంకాలేదు మనిషి చూస్తే రోడ్డురోలరంత లావుంటుంది రెండు మెతుకులే తిని లేచిపోయేది ఉన్నట్టుండి మూడవ రోజున ఆ అమ్మాయికి విపరీతమైన జ్వరం వచ్చింది డాక్టరుకు చూపిస్తే మరేమీ బాధ లేదు డైట్ సరిగా తీసుకోకపోవడంవల్ల వచ్చిందని బదులు చెప్పాడు ఇదీ వరస మా బంధువు లమ్మాయిలాంటి ప్రతివాళ్ళూ రాధగారి వ్యాసం చదివి నాజూకుతిళ్ళు మానేస్తారని నా అభిప్రాయం రచయిత్రికి నా ధన్యవాదాలు

మాటూరు కల్పక (విజయనగరం)

*　　*　　*

"నాజూకు తిండ్లు" అను వ్యాసము నాకు చాలా నచ్చింది ఈ రోజుల్లో చాలామంది తిండి దగ్గర నాజూకుతనము చూపి డాక్టరుకి బిల్లు చెల్లించు కొంటున్నారు ఒకసారి మా స్నేహితురాలిని మా యింటికి భోజనానికి పిలిచాము ఆమెగారు రెండు మెతుకులు తిని లేచింది నాకు చాలా ఆశ్చర్యం కలిగింది తర్వాత వాళ్ళింట్లో విచారించగా మా యింటికి వచ్చేముందు బాగా భోంచేసి వచ్చిందిట.

కె అమృతవల్లి (చీరాల)

*　　*　　*

"నాజూకుతిండ్లు" వ్యాసం కొంచెమైనా, ఉన్నది ఉన్నట్లుగా వ్రాశారు రాధగారికి నా అభి వందనములు

కాఫీ త్రాగితే గూడా లావు అయిపోతామేమో నని భయపడిపోయే సోదరీమణులు ఇంకా వీరి కంట పడలేదేమో ఇలాంటివారు కూడా ఉన్నారంటే అతిశయోక్తి కాదు వీళ్ల "నాజూకుతిండ్లు" నాజూకుగా ఉన్నామనే వాళ్లకి తృప్తి కలిగించినా చూసేవాళ్లకి మాత్రం చాలా అసహ్యంగా ఉంటుంది మాకు ఒక స్నేహితురాలు ఉంది ఒక పూట అన్నం తింటే రెండు పూటలు మానే స్తుంది ఇక చూసుకోండి. సాయంత్రం ఇంటి కొచ్చేసరికి మొహం తోటకూరకాడలాగా అయి పోయి నడిచేటందుకు గూడా శక్తిలేకుండా ఉంటుంది కొంచెముసేపు చదివితే చాలు ఆయాసం వస్తోంది అని పడుకుంటుంది ఇలాటి అమ్మాయి స్కూల్ఫైనల్వరకూ చదివి ఎలా ప్యాసయిందో అర్థం కావటల్లేదు

బి భారతస్వరాజ్యలక్ష్మి (పాలకొల్లు)

*　　*　　*

శ్రీ రాధగారు వ్రాసిన "నాజూకుతిండ్లు" అన్న వ్యాసం చాలా బాగుంది అతికష్టంగా నాలుగు మెతుకులు తింటున్నట్లు నటించి, నలుగురిలో నేనెంతో నాజూకుగా ఉన్నానని గర్వించే నాబోటి సోదరీమణులు లేకపోలేదు వ్యాసం చదువుచున్నంత సేపు నాలో నేను సిగ్గుపడ్డాను ఆ సిగ్గుతో ఒక పాత సంఘటన కూడా జ్ఞప్తికి వచ్చింది నాకు పెండ్లి అయి మూడు నెలలు అయింది ఇప్పటి వరకు మేము కలసి మెలసి తిరుగలేదు నా భర్త మనస్తత్వం ఏమిటో, వారి అభిరుచులు ఏమిటో నాకు తెలియవు కానీ కాఫీ మాత్రం గంట గంటకు "తవ్వ" గ్లాసుతో కావాలని మాత్రం గ్రహించాను ఒకనాడు మే మిరువురము కలసి మా వదినెగారు ఇంటికి వెళ్లాం వదినగారు సత్కా రంగా 2 కప్పులు కాఫీ మా ఇరువురకు యిచ్చింది "నాజూకు" గా నాకు అలవాటు లేదన్నాను మావారు మాత్రం 2, 3 గుటకలు వేసి చాలు అన్నట్టు కప్పు క్రింద పెట్టేరు నేను ఆశ్చర్య పడ్డాను తవ్వ గ్లాసు పడిగల మనిషి 2, 3 గుట కలతో ఎలా సరిపెట్టారా ? అని కానీ అప్పుడు నేను ఆయన్ని ఏమీ ప్రశ్నించలేదు ఇంటిదగ్గర ఏమండీ ఇచ్చిన ¾ కప్పులో ¾ కప్పు విడిచి పెట్టారు అని ప్రశ్నించాను "నీకు తెలియదు— "ఫేషన్" నేర్చుకోవాలి ప్రతిచోట ఒకేవిధముగా ప్రయత్నించకూడదు అన్నారు సరే బాగానే ఉంది ఈ "నాజూకు" మీ మగవారికి కూడా ఉన్న దన్నమాట అని మనస్సులో అనుకున్నాను "నాజూ" కంటే అర్థం తెలియక అజ్ఞానంలో అలమటించే మాలాంటివారికి మీ వ్యాసం చక్కటి గుణపాఠం నేర్పింది ఈ వ్యాసం

బి. సత్యవతి (తుమ్మపాల)

స్త్రీధర్మం-గృహిణీత్వం

మతుకుమల్లి సుశీలగారు చెప్పినట్లు మన దేశంలో స్త్రీలు అన్నింటిలోను వెనుకబడి యున్నారు చాలామంది స్త్రీలు తోచడంలేదని పెత్తనానికి బయలుదేరి విలువైన కాలాన్ని దుర్వినియోగం చేస్తున్నారు కాలాన్ని వ్యర్థపుచ్చడం మంచిదికాదని గాంధిగారి సిద్ధాంత ప్రకారం నడుచుకుంటున్నా, ఏదోవిధంగా సేవ చేద్దామని ఉన్నది, ఇది ఒక శుద్ధ పల్లెటూరు కావడంవల్ల చేతనైన కుట్లు నేర్పుదామని ఎన్నోసార్లు ప్రయత్నించాను కానీ ఈవూరు స్త్రీలలో నోర్పు లేదు

వే వెం కా మహాలక్ష్మి (కోడాడ)

*　　*　　*

శ్రీమతి మతుకుమల్లి సుశీలగారు చాలామంది స్త్రీలు చౌకబారు నవలా పఠనంతో కాలం గడుపు తున్నారని చెప్పారు పై చదువులకు పోలేక కాస్త కూస్త చదువుకున్న మధ్యతరగతి యువతులు చదవాలన్నా మంచి పుస్తకాలు లభ్యంకావు / మితి మీరిన వెలలు సుశీలగారు మన ప్రభుత్వానికి సలహా యిచ్చి, ప్రభుత్వంవారు ప్రచురిస్తున్న సాహిత్యాన్ని పేదయింటి స్త్రీలకు చౌకగా సప్లయి చేయించడం మంచిది అదీగాక, స్త్రీ సంక్షేమ శాఖ వారి నిధులను ఉపయోగించుకొనేవారు లేక మురిగి పోతున్నవని కూడా అన్నారు నానా కష్టాలుపడి పేద యువతులు కుట్టుపని నేర్చుకున్నవారు చాలా మంది ఉన్నారు కనీసం వాయిదాల పద్ధతిమీద నన్నా కుట్టుమిషన్లు యిప్పించి, మాకు జీవనోపాధిని చూపించండని ఎన్ని దరఖాస్తులు పంపు కున్నా చూచే నాథుడు లేడు ఈ సంక్షేమ శాఖలో సుశీలగారు స్వదేశానికి వచ్చి, వారి సూచనలు ఆచరణలో పెట్టించాలని కోరుతున్నాను సంక్షేమ శాఖ అంటే కలవారికి విలాస మార్గమని రుజువు అవుతున్నది ఇదొక సవాల్గా గ్రహించి సంక్షేమ శాఖను పేదస్త్రీలకు ఉపయుక్తంగా ఆచరణలోకి తేవాలని ఆశిస్తున్నాను

పెండెం సుజాతకుమారి (పేరాల)

★

యం లత

విమర్శలు

"లోకోభిన్నరుచిః" అను ఆర్యోక్తి ననుసరించి లోకంలో రకరకాల మనుష్యులకు రకరకాల, చిత్ర విచిత్రమైన, విభిన్నమైన అభ్యాసాలు, అలవాట్లు ఉన్నవి అందరు రూపంలో, ఆకారంలో, అందంలో సౌందర్యంలో భిన్నంగా ఉన్నట్లే మనస్తత్వాలు భిన్నంగా ఉన్నవి మనిషిని చూడగానే వెంటనే మనస్తత్వాన్ని కనుక్కోవటం దుస్సాధ్యం, దుర్ల భము మాటలలో, సంభాషణలలో, విమర్శలలో, పొగడ్తలలో, ఆజ్ఞలలో, ఆదేశాలలో, ప్రాణ స్నేహంలో, దగ్గర సంబంధంలో, అలవాట్లలో దేనిలోనైనా మనస్తత్వాన్ని కనుక్కోవటం నిజంగా కష్టం నాకు ఒక స్నేహితురాలు ఉంటుండేది, నేను హైస్కూల్లో చదివే రోజుల్లో ఆమె మా యింటికి వస్తూ ఉండేది ఏమైన 'నోట్సు' తీసు కొని పోతూ ఉండేది మేము అన్యోన్యంగా కలిసి మెలిసి తిరుగుతూ ఉండేవాళ్లం నేను అప్పుడు క్లాసులో ఫస్టుగా ప్యాసవుతూ ఉండేదానిని నన్ను ఆమె చాలా గౌరవించేది నేను కూడా ఆమె యింటికి పోతూవుండేదానిని వాళ్ల ఇంటో వాళ్ళకు నన్ను గురించి చాల తెలివిగలదానని, ప్రాణ స్నేహితురాలనని ఎంతో ఆప్యాయంగా పరిచయం చేసింది సినిమాకు పోయినా, డ్రామాకు పోయినా బజారుకు పోయినా కలిసిమెలిసి తిరుగుతూ ఉండే వాళ్లం కొంతకాలం తర్వాత మా ఇద్దరి మధ్య మాటలూ, కలిసి మెలిసి తిరగటం తక్కువవుతూ వచ్చాయి నిజంగా నే నప్పుడు ఆమెమీద అస హ్యించుకునే దానిని ఆమె కూడా అంతే ప్రతి విషయంమీదా కలుసుకున్నప్పుడల్లా ఏదో వాదించు కునేవాళ్లం నాకు కొంతమంది స్నేహితులు ఆమెను గురించి చెబుతూ ఉండేవాళ్ళు ఆమె నా నోట్సుకోసం నాతో మాట్లాడుతున్నదనీ, నామీద నిజంగా స్నేహం లేదనీ, నేను ఎప్పుడూ చదువు తాననీ, పుస్తకాల పురుగుననీ, ప్రపంచజ్ఞానం లేనిదానిననీ, సభ్యత తెలవనిదానిననీ విమర్శిస్తు న్నట్లు నా స్నేహితులు నాకు చెప్పేవారు నా పరోక్షంలో నన్ను ఈవిధంగా విమర్శించటం నాకు చాలా బాధగా ఉండేది ఇదే చివరకు మా ఇద్దరి మధ్య స్నేహాన్ని పూర్తిగా త్రెంచివేసింది మాటలు, చివరకు చూపులు శూన్యమైపోయినవి మా ఇద్దరిమధ్యా పచ్చగడ్డి వేస్తే మండేటట్లు ఉండేది మేము స్కూల్ఫైనల్ ప్యాసయిన తరు వాత వాళ్ల నాన్న ట్రాన్సుఫరు కావటంచేత వాళ్ళు అక్కడినుంచి వెళ్లిపోయారు ఒక సంవత్సరం తర్వాత ఒకసారి మా స్నేహితురాలి పెండ్లికి పోతే అక్కడకు ఆమె కూడా వచ్చింది ఇద్దరం చూసు కున్నాము ఒక్కసారి మనస్సు బాధతో అనిర్వచ నీయమైన ఉద్వేగంతో, దుఃఖంతో ముంచు కొచ్చింది వెంటనే మేము యధాలాపంగా, అక స్మాత్తుగా మాట్లాడుకొనటం జరిగింది మే మిద్దరం అనేకమైన విషయాలు మాట్లాడు కున్నాం చివరకు నేనే ఆమెను నాతో ఇన్ని సంవత్సరాలనుంచి ఎందుకు మాట్లాడటం లేదని అడిగాను. ఆమెను గురించి అసూయతో రకరకాల ప్రచారాలు నేను చేశానని స్నేహితురాండ్లు ఆమెకు చెప్పేవారట అవి విని ఆమె చాల బాధపడి విసి గెత్తి నాతో మాట్లాడటం మానుకుందట అది విని నేను చాల బాధపడ్డాను నిజం ఇప్పుడు తెలి సింది ! మా స్నేహాన్ని చూసి సహించలేక మా స్నేహితురాండ్లు చేసిన పని యని తర్వాత ఇద్దరం తెలుసుకున్నాం అప్పటినుండి మళ్లీ పరస్పరం ఉత్తరాలు వ్రాసుకుంటూనే ఉంటున్నాం

ఈఈర్ష్య, అసూయ, ద్వేషం ఇవి ఆడవాళ్లలో ఎక్కువగా ఉండవచ్చు మొగవారిలో తక్కువని కాదు ఆమె అట్లా చదువుతున్నదనీ, ఆమె మొద్దనీ, పుస్తకాలు అర్థం చేసుకోకుండా కంఠస్తం చేస్తుందనీ, ఆమె రోజాకొక చీరె కడుతుందనీ, ఈమె కట్టదనీ, ఆమె బాగా టాయిలెట్ అవు తుందనీ, ఈవిధంగా రకరకాలుగా, ప్రతి విషయం లోను ఏది చేసినా, ఎట్లున్నా, ఎట్లు నడిచినా, అర్థరహితంగా, అశ్లీలంగా, అసభ్యంగా తమ అణగి మణగిన బాధలను, సహించలేని అసూయలను వెళ్ల గక్కుకుంటారు ఎందుచేత ? ఒకళ్ళు స్నేహంగా కలిసి మెలిసి తిరుగుతుంటే సహించలేరు చదువు కున్నవాండ్లు, జ్ఞానవంతులు, సభ్యత సంస్కారం తెలిసినవాళ్ళు కూడా ఇంతేగా పదవులలో, అధి కారాలలో, చదువులలో ప్రతిచోటా అసూయ, విమర్శ, వ్యాఖ్యానం, వింత వింతవిడ్డూరపు మాట మరికొంద రున్నారు వాళ్ళు ఎప్పుడు ఇతరులన ఆడిపోసుకోవటమే జీవితలక్ష్యము వాళ్లను గురించి వీరివద్ద, వీరిని గురించి వారివద్ద ఎందుకీ విమ ర్శలు పరోక్షంగా నేను నా స్నేహితురాలు ఒకసా డ్రామాకు పోయాం నాకు అది నచ్చలేదు విస గెత్తించి డ్రామా అయిపోయి వచ్చేటప్పుడు ఉద్దేశ్యం అడిగింది నాకు అంతగా నచ్చలేదని అ బోతున్నా ఆమె ఒక్కసారి కోపంతో "నీకు అర్థ కాలేదు ! నీకు అర్థం చేసుకునే శక్తి లేదు" అ విమర్శించింది ఆమెకు బాగా ఉండవచ్చు నా బాగా లేకపోవచ్చు అది వారి ప్రకృతిని బట్టి ఉంటుంది ఈవిధంగా కొంతమంది ప్రతి చిన్న విషయంలోను తాము చెప్పిందే నిజమైనదనీ ప్రతివాళ్ళు ఒప్పుకోవాలనీ, తమ ప్రకృతికి భిన్న మైనవాండ్లు ఉండకూడదనీ భావిస్తారు ఈవిధంగా చీరెల విషయంలో, వంట విషయంలో సినిమాలు, నవలలు, చదువు విషయాలలో ప్రతి దాంట్లోను తాము చెప్పినది ప్రతివాళ్లు ఒప్పు కోవాలనీ, దానికి భిన్నమైనది ఉండరాదనీ వ్యతిరే కంగా మాట్లాడడం సహించరు


చివరకు నేను చెప్పేది విమర్శ బయటివారి హృదయాన్ని గాయపరచేదయి ఉండరాదు ప్రక్క వాండ్లను అర్థం చేసుకొని మనిషికి భిన్న అభి ప్రాయాలూ, భిన్నదృక్పథాలూ, భిన్న ఉద్దేశ్యాలూ ఉంటవి తెలివిగలవాండ్లు జ్ఞానవంతులు సాధ్య మైనంతవరకు అనవసరంగావిమర్శించరు విమర్శకు ఒకపరిమితి, ఒకహద్దు, ఒక పద్ధతికూడఉండాలి ★



అతను: "ఈమాత్రం జ్వరానికే ఆ "స్టెతస్కోప్" వాడడం దేనికండి. మీచేత్తో నా నాడి పట్టుకుని చూడండి సరిపోతుంది.

ఎండలు మండిపోతూ ఉంటే వాడవలసిన పౌడరు—

పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్



నవోత్సాహము నిస్తుంది, చెమటను పీలుస్తుంది,

తేలికైన సువాసనను వెదజల్లుతుంది

పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్ రోజంతా తాజాదనమును
యిస్తుంది! ప్రొద్దున్న స్నానముచేయగానే యీ పౌడరును ఒత్తుగా
జల్లుకోండి ఎండ మండే రోజున కూడ మీరు రోజంతా
సువాసనతో ఉంటారు!
చాలసేపు తాజాదనముతో ఉండుటకు ఎల్లప్పుడూ పాండ్స్
డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్ వాడండి.

చీస్‌బ్రో–పాండ్స్ ఇన్‌కార్పొరేటెడ్ (పరిమితమైన బాధ్యతతో యు ఎస్ ఎ లో స్థాపింపబడినది)

JWT P 1823

పి అనసూయ

స్త్రీలూ - సినిమాలూ

నేడు మన జీవితావసరాల్లో సినిమా కూడా ఒకట్పైంది నిరుపేద నుండి శ్రీమంతుల వరకూ సినిమా ప్రదర్శనాలకు హాజరవుతున్నారు ఎటొచ్చీ పేదవారు నేలకు వెళ్లితే ధనికులు మేడ మీద కెళ్లుతున్నారు ప్రస్తుతం ఒక మూడు గంటలపాటు వినోదాన్ని యిచ్చేది సినిమా ఒక్కపూట పస్తున్నా పర్వాలేదు కానీ సినిమా చూడకుండా మాత్రం ఉండలేము అనేవాళ్లు చాలా మంది ఉన్నారు

జిల్లా కేంద్రాల్లో, సిటీలలో అయితే సినిమా విడుదలైన మొదటిరోజు చూడాలి ఇసుకవేస్తే రాలనంత జనం టికెట్లకోసం హాహారాహారిగా యుద్ధాలు ఇంతదూరం వచ్చి టికెట్టు దొరకలేదని వెనక్కు వెళ్లితే ఎంత నామోషి అనుకొనేవారు కూడా లేకపోలేదు సినిమాలు చూడాల్సిందే కానీ విపరీతమైన సినిమా పిచ్చి మాత్రం ఎవరికీ కూడా అంత ఆరోగ్యకరం కాదు


మాకు తెలిసినవాళ్లామె ఒకరున్నారు ఆమెకు ఏ ఏ సినిమాలు ఏ ఏ హాలుల్లో ఏఏ రోజుల్లో విడుదలౌతాయో కంఠస్తము ఏ సినిమా మ్యాటనీ ఉందో, ఏ సినిమాకు అడ్వాన్సు బుకింగు ఉందో ఆమె నడిగితే 'రెడీ ఇన్ఫర్మేషన్' దొరుకుతుంది ఆమెకు సినిమా మొదటిరోజే చూచే అలవాటు ఆరు నూరుగానీ, నూరు ఆరుగానీ మొదటిరోజే సినిమాకు హాజరు కావలసిందే ఇంట్లో మగవాళ్లకు తెలిసి రెండుకు పోతే తెలియక అరింటికి పోతుంది ఒకసారి యిదేవిధంగా యింట్లో మగవారికి తెలియకుండా మ్యాటనీషోకు వెళ్లింది విపరీతమైన జనం టికెట్టు తీసుకొనేచోట పెనుగులాటలు, త్రోపుళ్లా సందట్లో ఎవరో ఈమెను ఒక్క త్రోపు త్రోసారు బోర్లపడింది ముందువళ్లు రెండూ ఊడాయి దొంగకు తేలు కుట్టినట్లయింది సినిమాకెళ్లి ఈవిధంగా జరిగిందని యింట్లో చెప్తే మగవాళ్లు ఏమన్నా అంటారు చెప్పకపోతే పళ్లు వూడేవిధం ఎట్లా ?

అందుకని ఇంట్లో కొళాయి దగ్గర జారి పడ్డానని టొంకి నెలరోజులు వైద్యం చేయించుకొని రెండు పళ్లు కట్టించుకొని వూడిన పళ్ల స్థానాన్ని భర్తీ చేసుకున్నది విడుదలైన తర్వాత హో పదిరోజులు నిదానించి వెళ్తే ఈ అనర్థకాలు జరగవుకదా

నిశితంగా పరిశీలిస్తే మగవారిలో కన్నా స్త్రీలలో సినిమా పిచ్చి అధికపాలేమో ననిపిస్తుంది టికెట్లు తీసుకొనే దగ్గర ముఖ్యంగా నేల, బెంచీ టికెట యిచ్చేచోట ఆడవాళ్ల జగడాలు వర్ణించాలంటే చిన్న గ్రంథం అవుతుంది ఈ గలాటాలో నగ పోగొట్టుకొని ఏడ్చుకొనేవారు కొందరు. అంద ఆడవాళ్లూ జగడాలు వేసుకుంటారా ? అని అడు తారేమో అందరూ వేసుకుంటే సినిమా ఒక్కరోజు కూడా జరగవు కొందరు జగ లేసుకొంటేనే ఒక్కోసారి మధ్యలో ఆట నిలి మరలా మొదలుపెడ్తారు వెనకొచ్చి కూ ముందున్నవారికన్నా తామే ముందుగా టికెట్ల తీసుకోవా లనుకునేవారివల్ల ఈ జగడాలు ముఖ్యం కల్గుతాయి

దాంతో నీ వెంతంటే, నీవెంత అని యిద్దరూ చచ్చి ఏలోకానో ఉన్నవాళ్ల జేజమ్మల్ని, జేజ తాతల్ని నాలుగుతరాల వాళ్లందరినీ బూతూల తిట్టుకుంటారు ఆ మాటలు వింటుంటే మరి ఆడవాళ్లు ఈ సినిమా వ్యామోహంలో సభ్య తను మరిచిపోతున్నారేమా అనిపిస్తుంది టికెట్ల యుద్ధం జరిగాక హాల్లో సీట్లదగ్గర రామ రావణ యుద్ధం నలుగురు కూర్చోవాల్సి చోటులో ఒకామె కూర్చొని అవతలవాళ్లు జరు మంటే జరగనని మొండికేస్తారు కొందరు దాంతో అవతలివాళ్ళెళ్లి గేటుదగ్గరాయనను పిలుచుకొని వస్తారు నయానా, భయానా సర్ది వెళ్లుతాడు ఆ సర్దుకొనిపోయే దేదో మొదటే సర్దుకొనిపోతే ఈ రభసంతా ఉండదుకదా నీవు

ఎప్పుడూ ఇంతే— ౧౪ శంకర్



గమంటే వీళ్ళు జరగాలని—ఇది మీ తాత కట్టించిన హాలు కాదే అని ఒకామంటే—పాపం మీ తాత కట్టించిన హాలుకే అని యింకో ఆమె అనుకున్న అంటున్నది

ఈలోపల సినిమా మొదలుపెట్టారు వీళ్ళు మాత్రం జగడం మానరు ఎవరో మూడో మనిషి కలుగజేసుకొని సినిమా చూడనీయండమ్మా అని అంటే ఆ యిద్దరూ కలిసి ఆమెమీద విరుచుకుపడ్డారు ఇంత హంగామాతో ఆ సినిమా చూస్తే సుఖం మాట దేవు డెరుగు అనవసరంగా చిన్నమాట అనిపించుకొని మనస్సును యుఖపర్చుకుంటాము

ఒకసారి నేనూ నా స్నేహితురాండ్రూ కలిసి మొదటిరోజే ఒక సినిమాకు వెళ్ళాము. ఎలాగో టికెట్లు సంపాదించి హాలులోకి వెళ్ళి కూర్చున్నాము ఆ జనం ఆ రణగొణధ్వని ఆ త్రొక్కులాట చూచి ఈరోజు ప్రాణాలతో యిల్లు చేరామా అని అనిపించింది ఆట మొదలుపెట్టాక కూడా జనం వస్తూనే ఉన్నారు మొత్తంమీద మగవారి కన్నా ఆడవారి సంఖ్య ఎక్కువయింది ఎక్కువైన ఆడవాళ్లను మొగవాళ్లవైపుకు పంపి వేశ్నారు దీన్నిబట్టి పురుషుల్లో కన్నా స్త్రీలకే సినిమాపిచ్చి ఎక్కువేమో ననిపించింది

మధ్య మధ్యలో ఏమూలో ఒకమూల ఒక జగడం ఆ జగడంతోపాటు ఆడ మగా అందరూ లేచి నిలబడడం హాలంతా గందరగోళం గావడం ఈరకంగా ఆనాడు సినిమా సరిగ్గానే చూడలేదు ఆనాటినుండి యింకా మొదటిరోజు సినిమా వెళ్ళటంలేదు

మా దూరపు బంధువులామె ఒకరున్నారు ఆమె కున్నంత సినిమా పిచ్చి మరెవ్వరికీ ఉండదనుకుంటాము మధ్యతరగతి కుటుంబం కావడం

స్త్రీలా - సినిమాలా

వేత ఇంటిపెత్తనం భర్త దవడంచేత డబ్బులు ఆమె కందుబాటులో ఉండవు సినిమాటికి తెలియకుండా మ్యాటినీకి వెళ్ళాలి డబ్బెలాగా ? అందుకని మ్యాటినీ సినిమాకు డబ్బులు సంపాదించే మార్గం ఒకటి కనిపెట్టింది ఏమిటంటే ఇంట్లో బియ్యం ఒకసేరు బజారు ధరకన్నా ఒక అణా తగ్గించి అమ్మడం ఆ డబ్బులతో సినిమా చూడడం మనిషి మంచిదే భర్తకు అన్నివిధాలా అనుకూలవతే కానీ ఈ ఒక్క సినిమా వ్యసనంవల్ల చిల్లర దొంగతనాలు అలవాటు చేసుకుంది మానుకోడానికి ప్రయత్నిస్తుంది కానీ మానుకోలేకపోతుంది ఇటువంటివారిని చూస్తే అసహ్యము జాలీ కూడా కల్గుతుంది

ఒకరోజు సాయంకాలము ప్రక్కవీధిలో ఉన్న మాబాబాయ్ యింటికి వెళ్ళాను వరండాలో బాబాయ్ ఈజీచేరులో కూర్చునివున్నారు ఏం అమ్మాయ్ సినిమా ఎలాగుందే ? అని అడిగాడు ఏం సినిమా బాబాయ్ అని అంటున్నానో లేదో యింట్లోంచి పిన్ని అదేలేవే నిన్న మనిద్దరం వెళ్ళాం దాని సంగతేలేవే అని అనంగానే నేను ఒక్క క్షణం బిత్తరపోయి వెంటనే సర్దుకొని చాలా బాగుంది బాబాయ్ అని లోపలికెళ్ళాను అసలుసంగతేమిటంటే పిన్నికి సినిమాపిచ్చి ఎక్కువ బాబాయ్ సినిమాలకెళ్ళడు కానీ పిన్ని వెళ్ళేందుకు మాత్రం అభ్యంతరపెట్టడు ఎటొచ్చీ తెలిసినవాళ్ళను తోడు చేసుకొని వెళ్ళమంటాడు ఎవరో తోడు వచ్చేదాక తాళలేదు పిన్ని అందుకని మామీద ఎవరిమీదో చెప్పి వెళ్ళి హాయిగా సినిమా చూసి వస్తుంది.


అన్ని మంచి గుణాలే పిన్నిమీద బాబాయ్‌కి అమితమైన విశ్వాసం ఉంది అటువంటి పిన్ని సినిమా ఆకర్షణకు లోబడి బాబాయ్‌ను మోసం చేస్తుంది ఇది మంచిదికాదు పిన్ని అని నేనంటే దీనివల్ల ఎవరికైనా అపకారం జరుగుతుందా ? మీ బాబాయ్‌కు ఏదైనా ద్రోహం జరుగుతుందా?' అని ఎదురు ప్రశ్న వేస్తుంది అంతేగాని తనతో అబద్ధ మేనాడూ చెప్పదు అని నమ్మివున్న బాబాయ్‌కు కర్మకాలక ఏనాడైనా వరే పిన్ని చెప్పే సినిమా అబద్ధాలు తెలిస్తే అతని మనసెంత బాధ పడుతుందో పిన్ని అర్థం చేసుకోలేదు పోగొట్టుకున్న నమ్మకాన్ని పిన్ని తలక్రిందులా తపస్సు చేసినా మరలా సంపాదించుకోలేదు ఇటువంటి చిన్నచిన్న విషయాలకోసం అబద్ధాలాడి ఆ అబద్ధాలను కప్పిపుచ్చడానికని మరో నాలుగు అబద్ధాలాడి యివన్నీ మగవాళ్లకు తెలిసి చిలికి చిలికి గాలివానలైన సందర్భాలు చాలా ఉన్నాయి

మావయ్యవాళ్ళ వూరెళ్ళాక తెలిసింది పద్మ ఆ వూర్లోనే ఉందని సరేనని మధ్యాహ్నంగా వెళ్ళాను సరదాగా కబుర్లయ్యాక యింటికి బయలుదేరబోతుంటే గబగబా పద్మ వాళ్ళాయన దగ్గరకెళ్ళి ఏమండీ అమ్మాయి సినిమాకు రమ్మని పట్టుపడుతున్నది వెళ్ళకపోతే బాగుండదు. పోనీ మీరు పోవద్దన్నారని చెప్పమంటారా ? అని అడుగుతుంది ఇష్టంవున్నా లేకున్నా ఆయన సరే ననడం ఆవిడ నన్ను బలవంతంగా సినిమాకు లాక్కెళ్లడం జరిగిపోయింది వెళ్ళొస్తానని చెప్పేందుకు ఆయన ముఖం చూడడానికి సిగ్గుగా ఉండింది సభ్యతలేకుండా యిలా పద్మను సినిమాకు తీసికెళ్లుతున్నానని మనస్సులో తిట్టుకుంటున్నాడేమోనని నా బాధ ఈ ఛాన్సు పోతే నాకో ఏడాదిదాకా సినిమా భిక్ష ఉండదే అని పద్మ గోల కాబట్టి ఇటువంటి పరిస్థితులలో మన లాంటివాళ్లను ఉపయోగించుకుంటారు పద్మ లాంటి వాళ్ళు స్నేహితు లడిగితే పంపే పద్మ భర్త తనంతట తనే రెండునెల్లకో సినిమా చూపిస్తే ఏ గొడవా ఉండదుగా


వాళ్ళ సినిమా ఆనందమే కానీ ఇవతలవాళ్లెంత యిరుకున పడుతున్నారో గమనించరు

కొందరు స్త్రీలు తమ భర్తలను డబ్బు లడిగితే సినిమాకే వద్దంటారు గనుక ప్రక్కింటి పిన్ని టికెట్టు పెడుతుందనో ఎవరిమీదో చెప్పి సినిమాకు వెళ్తారు నిజానికి డబ్బులేమో తన స్వంత దాపరికమే వీటన్నింటికి మూలకారణాలు రెండు మొదటిది తాము చూచేసినిమాలన్నింటికి కాకపోయినా కొన్నింటికైన యింట్లో ఆడవాళ్లను పంపడమో వెంబడి తీసుకెళ్ళడమో చాలామంది మొగవాళ్ళు చేయరు రెండవది : ఇంట్లోవాళ్ళ కిష్టంలేదు కాబట్టి సినిమాలు మానేద్దాం అనుకోరు ఆడవాళ్ళు అందువల్ల ఈ అబద్ధాలు దొంగతనాలు అన్నీ సంభవిస్తున్నాయి

సతీపతులు కలిసి వెళ్లేవాళ్లకూ పదింటి కొక దానికైనా భార్యలను సినిమాలకు పంపేవారికి పై యిబ్బందులు కలుగవు మొత్తానికి హద్దులేని సినిమాపిచ్చి ఆరోగ్యకరం కాదు. ★



అమెరికా వీట్ అసోసియేట్సు అందించిన మద్రాసు ఆహార విస్తరణ కార్యక్రమ నిర్వాహకులకు, మనదేశంలో అమెరికా రాయబారి భార్య శ్రీమతి గాల్‌బ్రెయిత్ ఒక వాన్ బహూకరించారు చిత్రంలో మిస్ టి ఎస్ పాత్రి శ్రీమతి సుబ్రహ్మణ్యం, శ్రీమతి ఫిలిప్, శ్రీమతి కేరీక్లర్ వాలాజాదవ్ లను కూడా చూడవచ్చు



ధ్రువతార

పెద్దిభొట్ల సుబ్బరామయ్య

జరిగిన కథ

కాళిదాసు ఇంటి వరండాలో ఏనాడో నెలన్నా నిండని పసిపిల్లవాణ్ణి విడిచి వెళ్ళారు భార్య మరణంతో, వృద్ధురాలైన తల్లి తప్ప వేరే ఆడదిక్కు లేని కాళిదాసు ఆ అనాథ బాలుణ్ణి పెంచడానికి సిద్ధపడతాడు స్నేహితుడు పట్టాభి, మామగారు ఎంత చెప్పినా కాళిదాసు గండో పెళ్ళి చేసుకునేందుకు ఇష్టపడడు శంకరశాస్త్రి తనకూతురు రుక్మిణికి సంబంధం చూసి పెట్టమని కాళిదాసును అడుగుతాడు. జానకీ రామారావు కాళిదాసు చిన్ననాటిస్నేహితుడు దొంగనోట్లుఅచ్చువేసిన నేరానికి అతణ్ణి పోలీసులు అరెస్టుచేస్తారు కాళిదాసు ఇంటికి చదువుకోటానికి వచ్చిన గోవిందు డబ్బులతో ఉన్న హుండీ దొంగిలిస్తాడు నిరంజనశర్మ కూతురు దుర్గని ఆత్మహత్య చేసుకుంటుంది

ఆనాడు స్కూలుకువెళ్ళి కాళిదాసు ఎంతోసేపు ఉండలేకపోయాడు అతని వైఖరీ, లక్షణాలూ, పట్టాభికి ఆశ్చర్యం కలిగించాయి ఒకసారి పలకరిస్తే కాళిదాసు బదులుపలకలేదు పెద్దగా మరోసారి పిలిచేసరికి ఉలికిపడి పిచ్చిచూపులు చూస్తూ 'ఏమిటి ?' అని అడిగాడు పట్టాభి "ఇవాళ అలా వున్నావేమిటి ?" అని అడిగాడు కాళిదాసు ఆ ప్రశ్న వినిపించుకున్నట్టు లేదు అతడు కిటికీలోనుంచి బయటికి చూస్తూ కుర్చీలో కూర్చుండిపోయాడు

తర్వాత గంట పట్టాభికి పనివుండి క్లాసుకు వెళ్ళిపోయాడు కాళిదాసు అలాగే కూర్చున్నాడు దాదాపు ఒక అరగంట గడిచిన తర్వాత అతడు లేచి నెమ్మదిగా, నీరసంగా హెడ్మాస్టరు రూమ్ వైపు నడిచాడు ఆయన కుర్చీలో కూర్చుని పేపరు చదువుకుంటున్నాడు నమస్కారంచేసి మంచునివున్న కాళిదాసును చూసి ఆయన "ఏమిటండీ ?" అని అడిగాడు కాళిదాసు తలవంచుకుని "నా దేహస్థితి ఏమీ బాగులేదు మీరు అనుమతిస్తే యింటికి వెళ్ళిపోతాను మధ్యాహ్నం రెండు గంటలు పని కూడా ఉంది" అన్నాడు ఆయన పేపరు బల్లమీద వుంచుతూ "అలాగా వెళ్ళండి మధ్యాహ్నం పని మిగిలినవారికి సర్దే విషయం నేను చూసుకుంటాను" అన్నాడు కాళిదాసు "కృతజ్ఞుణ్ణి" అని బయటికి వచ్చాడు

తర్వాత పది నిముషాలలో అతడు మరో దోవన నడిచి యిల్లు చేరుకున్నాడు లోపలికివెళ్ళి తలుపులను దగ్గరగావేసి చొక్కావిప్పి వళ్ళు విరుచుకున్నాడు అతని వళ్ళంతా నొప్పులుగావుంది తలనొప్పితో కణతలు పగిలిపోతున్నాయి జ్వరం తగిలినట్టు వళ్ళంతా ఆవిర్లు కక్కుతున్నది అతడు మంచంమీద పడుకున్నాడు తర్వాత నిలువెల్లా వణికిపోతూ దుప్పటికప్పుకున్నాడు కళ్ళు మూతలు పడ్డాయి ఆపైన అతనివళ్ళుతనికి తెలియదు

సాయంకాలం పనిమనిషి పిల్లవాణ్ణి ఎత్తుకుని వచ్చింది తలుపులకు తాళం లేకుండా వుండటం వల్ల "ఆమె బాబుగారింట్లోనే వున్నార"ని అనుకుంటూ తలుపునెట్టి లోపలికి వచ్చింది. గదిలో వెలుగేలేదు కిటికీ మూసివుంది కాళిదాసు మంచంలో వంటినిండా దుప్పటి కప్పుకుని వళ్ళు తెలియకుండా పడివున్నాడు ఆమె విస్తుపోయింది. అతడెప్పుడూ అలాంటి సమయంలో నడుంవాల్చగా ఆమె చూడలేదు. పైగా దుప్పటి కప్పుకుని పడుకున్నాడెందుకో ! ఆమె కళవళపడుతూ పిల్లవాణ్ణి గుడ్డ ఉయ్యాలలో పడుకోబెట్టి, కాళిదాసును సమీపించి 'బాబుగారూ' అని పిలిచింది

అతడు బదులు పలకలేదు సమాధానంగా మూలుగు వినవచ్చింది ఆమె తన చేతిని అతని నుదుటిమీదవుంచి చూసింది వళ్ళు కాలిపోతున్నది ఆమె ఆదుర్దాగా వాకిట్లోకిరాగానే మురళీ రూబెనూ చేతుల్లో పుస్తకాలతో ప్రహరీ తలుపు తీసుకుని లోపలికి వస్తున్నారు ఆమె కలవరపడుతూ "బాబుగారు వళ్ళు తెలియని జ్వరంతో పడివున్నారు మాటా పలుకూ అయినా లేదు" అన్నది వాళ్ళిద్దరూ ఒకరి మొహం ఒకరు చూసుకున్నారు మరోక్షణంలో మురళి తన పుస్తకాలను పంచలో పడేసి, ఒక్కసారి గదిలోకితొంగిచూసి, మళ్ళీ వీధిలోకి పరిగెత్తిపోయాడు

అతడు వెళ్ళేసరికి పట్టాభి పడక కుర్చీలో కూర్చుని సిగిరెట్టు పొగ వదులుతూ ఏదో ఉత్తరం

(42—వ పేజీ చూడండి)

గిరిక



కోరుకొండ హరికృష్ణశాస్త్రి

వసురాజు, కాలమున
గిరిరాజు కలడు
గిరిరాజు కామించె
సిరి వరి తరుణి.

అందాల ఆ తరుణి
శృంగార తన్వి,
ఆమె శుభనామమే
శుక్తిమతి దేవి.

దేవతల కృపచేత
దేవి శుక్తిమతి
ధరియించె గర్భమ్ము
కొంత కాలమున.

ఆటపాటలు తగ్గ
ఆయింతి కపుడు,
నడక వేగము నడలె
అడుగడుగు నందు.

నవమాసములు నిండ
నా గిరీశుని తన్వి
ఇరువురిని గనియెను
గిరిరాజు మెచ్చ.

వసుపదుడు పుత్రుండు
ఇరువురి యందు
గిరిక కుమార్తె
గిరిరాజు కపుడు.

గిరిక జనించిన వేళ
తారకాభర్త!
సౌమ్యముగ నుండెను
తారకలతోను.
అందాల ఆ బాల
చంద్రబింబాసన
చంద్రుని కాంతినే
మందముగ జేసె

జలకము లార్చి
జోలలను పాడి
పాలను పట్టును
తల్లి అనుదినము.

బాల్యమున ఆ బాల
చెలులతో గూడి
ఆటపాటలయందు
ఆ చెలుల మించె.

గిరిరాజు ముదమంది
గిరికను అపుడు
సంగీత సాహిత్య
నేర్పరిగ జేసె.

కమనీయ మయినట్టి
సుకుమార బాల
కోమలాంగి అయ్యె
ప్రాయము తోను.

విహార భవనాల
వీణ వాయించు,
మణిమయ ధామాల
నాట్యాలు జేయు.

కలహంసయే సాటి
గిరిక వయ్యారముకు
నీలకంఠియే సాటి
లలన నాట్యముకు.
అందచందాలలో
ఆయిందు వదన
తనకు తానే తప్ప
సరిసాటి లేరు

మంజువాణి అయిన
సుందరి గిరికకు
మంజువాణి యను
చెలికత్తె కలదు.

విహార సమయాన
గిరిరాజ తనయ
మణిమయ భవనాన
వీణ వాయించగను.

ఆ వీణ రవళికి
మురిసె మంజువాణి
మురిసి మైమరచేను
ఆనంద సంద్రాన.

అట్టి ఆనంద సంద్రాన
గిరికయు సఖులుండ
ముని యొకడు
యేతెంచె మౌనముగను.

రండి! రండీ యంటు
గిరిక చెలియలు
మౌని నాహ్వానించిరి
అతివినయమున.

గంధ పుష్పాలతో
పాదపూజల నంది
ఉచితాసనముపై
మౌని యుపవిష్టుడాయె.

మంజువాణితో గూడి
అంజలిని ఘటియించె
అతిలలిత బాహ
గిరిరాజ తనయ.

ముని సంతసించి
మౌనమును విడిచి
ఆననము గాంచి
గిరికను దీవించె.

అసమాన మయినట్టి
అందాల లలనా!
వసురాజు పొందును
నిన్ను పరిణయమున.

సంతసించిన గిరిక
కౌతుకముతోను
చిత్రించె పతిరూపు
చిత్తంబునందు

మౌనముగ నున్నట్టి
మంజువాణిని గాంచి
సందియము గనుపెట్టి
ముదితతో పల్కె.

వసురాజు రప్పింతు
వలదు సందియము
తెప్పింతు మంత్రాన
అని 'మజ్ఝ' యనెన్

వసురాజు రాకకు
విస్మయమంది
వింతగా జూచిరి
తరుణు లందరును.

వసురాజు గాంచె
గిరిరాజ తనయ
గిరికను గాంచెను
వసురాజు అచట.

కనులను కనులను
కాంతి కలిపేను
కౌతుకము పెంచేను
వలరాజు వారికి.

గిరికాననము గాంచి
గిరికా సఖులంత
మురిసిరి ఎంతయూ
చిరభాగ్య గరిమ

మౌని మౌనము మాని
ఇరువురిని గాంచి
'కళ్యాణ మస్తు' అనుచు
దీవించె ముదముతో



బియోవుల్ఫ్

జరిగిన కథ

డేనిష్ మహారాజు హ్రోత్గార్ హియరాట్ అనే అపూర్వమైన భవనం నిర్మిస్తారు. ఆ భవనంలో జరుగుతున్న ఆనందకోలాహలం గ్రిండల్ అనే రాక్షసుడికి నచ్చదు. వాడు ఆభవనంపై పన్నెండుసంవత్సరాలు దాడి జరిపి జనులను చంపితింటాడు. వాడి దుండగాలను అరికట్టే ప్రయత్నంలో హ్రోత్గార్ కు సహాయ్యపడేందుకు హైగిక్ రాజు మేనల్లుడు బియోవుల్ఫ్ కొందరు యోధులతో డేనిష్ రాజ్యానికి వస్తాడు. బియోవుల్ఫ్ గ్రిండల్ తో పోరాడి వాణ్ణి చంపివేస్తాడు. గ్రిండల్ తల్లి హ్రోత్గార్ భర్తారుని ఎత్తుకుపోతుంది. బియోవుల్ఫ్ దాన్ని చంపి, మహారాజుకు అపూర్వమైన ఆనందం కల్గిస్తాడు

ఇలా రెండు మూడు రోజులు గడిచాయి ఒకరోజుమహారాజుసన్నిధికిపోయిబియోవుల్ఫ్ "మహారాజా! దూరదేశంలోవున్న మా బంధువులను చూడాలనివుంది మీరు అనుమతిస్తే మా దేశానికి బయల్దేరుతాము మీకు ఏదైనా సహాయం కావలసివస్తే మేం ఎప్పుడైనాసరే రెక్కలుకట్టుకు

స్వేచ్ఛానువాదం :
నాగరాజ్.

ఇక్కడ వాల్తాం మా మహారాజు హైగ్లిక్ కూడా ఉదారస్వభావులు నా సహాయం మీకు కావలసివస్తే ఆయన నిరాకరించరనే నా నమ్మకం మీ వంశీయులు ఎప్పుడైనా మా వంస్థానానికి రాదలిస్తే మేం వారికి స్వాగతమివ్వటానికి సర్వదా సంసిద్ధులం మీరు మాకు సెలవిప్పించవలసిందిగా అర్థిస్తున్నాను" అన్నాడు

"బియోవుల్ఫ్! నీ యుక్తాయుక్తపరిజ్ఞానానికి వినయసంపత్తికి నేను ఎంతో ముగ్ధుణ్ణవుతున్నాను అడిగించుకోకుండా నీ అమూల్యసహాయం చేసిన నువ్వు మీవారిదగ్గరకు వెళ్తానంటే నిరాకరించటం అసమంజసం నిన్ను పుత్రునిగా భావించి నేను చెప్పే మాటలను మనస్సులో వుంచుకు ప్రవర్తించు నీకు సర్వదా జయం కలుగుతుంది .

బియోవుల్ఫ్! నీ జీవితంలో ఎప్పుడూ చెడు నడతకు, చెడుబుద్ధికి తావివ్వవద్దు నీకు తగిన సద్గుణవతియైన యువతిని వివాహం చేసుకో అలాంటి సంబంధం ఎప్పుడూ ఆనందదాయకం ఎప్పుడూ గర్వానికి చోటు చూపించకు ఈ రోజున నీవు అతి బలసంపన్నుడవే కావచ్చు కాని, వ్యాధి బాధలకు, కత్తి కటార్లకు, విషప్రయోగాలకు, అపజయాలకు ఆందోళనలకు ఒకప్పుడు సెలవు కావలసివస్తుంది భౌతికంగా మానవుడు ఎంత బలవంతుడైనా, అతనికి అజేయమైన శక్తి ఒకటుంది దానికి మానవుడు దాసుడు కాకతప్పదు అదే మృత్యువు మానవుని మృత్యుముఖంలోంచి రక్షించగల శక్తి దేనికీలేదు"

"అందాకా ఎందుకు? నా సంగతే చూడు నేను) దాదాపు ఏభై ఏళ్ళు అవక్రవిక్రమంతో

(40-వ పేజీ చూడండి)


అగ్గిరాముడు
బొమ్మలు కద
రాత్రి పదకొండు గంటలయింది అప్పుడే వచ్చిన రైలు లోంచి కొత్తగా ఆ ఊరు వస్తున్న రాముం దిగాడు
కూలి డబ్బులిప్పించండి బాబూ-
అరెరె చిల్లర లేదు ఐదు రూపాయిల బిల్లఉంది
లేదు బాబు
ఐదు రూపాయిల చిల్లరుందిటోయ్?
4 రూపాయిలిస్తాను సార్ ఒక బానుకోసండి 5 రూ॥లు సరిపోతాయ్
సరే ఇయ్య
ఇదిగో బాయ్ నీడబ్బు ఇక్కడదగ్గర్లో ఏదైనా హోటలు కెళ్ళాలోయ్ రాత్రి ఉండడాని
రండి బాబు నా బండి ఉంది
బండి కావాలా బాబూ?
ఏందండేంది గడిబిడిసేకండి రంగబ్బాయ్‌గారూ నాగుర్రబండిలో తీసుకెళ్తా
సరే పద
బండి కొంతదూరం వెళ్ళాకా —
ఊరు స్టేషనుకు దూరంలాగుంది?
మనం బయలుదేరి గంటయ్యింది ఇంకా ఊళ్ళోకి రాలేదా?

అద్భుతము!



గృహములకు
– హోటళ్లకు


బ్రూక్ బాండ్
స్పెషల్ హోటల్ బ్లెండ్
డస్ట్ టీ

- ఎల్లప్పుడు తోటలోని తాజాతనముతో మీరు పొందగలరు.
- నిపుణులు బ్లెండు చేయుటవలన ఆహ్లాదకరమగు సువాసనను మీకు చేకూర్చును.
- లక్షలాది ప్రజలు దీనిని కోరుచున్నారు.

3 సైజులలో లభించును

500 గ్రాములు, 100 గ్రాములు, 50 గ్రాములు

JWT BB 387



ఆదర్శాలు - అంతర్యాలు :

సింగరాజు లింగమూర్తి

జరిగిన కథ

పోలయ్య అంటే ఆ ఊళ్ళో చాలా మందికి అభిమానం, గౌరవం కొంతమందికి అతనిపై అయిష్టం కలగడానికి కూడా కారణం లేక పోలేదు నరసింహప్ప చలమయ్య ఒకరినొకరు సాధించుకోవాలని ఎత్తులు వేస్తూ ఉంటారు నరసింహప్ప పోలయ్యను తన పక్షంలో చేర్పించటానికి ప్రయత్నిస్తాడు. పోలయ్య కు, నరసింహప్ప పెద్దకూతురు ఇందిరకు, రాజారావు ట్యూషన్ చెబుతూ ఉంటాడు. ఇందిర చెల్లెలు లలిత రాజారావును ప్రేమిస్తుంది నరసింహప్ప రాజారావు ట్యూషన్ మాన్పిస్తాడు రాజారావును మంచిచేసుకునేందుకు చలమయ్య అలివేణిని నియోగిస్తాడు ఎన్నికలలో పోటీ చెయ్యమని పోలయ్యను రాజారావు ప్రోత్సహిస్తాడు మిల్లు కార్మికులను కూడగట్టుకొచ్చేందుకు చలమయ్య సభ ఏర్పాటు చేయిస్తాడు ఆ సభలో పోలయ్య ప్రసంగం విని ఎక్కడివారు అక్కడికి వెళ్లిపోతారు

రాజారావు వచ్చివెళ్ళినప్పటినుంచి అలివేణిలో కొంత మార్పు కలిగింది చలమయ్యదొరంటే అసహ్యమూ, తూష్ణీభావమూ ఏర్పడ్డాయి పనీ పాటా ఎక్కువగా చేయవలసిన అవసరంలేదు కాబట్టి కాస్త తీరిగ్గా కూర్చుంటేచాలు ఆలోచనలు రాజారావుమీదకు పోయేవి

అలవేణి చలమయ్యకు ఉంపుడుకత్తెగా ఉన్నంత మాత్రాన ఆమె పచ్చి బోగపుదాన అనడానికి వీలులేదు ఆమె ఈడేరిన తరువాత మరో పురుషుడి ముఖం చూసి ఎరుగదు చలమయ్య ఆమెకు కన్నెరికంపెట్టి కొన్నాళ్ళు అక్కడే ఉంచినా, త్వరలోనే ఆమెకు ప్రత్యేకంగా అన్ని హంగులతో ఒక ఇల్లు ఏర్పాటుచేసి తన వూరుకు తీసుకు వచ్చేడు ఒకవిధంగా పంజరంలో పెట్టిన చిలకలా అలివేణిని ఆ ఇంట్లో ఉంచాడు ఆయన ఎవరితోనైనా మాట్లాడుతున్నప్పుడు అలివేణి ఆ ఛాయలకే రావడానికి వీలులేదు లక్ష్మి అహర్నిశలు ఆమెను కనిపెట్టుకొని ఉంటుంది చలమయ్య ఎక్కువభాగం అలివేణి ఇంట్లోనే ఉంటాడు ఆయన ఇంటిపట్టున ఉండటమే అబ్బురం అలాగని ఆయన తన పెళ్ళాం పిల్లల్ని చిన్నచూపు చూసిందిలేదు అలివేణి దగ్గర ఆయన అస్తమానం ఉంటాడన్న గుసుపుతప్ప భార్యకు మరో చింతలేదు అందాలు పుణికి పుచ్చుకున్న అలివేణితో అన్ని సౌఖ్యాలూ అనుభవిస్తున్నా చలమయ్యకు కంటికి కాస్త నదరుగా ఏ స్త్రీయైనా కనిపిస్తే వు కునే తత్వంకాదు తన గుణంతో ఆలోచించు అలివేణి గుణం కూడా అలా ఉంటుందేమో తాపత్రయం ఒకటి కూడా కద్దు ఆమె అం తనే అనుభవించాలన్న చలమయ్య లోభం ఆ ఇతరుల కంటపడకుండా చేస్తున్నది

అలివేణి పైన బాల్కనీలోకివస్తే పోతున్న మొగవాళ్ళవంక చూడాల్సిందేకాని కంగాచూసే అవకాశం ఉండేదికాదు ఆ వీ చూసే జనమైనా, చైతులు, కూలీలు, ర్థులు, వయస్సు మళ్ళిన ఉపాధ్యాయులే ఎప్పు రాజారావువంటి యువకులను చూసే నేత్ర వానికి అలివేణి నోచుకోలేదు అందుకే ఆ రాజారావును చూసినప్పటినుంచీ అతని రూ కళ్ళముందు కదులాడుతున్నది

అంతకుముందెప్పుడూ అలివేణి చలమయ గురించి ఆలోచించలేదు అతని రూ ఎన్నడూ విమర్శించుకోలేదు నిజానికి అ వరకూ యావత్పురుష ప్రపంచానికీ చలమ ఒక్కడే ప్రతినిధి అనుకునేది అలివేణి రావును చూసినప్పటినుంచీ చలమయ్యలో లోపాలే కనిపించసాగాయి ఆ మీసాలు, బ పుగా ఉన్నముఖం, కళ్ళల్లో నెత్తురు చా ఎడమచెంపమీద అంగుళం పొడుగున గీరుకు

(38 వ పేజీ చూడండి)



"జగదేకవీరునికథ" లో సరోజాదేవి.



శ్రీ రామకృష్ణా ప్రొడక్షన్స్‌వారి
'టాక్సీరాముడు' లో రామారావు



సారధి స్టూడియోస్ చిత్రం ''మనిషికో చరిత్ర''లో
సూర్యకాంతం అల్లు రామలింగయ్య రేలంగి గిరిజ

సంక్షిప్త వార్తలు

సెన్సారు నిబంధనల సడలింపు లేదు కేస్కర్ స్పష్టీకరణ

సెన్సారు నిబంధనలను సడలించట మనేది జరగదని కేంద్ర సమాచార శాఖ మంత్రి డా బి వి కేస్కర్ ఇటీవల లోకసభలో వెల్లడించారు ప్రభుత్వం క్షుణ్ణంగా పరిశీలించిన మీదట చేసిన విర యాలనే సెన్సారు సంఘం అమలు జరుపు తోందని తమ నిర్ణయాలు సరిగా అమలు జరుగు తున్నాయో లేదో జాగ్రత్తగా పరిశీలించటం జరుగుతోందని కూడా డా కేస్కర్ అన్నారు

విదేశీ చిత్రాల విషయంలో ప్రస్తుతం అనుస రిస్తున్న సెన్సారు విధానాన్ని పలువురు మన నిర్మాతలు ప్రజలు ప్రతిఘటిస్తున్నప్పటికీ ప్రభుత్వం తన పద్ధతిని మార్చుకోబోదని డా కేస్కర్ అన్నారు

హెమింగ్వే నవలపై చిత్రం

ప్రఖ్యాత నవలా రచయిత ఎర్నెస్ట్ హెమింగ్వే రచన యంగ్‌మాన్ చలనచిత్రంగా రూపొంద బోతు న్నది నిర్మాత జెర్రీవాల్డ్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో వర్ధమాన నటుడు రిచర్డ్ బైమర్ పాల్గొంటున్నారు మార్టిన్‌రిట్ దర్శకత్వం వహించబోయే ఈ భారీ సినిమాస్కోప్ చిత్రానికి చిత్రకర ఎ యి హొచ్‌వర్

ఎడింబరో చిత్రోత్సవానికి వివిధ మార్గాల చిత్రాలు

ఎడింబరోలో జరుగుతున్న 15 వ అంతర్జా తీయ చలన చిత్రోత్సవంలో పలుదేశాల నుంచి పలువిధాల చిత్రాలు ప్రదర్శనకు రాబోతున్నాయి ఉత్తేజం ఉత్సాహం ఉత్కంఠ కల్గించే చిత్రా లెన్నో ఈ చిత్రోత్సవానికి వస్తున్నవి

ఈ చిత్రోత్సవానికి భారతదేశంనుంచి ఒకే ఒక్క వర చిత్రం కాంగ్రా—కులూ ప్రదర్శనకు రాబోతున్నది

ఈయేటి ఎడింబరో చిత్రోత్సవానికి వస్తున్న వాటిలో విశిష్టమైనది నెదర్లాండు నుండి వస్తున్న ది సైన్ అన్న చిత్రం ఈ చిత్రానికి ఫోన్స్ రెడిమేకర్ దర్శకత్వం వహించారు

ఇంగ్‌మార్ బెర్గ్‌మాన్ స్వంతచిత్రం ది డెవిల్స్ ఈ చిత్రోత్సవంలో ఇంకో ఆకర్షణ

చిత్రోత్సవం ప్రఖ్యాత ఫ్రెంచిదర్శక క్లాడే షాబ్రోల్ దర్శకత్వం వహించిన వెబ్ (పాషన్ అనే చిత్రంతో ప్రారంభమైంది

కెంట్ మెకంజీ దర్శకత్వం వహించిన చి ది యెక్సైల్స్ (అమెరికన్) మైడెన్స్ (గ్రీక్) గెర్‌హార్డ్ క్లెయిన్ దర్శకత్వం వహించిన గ్లిట్‌విట్జ్ కేస్ (జర్మన్) అన్న చిత్రాలు ఉత్సవాకర్షణల్లో కొన్ని

జూల్స్‌వెర్న్ ప్రథమ రచన చిత్రం

ప్రఖ్యాత నవలా రచయిత జూల్స్ వెర్న్ ప్ర మంగా రచించిన గాలిగుమ్మటంలో ఐదు వారా నవల చలనచిత్రంగా రూపొందబోతోంది స గర్భంలో సాహసయాత్ర ను తీసిన ఇర్విన్ అల ఈచిత్రానికి నిర్మాత దర్శకుడు

ద్వితీయప్రపంచయుద్ధంపై చి

ద్వితీయ ప్రపంచసంగ్రామం ఆధార డారియల్ ఎఫ్ జానుక్ నిర్మిస్తున్న ది లాంగ్ డే చిత్రనిర్మాణం నార్మండీలో ప్రారంభమైంది

బ్రిటిష్ న—డు రిచర్డ్ టాడ్ ఈ చిత్ర మేజర్ జాన్ హొవర్డ్‌గా నటిస్తున్నారు. శ్రీ ఆరోజుల్లో శ్వేనెంటుగా నాజీల ఫ్రాన్సు క్రమణ నెదిరించటంలో తరువాత జర్మనులతో గిన పోరాటాలలోను పాల్గొన్నారు ఆరోజుల్లో సైన్యానికి మేజర్ జాన్ హొవర్డ్ కమాండింగ్ సరుగా సాంకేతిక సలహాదారుగా కూడా వారు ఇప్పుడు శ్రీ టాడ్ ఆ కమాండింగ్ ఆ పాత్ర నిర్వహిస్తున్నారు

కార్నిలియస్ రియాన్ రచన డి—డే ఆధా నిర్మించబోయే ఈ చిత్రంలో విలియం హో క్రిస్టియన్ మార్క్వాండ్ జీన్ ఉాయిాబరో డేనియల్ గెలిన్ బెర్నార్డ్ ఫ్రెయిర్ అర్లె మాడెలిన్ రెనాడ్ ప్రభృతి అమెరికన్ ఆం ఫ్రెంచి కళాకారులు పాల్గొంటున్నారు.

(49-వ పేజీ చూడండి)



విఠల్ ప్రొడక్షన్స్‌వారి వరలక్ష్మీ వ్రతం లో రాజనాల





వైరాగ్యంలో సరాగం

మాధవయ్య మామకు సన్యాసిచేసిన హితోపదేశం ఎలా రాణించింది! మళ్లీ ఆ సన్యాసి కనిపించాడా?

ఆషాఢమాసంలో ప్రథమ దివసం లాంటి రోజు. నీలాంబరాన కాలాంబుదాలు అలముకుంటు న్నాయి. ఉదయం పదిగంటలు కావస్తున్నా వాత వానదతో మిళితమై హేమంతకాలపు శీతల పవనం కిటికీలగుండా లోపలికి వీస్తోంది. నేను గదిలో ప్రవేశించేసరికి మాధవయ్య మామ కిటికీ దగ్గరగా నిల్చుని మదపుటేనుగుల్లా కదులు తున్న మబ్బులకేసి చూస్తున్నాడు.

“మబ్బుల్లో ఏముంది గానీ యిలా వచ్చి కుర్చీలో కూర్చో మామయ్యా! పెద్దవాళ్ల దగ్గ రికి వస్తూ రిక్తహస్తాలతో రాకూడదని నీకోసం కానుక కొని తీసుకొచ్చాను” అన్నాను

గదిమధ్యకు వచ్చి వాలుకుర్చీలో చేరగిల బడుతూ “ఏం తీసుకొచ్చావురా అబ్బీ?” అన్నాడు మాధవయ్య మామ.

“ఏం తెచ్చానో చెప్పుకో చూద్దాం” అన్నాను.

మాధవయ్యమామ వరుసగా నాలుగైదు వస్తువుల పేర్లు చెప్పాడు గురిపెట్టి కొట్టలేని వేటగాడి బాణంలా ఆయన ఊహ ప్రతిసారీ తప్పి పోయింది. “నువ్వు చెప్పుకోలేవులే మామయ్యా”

మధురాంతకం రాజారాం

వైరాగ్యంతో సరాగం

అంటూ జేబులోనుంచి పొగచుట్టలు పైకి తీశాను

"పొగచుట్టలా!" అన్నాడు మాధవయ్యమామ అంటూ ఆయన ఉలికిపడ్డాడు "నేను పొగ చుట్ట కాల్చా లనుకుంటున్నానని నీకెలా తెలిసింది రామం?" విస్మయంతో ప్రశ్నించాడు

"ఓయబ్బో, ఆమాత్రం తెలుసుకోడానికి గూడా గొప్ప తెలివితేటలు గావాలా మామయ్యా! నువ్వు అడపాదడపా బీడీలు కాలుస్తావని నాకు తెలుసు ఉత్తరధ్రువం వలసవచ్చేసినట్టున్న ఈ వాతావరణంలో వాసిరకం బీడీలేం బాగుంటాయని చుట్టలు కొనుక్కొచ్చాను" అన్నాను

వెంటనే ఓ చుట్ట ముట్టించి పొగకోసం ముఖం వాచిపోయినవాడిలా నాలుగుగుక్కలు పీల్చి ఒక్కసారిగా పొగనంతా బయటికి వదిలే శాడు మాధవయ్యమామ నిండుగా, బొద్దుగా, వల్లగా నుదుట పట్టెనామాలతో వెంకటాచల పతిని తలపించే విగ్రహం మాధవయ్యమామది ధూమమాలికలు ఎక్కడి వక్కడే తెగిపోయి ఒక్కొక్కటే ఒక నర్తకిలా ఆయన చుట్టూ గాలితో ఒయ్యారాలు పోతున్నాయి వినోదకర మైన దృశ్యం! చూస్తూ కూర్చున్నాను

"చుట్ట కాలుస్తుంటే నాకో కథ జ్ఞాపకం వస్తోందిరా రామం!" నిద్రలోనుంచి మేలు కున్నట్టుగా అన్నాడు మాధవయ్యమామ

"చెప్పు మామయ్యా!" అంటూ కుర్చీ దగ్గరికి జరుపుకున్నాను

పొగచుట్ట ఓ అంగుళం మేరకు కాలి కొడిగట్టి పోయింది నుసిని క్రింద రాల్చేస్తూ ప్రారం భించాడు మాధవయ్యమామ

"ముప్ఫయియేళ్ల క్రిందటిమాట ఓరోజు అర్ధరాత్రివేళ కటికచీకటి పైగుడ్డ విదిలించి భుజాన వేసుకుని వూరు వదిలి వెళ్లిపోయాను బ్రతుకంటే భయమైపోయింది నాకు సంసార బాధలకంటే నరకయాతనలు గూడా నయమని పించాయి పెళ్లాం బిడ్డలు శత్రువుల్లా కనిపిం చారు ఉన్నవూరు వల్లకాడులా గోచరించింది ఆరోజంతా మా యింటి పొయ్యిలో పడుకున్న పిల్లి పైకి లేచిందిగాదు షావుకారు చెంచయ్య నడి వీధిలో నిలవేసి నాలుగు రోజుల్లో అప్పు చెల్లిం చకపోతే కోర్టుకు వెళ్తానన్నాడు పొలం దగ్గరికి వెళ్తే బావిలో నీళ్లు లేక చేసిన పైరు మాడి పోతోంది ప్రొద్దుండగా వూళ్లోకి తిరిగి రావడానికి మనస్కరించక బాగా చీకటిపడిన తర్వాత తిరిగి వచ్చాను అంగవస్త్రం పరచుకుని అరుగుపైన పడుకున్నాను మానవుడికి కష్టమో, సుఖమో కాలం గడవకుండా ఉండదు తెల్లవారుతుంది తెల్లవారిన తర్వాత ఏంచేయాలి? పొలానికి వెళ్లి చేయ గలిగిందేమీ లేదు ఊళ్లో అప్పు పుట్టదు కట్టు కున్న పెళ్లాం ఎదుట నేరంచేసినవాడికి మల్లే విల్చోవాలి తలవంపులు, నగుబాట్లు, ఈతిబాధ అన్నీ ఒక్కుమ్మడిగా పెడబొబ్బలు పెడుతూ నన్ను తరుముకున్నాయి మన వూరికీ, స్టేష నుకూ పదిమైళ్లు రెండుగంటల్లో అంతదూరం ఎలా వెళ్లానో నాకు తెలియదు వెళ్లిన కొంత సేపటికల్లా రైలు వచ్చింది. ఓ పెట్టెలో ఎక్కి కూర్చున్నాను మరునాటి పగలంతా ఆ ప్రయాణం కొనసాగింది సాయంత్రానికి టికెట్టు లేదని చెప్పి నన్నొక స్టేషనులో దింపేశారు కడుపునిండుగా కొళాయిలో నీళ్లుత్రాగాను చల్లటి నాపరాళ్ల పైన పడుకున్నాను నిద్ర ముంచుకొచ్చేసింది కళ్లు తెరిచేసరికి స్టేషనులో దీపాలు వెలుగు తున్నాయి అప్పుడే ఓ పొగబండి స్టేషనులోకి వచ్చి ఆగింది ఈసారి ఒక చిన్న పెట్టెగా చూచి సీటుక్రింద దూరి ముసుగు బిగదన్నేశాను నిండుగా ఒక్క పగలూ ఒక్కరాత్రి ఆ పెట్టెలోనే ఉండిపోయాను కొత్తగా పెళ్లిచేసుకున్న ఓ అబ్బాయీ, అమ్మాయీ తాము తెచ్చుకున్న అన్నంలో నాకూ కొంచెం పంచిపెట్టారు రైలు

ఒక వ్యక్తి ఉద్యోగము ఎక్కడా దొరక్క సర్కసుమేనే జరును కలుసుకున్నాడు ఏదైనా పనిఇప్పించమని బ్రతిమిలాడాడు. ఐతే కొండేలు వేషము వేసి సింహాము దగ్గరకు వెళ్లాలి అన్నాడు మేనేజరు. ముందు భయపడినా ఆఖరికి ఒప్పు కొన్నాడు, అతడు. సింహాము దగ్గరికి వెళ్లేసరికి గుండె జారి పోయింది అంతలో అందులో నుంచి. భయపడకు నేనూనీలాగే ఉద్యోగములేక చేరిన వాడనే అని వినిపించింది

కటారి గోవిందస్వామి (శ్రీరామాపురం)

పరుగిడుతోందని మాత్రమే నాకు తెలుసు ఎక్కడ పరుగిడుతోందో ఏ వైపుగా పరుగిడుతోందో తెలి యదు ఎలాగూ నా దగ్గర టికెట్టు లేదు గనుక ఎవరైనా దింపేస్తే దిగిపోదా మనుకున్నాను ఎవ్వరూ నా జోలికి వచ్చారుగారు చివరి కొక స్టేష నులో రైలాగింది ఎంతకూ కదిలే సూచనలు కని పించలేదు దిగి పట్టణంలోకి వెళ్లాను మన ప్రాంతంగాదు మన మనుష్యులు గాదు మన భాష గాదు బాగా మునిగిన తర్వాత చలి ఉండదంటారు అర్ధమయిందప్పుడే గానచ్చు నా కప్పుడు దుఃఖం కలుగ లేదు అక్కడ నాకు తెలిసిన ముఖాలు లేవు. ఏ యింటి ముంగిటకైనా వెళ్లి చేతులుచాచి యాచించవచ్చును పెడితే తీసుకోవచ్చు పెట్టక పోతే సిగ్గుపడకుండా వెళ్లిపోవచ్చు నాకు కావల సింది పూటకు పట్టెడన్నం లోకంలో బిడ్డలను గన్న తల్లులు లేకపోలేదు వారం రోజుల్లో అలాంటి బ్రతుక్కు అలవాటు పడిపోయాను ఆ వారం రోజుల్లో నాకో విషయం తెలిసింది కాళ్లూ చేతులూ దృఢంగా ఉన్న మానవుడు భిక్షానికి బయల్దేరితే లోకం ఈసడించుకుంటుంది ఆ బ్రతుకుపైన రోత పుట్టింది బస్సు స్టాండులో నిల్చుంటే మూట లెత్తడం, దించడం, మోయడం లాంటి చిన్న చిన్న గిరాకీలు తగులుతుండేవి రోజా కొక్క రూపాయి కళ్లకు కనిపించేది అలాగే నాలుగైదుమాసాలు గడిచిపోయాయి నాకు గడ్డం పెరిగింది గుడ్డలు మాసి చిరుగులు పడి పోయాయి తల వెంట్రుకలు బుట్టలా గుబురు కట్టి పోయాయి అంతలో ఎండాకాలం పోయి వానాకాలం వచ్చింది అవెక్కడి వానలో బాబూ, ఆ పట్టణంలో కుండలతో దిమ్మరించినట్టుగా జడివానలు కురిశాయి వీధులు, మైదానాలు, పైడు కాలువలు అన్నీ ఒక్కరీతిగా జలమయమై పోయాయి ఓరోజు సాయంత్రం రోడ్డుపైన నడుస్తూవుండి కాలుజారి క్రిందపడిపోయాను. పైకి లేచేసరికి ఒళ్లంతా బురదతో దొప్ప దోగి పోయింది ఆరాత్రి పడుకున్నానే గానీ తడి బట్టల్లో నిద్ర పట్టింది గాదు తెల్లవారేసరికి జ్వరం వచ్చేసింది ఆ వచ్చిన జ్వరం చండ ప్రచండంగా వచ్చింది నాలుగు రోజులు మూసిన కన్ను తెరవకుండా ఓ సత్రం వసారాలో పడి ఉండిపోయాను ఎవరో పుణ్యాత్ములు కొందరు దయతలచి నన్నో జట్కాలో వేయించి హాస్పిట లుకు చేర్పించారు మందులూ, మాకులూ యిచ్చారో లేదో నాకు సరిగ్గా తెలియదు ఇది మొండిప్రాణం గనుక తేరుకున్నాను జబ్బు నయమైపోయింది గనుక ఆసుపత్రి నుంచీ వెళ్లి పోవచ్చునన్నారు ఎక్కడికి వెళ్తాను? నోరు విడిచి ఎవరితోనైనా నాగోడు చెప్పుకోవా లనిపిం చింది ఎవరు వింటారు? నామాటలు వాళ్లకు అర్థంకావు వాళ్లు చెప్పే దేమిటో నాకు తెలి యదు కాళ్లీడ్చుకుంటూ వీధులవెంట తిరిగాను. రాత్రి ఎనిమిది గంటలై ఉంటుంది నా కాళ్లు నన్ను రైల్వేస్టేషనులోకి తీసుకెళ్లి వదలిపెట్టాయి ఓ రైలు బయల్దేరడానికి సిద్ధంగా ఉంది ఆలో చించడానికి అవకాశమూ లేదు ఓపికా లేదు. ఎక్కి కూర్చోగానే బండి కదలింది

ఆ ప్రయాణం సాఫీగా జరగలేదు మాటి మాటికీ దింపేశారు మళ్లీ మళ్లీ ఎక్కి కూర్చు న్నాను మన మనుషులు కనిపించేదాకా, మన మాటలు వినిపించేదాకా మధ్యలో నేను ఆగ దలచుకోలేదు నాలుగోనాటి ఉదయం భళ్ళు భళ్ళున తెల్లవారుతోంది పెట్టెలోనుంచి ప్లాట్ ఫారంపైకి దిగాను అల్లంతదూరంలో గుడి గోపురం కనిపించింది దూరాన కొండ కనిపించింది. కొండపైకి వెళ్తున్న మెట్లు, మెట్ల చివర అలిపిరి గాలిగోపురం కనిపించాయి చెవులకు విండుగా గోవిందనామస్మరణ వినిపించింది నాకు ప్రాణాలు లేచివచ్చాయి ఆ ఆనందంలో ఊరంతా చెడ తిరిగేద్దా మనుకున్నాను కానీ ఉన్నట్టుండి ఓ విషయం తలపుకు వచ్చింది అన్ని ఊళ్ళ

లాంటిది గాదు తిరుపతి దేశంలో అన్ని మూలల మంచి జనం అక్కడికి వచ్చి పోతుంటారు ఆ వచ్చి పోయే వాళ్ళల్లో నాకు తెలిసినవాళ్ళెవరైనా కనిపిస్తే ? అందుకని ఊరికి దూరంగా వెళ్ళి ఓ చెట్టుక్రింద కూర్చున్నాను మధ్యాహ్నం కావచ్చింది కడుపులో కొక్కులు తవ్వుతున్నాయి భోజనం కావాలి అప్పుడు తిరుచానూరులో పెళ్ళిళ్ళు జరుగుతున్నాయి నడవసాగాను బయల్దేరిన వేళావిశేషం మంచిది శుభకార్యం పూర్తిచేసుకుని తిరిగి వెళ్ళిపోవడానికి ముందుగా అండాలు ఖాళీచేస్తున్న ఓ పెళ్ళివారి కంటపడ్డాను వాళ్ళు పాత్రల్లో మిగిలివున్న అన్నమూ, కూరా నారా అంతా ఓ విస్తరిలో వేసి నాకు వడ్డించేశారు పుష్టిగా భోజనంచేసి ఎంతకాలమైందో మరి, ఒక్క విస్తరి మినహాగా మిగిలిందంతా మాయం చేసేశాను పైకి లేచేసరికి పాదాలు గాలిలో తేలిపోతున్నాయి శరీరంతోబాటు మనసు గూడా మైకంలో జోగుతోంది బయటికి వచ్చాను ఆ ఎండ ఎండలా లేదు నాకు వెన్నెల్లా ఉంది ఎట్టఎదుట కోనేరు కోనేటి మెట్లపైన రావిచెట్టు నీడ ఇంద్రుడి సింహాసనంలో కూర్చున్నా అంత సుఖంగా ఉండదనిపించింది

ఆ సుఖంలో ఒకటి రెండు గంటలసేపు ఒళ్ళు మరచిపోయాను

ప్రొద్దు గూట్లో పడింది చలిగాలి ప్రారంభమైంది తలకు చుట్టుకోడానికి పైగుడ్డ లేదు కప్పుకోడానికి ఏమీ లేకపోయినా నిద్రపోవడానికి అలవాటుపడ్డాను గనుక పైగుడ్డ లేకపోవడం నాకొక యిబ్బందిగా తోచలేదు అప్పుడు నా మనస్సు ఓ వస్తువైపైకిపోయింది ఈ మనమంది చూచావా రామం, దీనంత చెడ్డది వేరొకటి లేదు కడుపునిండుకూ తిండిలేక అలమటించినంతకాలం కూడే గుండెకాయగా, కడుపే కైలాసంగా రోజులు వెళ్ళబుచ్చాను పెళ్ళిభోజనం కడుపులో పడిందో లేదో ఈ మనసు తనకింకొకటి తెచ్చిపెట్టమని హఠంపట్టి కూర్చుంది ”

రెండో పొగచుట్ట ముట్టించుకోడానికి మాధవయ్యమామ యిక్కడ కాసేపాగాడు ఆయన మనసు దేనిపైకి వెళ్ళిఉంటుందా అన్న నా ఆలోచన ఓ కొలిక్కి రాకమునుపే మళ్ళీ ఆయన కథలోకి వచ్చేశాడు

“పొగచుట్టరా రామం, పొగచుట్ట ! ఆ రోజుల్లో కానీకి రెండు చుట్టలు కానీ, కానీ కావాలి ఎవరిస్తారు ? చుట్టూరా కలయజూచాను ఓ పెద్దమనిషి కనిపించాడు అడిగితే చీదరించుకుంటాడేమో ! బాబూ, కానీ ధర్మం చేయండి బాబూ అంటూ వెంట తగులుకోడానికి నేను బొత్తిగా తెలుగుదేశపు బిచ్చగాణ్ణిలా లేను అంతలో ఆ పెద్దమనిషి కనుమరుగైపోయాడు ఇంకొకాయన దగ్గరికి వస్తున్నాడు లేవబోయి మళ్ళీ మానేశాను మనసేమో విడవకుండా మారాంచేస్తోంది పొగచుట్ట ! ఒక్కటే ఒక్కటి ! కోనేటి పిటపైనుంచి విసురుగా వీస్తున్న చల్లటిగాలిలో పెదవులతో బిగబట్టి పొగ లోపలికి పీలుస్తూ అలాగే వదిలిపెడుతూ ఆనందంగా, ఆకాశానికి మూడే బార లన్నంత మహదానందంగా కూర్చోడానికి ఒక్క పొగచుట్ట ”

‘ఇదిగో నాయనా ! నిన్నే బాబూ

ఎవరో పిలుస్తున్నారు ఎవరిని పిలుస్తున్నారు ? వెనుదిరిగి చూచాను ఎవడో బైరాగి రావిచెట్టు మొదట కూర్చున్నాడు బక్కపలచటి మనిషి నల్లటి గడ్డం జడలుగట్టిన తల కావిగుడ్డలు మోచేతి క్రింద దండం చెంతనే కమండలం

నావైపే చూస్తున్నాడు ‘నిన్నే నాయనా ! ఓ చిన్న సాయం చేస్తావా బాబూ ?” అడుగుతున్నాడు

‘సెలవివ్వండి స్వామీ !’ అంటూ దగ్గరికి వెళ్ళాను

ఓ బేడ నాణాన్ని దోసిట్లో వేశాడు సన్యాసి

‘ఓ అణాకు పొగచుట్టలు, ఓ అగ్గిపెట్టె తీసుకొస్తావా బాబూ !’ అన్నాడు

చిల్లరంగడికి ఎంతోదూరం లేదు అక్కడికి వెళ్ళి నిమిషాల్లో తిరిగివచ్చాను అగ్గిపెట్టెతో సహా చుట్టలను ఆయనముందుంచి ‘తీసుకోండి స్వామీ !’ అన్నాను

‘నాకెందుకు బాబూ ! నీకోసమే తెమ్మన్నాను తీసుకో” అన్నాడు బైరాగి అనడమే గాదు, ఆయన మెల్లగా నవ్వుతున్నాడు

ఆశ్చర్యంతో బిర్రబిగుసుకుపోయాను ఆశ్చర్యంలో మంచి తేరుకోగానే సాష్టాంగంగా ఆయన పాదాలమీదికి వ్రాలిపోయాను ‘మూర్ఖుణ్ణి స్వామీ ! అజ్ఞానంలో ఏదో అనుకున్నాను నాది తప్పు మన్నించండి’ అన్నాను

భుజంపైన చేయివేసి ఆయన నన్ను లేపి దగ్గరగా కూర్చోబెట్టుకున్నాడు ఓ పొగచుట్టను నా వేళ్లమధ్య యిరికించాడు ‘తప్పేముంది నాయనా ! ఆమాటకొస్తే మనసులోని కోరికను చంపుకోడమే తప్పు ! వేమన్న ఏమన్నాడు ? ‘కామిగాక మోక్షకామిగా డన్నాడు’ అంటూ ఆయన స్వయంగా అగ్గిపుల్ల గీసి నా చుట్టను వెలిగించాడు

కూర్చున్నచోటునుంచి నేను లేవనేలేదు జామురాత్రి గావచ్చింది చెట్టు మొదట కూర్చున్న సన్యాసిలో చలనం లేదు కాస్త దూరంగా జరిగి అక్కడే పడుకున్నాను తెల్లవారింది నిద్ర లేవగానే సన్యాసికోసం చూచాను ఆయన అలాగే కూర్చునిఉన్నాడు

ఆయనకు తిండి నీళ్ళపైన ధ్యాసే ఉన్నట్టు లేదు. యాత్రికు లెవరైనా పళ్ళో ప్రసాదమో సర్పించుకునేవారు ఆయన తీసుకున్నది తీసుకోగా మిగిలింది నాకు దక్కేది పనీ పాటా లేదు చీకూ చింతా లేదు కాలమంతా అదేవిధంగా గడచిపోతే బాగుండునని గూడా అనుకున్నాను

ఓ రోజు ఆయన కళ్ళుదెరచి నావైపు చూస్తుండగా ‘నా మనసులోని విషయం మీకెలా తెలిసింది స్వామీ ?’ అని అడిగాను

ఆయన చిత్రంగా సమాధానం చెప్పాడు— “నువ్వెప్పుడైనా ఎక్సురే ఫోటోను గురించి విన్నావా! నాయనా ! ఆ ఫోటోలో శరీరం లోపలి భాగాలు గూడా స్పష్టంగా తెలిసిపోతాయి అలాగే ఎదటివాని మనసును గూడా ఫోటో తీసినట్టుగా తెలుసుకోగల వెసులుబాటు లేకపోలేదు కానీ అందుకు సాధన అవసరం !’

ఆ సాధన ఏమిటో దాన్నేవిధంగా చేయాలో, ఎంతకాలం చేయాలో నాకు తెలిసిందిగాదు వివరంగా అడిగి తెలుసుకోవాలని మాత్రం అనుకున్నాను కానీ ఆ తరువాత నేనెంతోకాలం ఆయనతో కలిసి ఉండడానికి వీల్లేకపోయింది ”

“ఏమైంది మామయ్యా ! ఆయన ఏమయ్యాడు ?” ఆతురతగా ప్రశ్నించాను

మాధవయ్యమామ చెప్పసాగాడు “ఓరోజు రాత్రి, ఏడెనిమిది గంటలప్పుడు ఆయన తటాలున లేచి నిల్చుని చకచకా నడవసాగాడు. మారు మాటాడకుండా నేనూ ఆయన్ను వెంబడించాను. ఊరి బయటకు వచ్చాము ఆయన ఒకచోట ఆగి వెనుదిరిగి చూస్తూ ‘ఇక నువ్వు నీ దారంట వెళ్ళిపోవచ్చు’ అన్నాడు

నేను బెంబేలు పడిపోయాను ‘అదేమిటి స్వామీ! మీరే దిక్కని నమ్ముకున్నాను మీతోనే ఉంటాను మీ పాదసేవ చేసుకుంటాను’ అని ప్రాధేయపడ్డాను

ఆయన జాలిగా నవ్వాడు ‘చూడు నాయనా! సంసారంనుంచి పారిపోయి వచ్చినవాడు సన్యాసి కాలేడు భార్యపట్ల, బిడ్డలపట్ల, బంధుమిత్రులపట్ల తన కర్తవ్యాన్ని పూర్తిగా నెరవేర్చినవాడు మాత్రమే సన్యాసానికి అర్హుడు వెలుగు చీకట్ల పడుగు పేకే జీవితం వెన్నెల కొన్నాళ్ళు, చీకటి కొన్నాళ్ళు నేను చెబుతున్నానుగా ! నువ్వు స్వగ్రామానికి తిరిగి వెళ్ళు అనుకోనివిధంగా నీ కష్టాలన్నీ గట్టెక్కిపోతాయి ” అన్నాడు

‘వద్దు స్వామీ వద్దు ! రొంపిలోనుంచి బయటపడ్డాను మళ్ళీ అక్కడకు వెళ్ళలేను నన్ను మీ వెనువెంటనే వుండనివ్వండి’ అని వేవిధాలుగా చెప్పి చూచాను

కానీ ఆయన వినిపించుకోలేదు ‘ఓయి పిచ్చివాడా ! నువ్వు విరాగివి కాదు భయస్తుడివి. భయస్తు డెన్నడూ విరాగి కాలేడు ఏనాడైతే నీకు నిజంగా వైరాగ్యం కలుగుందో ఆనాడు నా అంతట నేనుగా నిన్ను వెదుక్కుంటూ వస్తాను’ అన్నాడు

ఇక నేను చెప్పగలిగిందేముంది రామం ! ఏమీ చెప్పలేక చేతులు జోడించాను ఆయన నన్నక్కడే వదిలిపెట్టి వడివడిగా నడిచి చీకట్లో కలిసి మాయమైపోయాడు గుండె రాయి చేసుకుని నేను మన వూరికి రాదలచుకున్నాను చక్కా స్టేషనుకు నడిచాను. వచ్చే రైలుగూడా రానేవచ్చింది.

ఒకరు:—నిఘంటువులు ఎల్లా వ్రాస్తారో?

మరొకరు:—ఏముందీ, ఆడవాళ్లు పోట్లాడుకున్నట్లే మాట మీద మాట వచ్చేస్తుంది.

మందలపర్తి భుజంగరావు (భీమవరం)

వైరాగ్యంతో సరాగం

ఎక్కి కూర్చున్నాను మరునాటి మధ్యాహ్ననికల్లా మనఊళ్లో ఉన్నాను "

స్వగ్రామానికి మరలివచ్చిన తరువాత తన జీవితంలో ప్రారంభమైన శుభపరిణామాన్నిగురించి చెబుతున్నాడు మాధవయ్యమామ ఆయన చెప్పకపోయినా ఆ వివరాలు నాకు తెలుసు తిరిగివచ్చిన కొత్తలో తన వాటాకు వచ్చిన తాతలకాలంనాటి పెంకుటింటి పెరట్లో అరటి పిలకలు పాతడం కోసం భూమిని త్రవ్వుతుండగా ఆయనకు అంతో యింతో బంగారం దొరికినట్లు చెప్పుకున్నారు ఎలాగైతేనేం, కలిమి రాదలుచుకుంది నారికేళంలోకి సలిలంలా వచ్చేసింది మాధవయ్యమామ అప్పులు తీర్చేశాడు మేడలు కట్టాడు పొలాలు కొన్నాడు కొడుకుల్ని చదివించాడు కూతుళ్లకు పెళ్లిళ్ళ చేశాడు కొడుకులు పట్టణంలో ఉద్యోగాలు చేస్తూవుండగా, కూతుళ్ళ లక్షణంగా తమ కాపురాలు చక్కదిద్దుకుంటూవుండగా స్వగృహంలో దేవీ దేవరలాగా ఆలూ మగ లిద్దరూ మాత్రం మిగిలారు

మాధవయ్యమామ రెండోసారి వెలిగించిన పొగచుట్ట కూడా సగానికి పైగా కాలిపోయింది కానీ నా మనసులో మాత్రం పొగమబ్బులాంటి కుశంక ఒకటి మిగిలిపోయింది

"ఆ సన్యాసి గనుక మళ్లీ కనిపిస్తే మువ్వాయనతో గూడా వెళ్లిపోతావా మామయ్యా ?" విచారాన్ని అభినయిస్తూ ప్రశ్నించాను

"అంతటి అదృష్టమా రామం! ఆయనకోసం ఎదురుతెన్నులు చూచీ చూచీ నా కళ్లే కాయలు గాచిపోయాయి " అన్నాడు మాధవయ్యమామ

నాకు మాధవయ్యమామపైన కోపం కలిగిన మాట నిజం ! చెప్పిచెప్పీ ఆయన తన కథకొక ముగింపు లేకుండా చేశాడు పాపం, ఆయనమాత్రం ఏంచేస్తాడు ? ఆ సన్యాసి తిరిగి వస్తేగానీ ఈ కథ పూర్తిగాదు అతడెప్పుడు తిరిగి వస్తాడు ? ఇంతకూ వస్తాడా, రాడా ? అసలు అతడింకా బ్రతికిఉన్నా డనుకోడానికి ఆధార మేముంది ? ఈ ప్రశ్నావళికి ఏ వెండితెరపైన సమాధానం లభిస్తుంది ?

* * *

ఆరోజు సాయంత్రం ఒంటరిగా షికారు బయలుదేరాను ఊరు దాటగానే వానజల్లు ప్రారంభమైంది బాటకు అనతిదూరంలోనే ఓ శివాలయం లోకేశ్వరుడు మానవమాత్రుల భౌతిక నేత్రాలకు కనిపించగూడదనే గావచ్చు గర్భగుడి ఎప్పుడూ తాళం వేయబడి ఉంటుంది గర్భగుడి కెదురుగా ఓ మంటపం ఉంది పరుగెత్తివెళ్లి ఆ మంటపంలో నిల్చున్నాను

నాకంటే ముందుగా అక్కడ మరో వ్యక్తి తలదాచుకుని ఉన్నాడన్న విషయం వెళ్లి నిల్చున్న కొంతసేపటికిగానీ నాకు తెలిసిందిగాదు

అతడూ ఒక బైరాగి మాధవయ్యమామ కథలో వచ్చిన బైరాగిది వల్లటి గడ్డమైతే, యితనిది తెల్లటి గడ్డం అదొక్కటి మినహాయిస్తే ఆ వర్ణనకూ, యితనికీ అట్టే తేడా కనిపించదు గడ్డంమాట కేమి, వయసు పైబడినకొద్దీ అది తెల్లబడిపోతుంది కొంపదీసి అతడే యితడు కాదు గదా ! నా వూహాకు నేనే నవ్వుకున్నాను

అంతలో వేరొక ఊహ నా బుర్రలో తళుక్కున మెరిసింది

"ఏ ఊరండి ?" దగ్గరగా వెళ్లి పలకరించాను

"సంసారికైతే ఒక ఊరు సన్యాసి కేముంది? అన్నివూళ్ళూ వాడివే !" అన్నాడు బైరాగి అన్న తరువాత ఒకటి రెండు క్షణాలు తటపటాయించి "ఓ అణా కాను యిస్తావా నాయనా ! వేరుశనక్కాయలైనా కొనుక్కొంటాను" అంటూ పనిలో పనిగా తన స్వకార్యాన్ని చక్కబెట్టుకోడానికి ప్రయత్నించాడు

పథకాన్ని అమల్లో పెట్టడానికి గూడా అదే సుముహూర్త మనిపించింది— " అణాకాసుకేం భాగ్యంగానీ నేను చెప్పినట్టుగా చేస్తే నువ్వీ ఊళ్లో ఓ వెలుగు వెలిగిపోవచ్చు " అంటూ సాభిప్రాయంగా అతడివైపు చూచాను

"నేనా ! ఈ ఊళ్లో వెలిగిపోవచ్చునా ?" సన్యాసి తన చెవులను తానే నమ్మలేకపోయాడు.

"మరేంలేదు సాధనా విధానం చాలా సులభం నువ్వు నేర్చుకోవలసినవి మూడంటే మూడే మంత్రాలు ఈ ఊళ్లో మాధవయ్యగారని గొప్ప శ్రీమంతు డొకాయన ఉన్నాడు ఆయనకు సాధువులు, సన్యాసులంటే చెప్పరానంత గౌరవం ఆయనగారి యిల్లెక్కడో చెబుతాను మారు మాటాడకుండా వెళ్లి నువ్వాయింటి వసారాలో తిష్ఠ వేసేయాలి చీకటిపడేలోగా ఆయన నిన్ను పలకరిస్తాడు పలకరించిన వెంటనే వీలైనంత స్పష్టంగా 'తిరుచామూరు కోనేటిమెట్లు' అంటూ మొదటి మంత్రాన్ని ఉచ్చరించాలి "ఏమిటేమిటి ?" అంటూ ఆయన విస్తుపోతాడు "మరచిపోయావా నాయనా !" అంటు అప్పుడు రెండో మంత్రాన్ని ఒప్పజెప్పాలి ఇక, నోట మాటరాక చేష లుడిగి ఆయన విగ్రహంలా నిల్చుండిపోతాడు అప్పుడు మూడో మంత్రాన్ని అందుకోవాలి 'నీకోసమే వచ్చాను నాయనా !' అన్నదే మూడోమంత్రం ఈ చివరి మంత్రాన్ని మాత్రం రోజు కొకటి రెండుసార్లు తప్పనిసరిగా జపిస్తూ రావాలి "

అనుమానంతో నావైపు ఎగాదిగా చూడసాగాడు సన్యాసి

"ఊరికే ఉబుసుపోకకోసం చేస్తున్నపని ప్రమాదమేమీ ఉండదు పైగా ఎంతో కొంత ప్రతిఫలం కూడా ముడుతుంది అందుకు నాదీ పూచీ" అంటూ నమ్మకం చెప్పాను

ఏమైనా కానిమ్మని సాహసకృత్యానికి పూనుకుంటున్నవాడిలా ముగ్గులోకి దిగడానికి ఉద్యుక్తుడయ్యాడు సన్యాసి

ఎందుకోగానీ నాకు అమందానందం కలిగింది. ఎందుకో అని వితర్కించుకున్నాను — మాధవయ్యమామ కథ ఏనాడో ఆగిపోయింది అదింక ముందుకుసాగి ఓ ముగింపుకు చేరుకునే అవకాశాలు లేనేలేవని అనుకున్నాను కానీ కాకతాళీ

యంగా ఈనాడా కథకు కాళ్ళొచ్చేశాయి ఇదింక ఎలా నడుస్తుందో చూడాలి

* * *

మరునాడు తెల్లవారేసరికి మా ఊళ్ళో ఒకటే కోలాహలం—మాధవయ్యగారింటికి ఎవరో మహనీయుడు విచ్చేశాడు ఆయన అగత అనాగతాలను కళ్ళుమూసుకుని చెప్పెయ్యగలడు ఆయన మంత్రించిన విబూదిని ప్రసాదిస్తే తీరని వ్యాధులన్నీ నయమైపోతాయి ఇంకా రకరకాల ఛిలవలతో పలవలతో ఆయన ప్రభావాన్నిగురించి ప్రచారం కొనసాగుతోంది

నామట్టుకు నేను మాత్రం యిప్పుడిప్పుడే మాధవయ్య మామగారింటికి వెళ్ళదలచుకోలేదు కానీ అక్కడి వర్తమానాలు మాత్రం నా చెవిదాకా వస్తూనే ఉన్నాయి మాధవయ్యమామ స్వాములవారికి మేడపైన విడిది ఏర్పాటు చేశాడట స్నానపాన భోజన వగైరాలన్నీ ఆయన కక్కడే జరిగిపోతున్నాయట స్వాములవారి వాగమృతాన్ని గ్రోలడానికి, ఆయన అనుగ్రహానికి నోచుకుని భవబాధలనుంచి విముక్తి పొందడానికి వెళ్తున్న జనంతో ఆ యిల్లు కిటకిట లాడిపోతోందట!

స్వాములవారి ఆగమనానికి మరింత ప్రాధాన్యం లభించడానికి వాతావరణపరిస్థితి గూడా అనుకూలించిందనే చెప్పాలి! ఆయన రాబోతున్నాడనగా పట్టుకున్న వాన ముసురా నాలుగు రోజులదాకా అలాగే ముసురుకుని ఉండిపోయింది ఎడతెరపి లేకుండా పడుతున్న వానజల్లులవల్ల ఎవరి పనులు వాళ్ళు చేసుకోడానికి వీల్లేకపోవడంతో ఆబాలగోపాలానికీ స్వాములవారినిగురించిన చర్చ తప్పితే మరొక ధ్యాస లేకపోయింది అవి నేను నిరుద్యోగంతో కాలహరణం చేస్తున్న రోజులు. మూడేళ్ళగా యింటిదగ్గర కూర్చుని ప్రతిసంక్రాంతికీ గోడలకు వెల్లవేసినట్టుగా ఏడాదికొకసారి నామధేయాన్ని 'రెన్యూ' చేయించుకుంటూ ఎంప్లాయిమెంటువారికి కాస్త కూస్త పని కల్పిస్తున్న నాకు ఒకనాటి శుభోదయాన బీటలువారిన నేలపైన తొలి ముంగారు వానలు కురిసినట్టుగా, ఉత్తరువు చేతి కొచ్చేసింది భోజనానికి రావచ్చునని ఎలుగెత్తి పిలిచి దభీమని తలుపు వేసుకున్న అన్నదాతకు, ఆ ఉత్తరువు జారీచేసిన అధికారులకు దగ్గరి చుట్టరికం ఉందేమో నాకు తెలియదు కాగితం చేతికందిన తరువాత కొన్ని గడియల వ్యవధిలో బయల్దేరితేగానీ నేను యింటర్వ్యూకు హాజరుకాలేను అదృష్టం బాగుండి యింటర్వ్యూలో ఎన్నిక చేయబడితే వెంటనే ఉద్యోగంలో చేరిపోవలసి ఉంటుంది

ఈ రోజుల్లో వలచిన వనిత దొరకడంకన్నా కోరిన ఉద్యోగం దొరకడం కష్టం ఎలాగైతేనేం కోరిన కొండలో వాన కురిసింది ఉద్యోగంలో చేరిపోయాను

తరువాత నెల రోజులకుగానీ మా వూరికి తిరిగి రావడం కుదిరింది కాదు రాగానే మాధవయ్య మామగారింటికి బయల్దేరాను

సందె చీకట్లు ముసురుకుంటున్న మునిమాపువేళ నేరుగా యింటిలోపలికి వెళ్ళిపోబోతూ వసారాలో ఏదో ఆకారం మెదిలినట్టుగా తోచి అటువైపు తిరిగి చూచాను తుపానులో తడిసి ముద్దయిపోయి చేనిగట్టుపైన గడగడా వడకిపోతూ కూర్చున్న గరుడపక్షిలా ఒంటి నిండుకూ దుప్పటి కప్పుకుని లోతుకుపోయిన కళ్ళతో బిక్కుబిక్కుమని చూస్తున్న మానవు డెవరో కాదు—మా మాధవయ్యమామ !

"అదేమిటి మామయ్యా ! ఇలాగైపోయావేమిటి ?" అంటూ పరామర్శించాను

"ఎప్పుడొచ్చావురా రామం ! ఎందుకోగానీ ఇలాగైపోయాను మరి !" నీరసంగా బదులుచెప్పాడు మాధవయ్యమామ

తులసమ్మత్త నన్ను దూరంగా తీసుకెళ్ళింది—"ఇదేం విపరీతం నాయనా ! సమయానికి నువ్వు గూడా ఊళ్ళో లేకుండాపోయావు ఇతగా డెవరో గానీ పులిమీద పుట్రలా దాపురించాడు మీ మామయ్య కంటికి కనిపిస్తే చాలు, నీకోసమే వచ్చానంటాడు అదేం కర్మమో మరి, పెద్దపులిలాంటి మనిషి అతగాడి దగ్గరియన పిల్లిలా మారిపోతారు నిద్రాహారాలు మానేసి నెలనాళ్ళయింది చూచావుగా, మనిషి చిక్కి సగమైపోయారు నాకైతే దిక్కుతోచడంలేదు "

మెల్లగా మేడపైకి వెళ్ళాను విశాలమైన హాల్లో చిన్న దీపం వెలుగుతోంది అగరొత్తుల పరిమళం హాలంతటా సుళ్ళు తిరుగుతోంది బల్లపైన పళ్ళెం నిండుకూ పళ్ళు, వెండిపాత్ర నిండుకూ పాలు పట్టెమంచంపైన్నో తెల్లటి దూదిపరుపు. తలగడ కానుకుని సుఖాసీనుడై ఉన్నాడు సన్యాసి ఆనందపారవశ్యంవల్ల కాబోలు, అతనివి అరమోడ్పు కన్నులు పొడుగాటి గడ్డం గాలికి మెల్లగా కదులుతోంది

ఎదుటకు వెళ్ళి నిల్చోగానే ఆయన యోగనిద్ర చెడిపోయింది

"జ్ఞాపకమున్నానా స్వామీ !" అన్నాను

కట్టను త్రెంచుకున్న ప్రవాహంలా నన్ను పోల్చుకోగానే ఆయన హావభావాలు గూడా హద్దులు దాటిపోయాయి "నువ్వా నాయనా ! ఎన్నాళ్ళ కెన్నాళ్ళకు ?" అంటూ ఆయన నన్ను దగ్గరికి తీసుకుని ఆలింగనం చేసుకోబోయాడు "నీమేలు మరచిపోను బాబూ !" అంటూ చేతులు జోడించి అంజలి ఘటించబోయాడు అలాంటి చేయరాని పనులేవీ చేయవద్దని ఆయన్ను బ్రతిమాలుకోవలసి వచ్చింది

"ఎంద రెందరో యిక్కడికి వచ్చారు గానీ నువ్వు మాత్రం కనిపించావుగావు ఎవరినైనా అడుగుదామనుకుంటే నీ పేరైనా తెలిసిందిగాదు "

ఆయన్ను వారించి అసలు విషయంలోకి వచ్చేశాను

"గడచిన గాథను త్రవ్వుకోకండి స్వామీ ! జరగవలసిం దేమిటో ఆలోచించండి ఏ వ్యవహారంలోనైనా సరే పట్టువిడుపులు రెండూ ఉండాలి తెగేదాకా లాగడం మంచిదిగాదు మొదటికే మోసం రావచ్చు ఇప్పటికే శ్రుతిమించి రాగాన పడింది వీలైనంత త్వరగా మనం రంగంనుంచీ నిష్క్రమించడం మంచిది "

"బాబ్బాబూ ! అంతమాటనొద్దు ఏదో వచ్చుని పట్టు దొరికింది నిర్విచారంగా కాలం గడచిపోతోంది" అంటూ గింజుకున్నాడు సన్యాసి

అప్పుడు నేను హితవును, వేదాంతాన్ని సమపాళ్ళతో కలిపి నావోపినంతలో ఉపదేశానికి పూనుకోవలసి వచ్చింది

"చూడండి స్వామీ ! దేశమంతా మీది మానవులందరూ మీవారు మీ సాన్నిధ్యమూ, మీ సాహచర్యమూ ఒక ప్రదేశానికి, ఎవరోకొందరు మానవులకు పరిమితం కారాదు ఒకానొక ప్రదేశంపట్ల మమకారం, ఒకానొక మానవుడి పట్ల అభిమానం, ఒకానొక సుఖం పట్ల లోలుపత్వం—యివన్నీ బంధహేతువులు మాటవరుసకు చెబుతున్నానుగానీ ఈ విషయాలు మీకు తెలియనివి గావు నోరు విడిచి వీళ్ళ వెళ్ళిపొమ్మని చెప్పలేదుగదా అని తామసించడం గూడా భావ్యంకాదు ఉదాసీనమే వీడుకోలని పెద్దలు చెప్పనే చెప్పారు అయినా ఈ మాయాజగత్తులో సుఖానికీ, సంతృప్తికీ అవధు లెక్కడ ? ఏనాటికేది అనుగ్రహింపబడితే దానితోనే సుఖానికీ, సంతృప్తికీ గిరిగీసుకోవడం మీబోటి విరాగుల స్వభావం "

శ్రద్ధగా ఆలకించాడు బైరాగి "నిజమే నాయనా ! నువ్వు చెప్పినట్టే చేస్తాను ఈవూళ్ళో నాకు తెల్లవారదు మరెక్కడో తెల్లవారుతుంది" అంటూ నాకు అభయమిచ్చాడు

తెల్లవారింది పట్టెమంచంపైన్నే కాదు సరిగదా, ఊరి పొలిమేరల్లోపల సన్యాసిజాడ లేదు

మాధవయ్యమామ క్రమక్రమంగా కోలుకోసాగాడు ★

ఒక హోటలునుండి ఒక మనిషి టాక్సీ కంపెనీకి ఫోను చేసి "ఉదయం 4 గంటలకు పంపమన్న టాక్సీ ఇంతవరకు రాలేదు. పంజాబు మెయిలుకు టైమయి రెండు గంటలు దాటింది" అన్నాడు.

ఫోను తీసిన అసిస్టెంటు మేనేజరు క్షమార్పణ కోరుతూ, ఒదార్పుగా ఇలా అన్నాడు: "ఫరవా లేదులెండి ఆ మెయిలు రోజూ లేటే "

రోజూసంగతేమోకాని, ఈరోజు మాత్రం డ్రయివర్ని నేనేకాబట్టి తప్పకుండా లేటే" అన్నాడు విసుగ్గా ఆ ఫోనుచేసిన వ్యక్తి

యం వి. రామకృష్ణరావు (చీరాల)

ఆదర్శాలు-ఆంతర్యాలు

(29వ పేజీ తరువాయి)

నట్టున్న మచ్చ, పెదిమలు సిగరెట్లు, చుట్టలతో నల్లబడి వికారంగా ఉండటం అన్నీ తలచుకుంటే ఎంత వెగటుగా డోకు వచ్చేట్టుగా బాధపడింది అలివేణి "ఈ నాలుగేళ్ళనుంచి ఇటువంటి మోటు సరసమా తాను సుఖమనుకుంటూ వచ్చింది ? తన సౌందర్యమంతా ఈ ఘటోత్కచుడి చేతుల్లోనా నలిగిపోతున్నది ?" అని ప్రశ్నించుకుంది అలివేణి ఆమె మనస్సు విలవిలా కొట్టుకుంది ఆయనకు తన శరీరాన్ని అప్పగించానే అనుకునేప్పటికి అలివేణికి ఒళ్ళంతా జెర్రులు పాకినట్లనిపించింది "ఛీ ఛీ ఏం బ్రతుకునాది" అని తనను తనే అసహ్యించుకుంది తనతల్లి, అన్న ఇటువంటివాడిపాలబడేసినందుకు వాళ్ళను తిట్టింది తన నిస్సహాయస్థితికి కళ్ళల్లో నీళ్ళుపెట్టుకుంది

ఆ కన్నీళ్ళలో రాజారావు సుందర రూపం చిరునవ్వుతో కనిపించింది

"ఆయన చదువు చెప్పేది, లేనిదీ చప్పరలనుకుంటే ఎప్పటినుంచి వచ్చేది కబురు చేస్తానన్నారే నాలుగు రోజులు అయింది—ఏ కబురూ లేదే ఇక రాడేమో ? ఎట్లా ?" అని ప్రశ్నించుకుంది అలివేణి

"అతను రావాలి అతన్ని తను చూడాలి అతణ్ని హృదయానికి హత్తుకోవాలి" అందమైన అతని ఫాలాన్ని ముద్దుపెట్టుకోవాలి అని అలివేణి మనస్సు ఉద్రూత లూగించింది

"కాని ఎట్లా? . . లక్ష్మితో కబురు చేస్తే . . వస్తాడా? రాకపోతే పోని తనే లక్ష్మిని తీసుకొని ఆయన ఇంటికి వెడితే " ఆలోచనలమీద ఆలోచనలు ప్రశ్నలమీద ప్రశ్నలు అలివేణిలో రేగాయి

"చలమయ్యగారికు తెలిస్తే .ఆయమ్మ బుట్టలో వేయడానికి 'చదువు' నెపం పెడతానని మొదటనే చెప్పిందిగా " తనే ప్రశ్నించుకొని సమాధానం చెప్పుకుంది ఇంతలో "వేణీ వేణీ" అంటూ చలమయ్య అక్కడకు రావడంతో, ఆ గొంతు ఎన్నాళ్ళనుంచో వింటున్నా అలివేణి ఉలిక్కిపడింది

"నేను అర్జంటుగా పట్నంపోవాలి వేణీ ! మొన్న నా ఉపన్యాసం జరిగిందికదూ, దాన్ని పత్రికల్లో ఫోటోతోసహా వేయించాలి" గుక్క తిప్పుకోకుండా అన్నాడు చలమయ్య

"దీనికోసం మీరు పట్నం పోవడం ఎందుకు ? పోస్టులో పంపవచ్చుగా" అంది అలివేణి

"ఉహూ అదేం లాభం లేదులే స్వయంగా వెళ్ళాలి వేరే పని కూడా ఉంది రేపు పొద్దుట పదిగంటలకల్లా వచ్చేస్తాగా"

"మీరు లేకపోతే నాకేంతోచదు" ఎప్పటిలాగానే మామూలుగా అనేసింది అలివేణి తరువాత "అట్లా ఎందుకన్నాను" అని ప్రశ్నించుకుంది ఎప్పుడైనా చలమయ్య హఠాత్తుగా పట్నం పోయి మరునాటికి రావడం, ఆయన లేనప్పుడు అలివేణి తనకేమీ తోచదనడం పరిపాటి.

"ఈ ఒక్కరాత్రేగా . తెల్లారి పది గంటలకల్లా వచ్చేస్తాను లక్ష్మితోడు ఉండనే ఉండె ఏం భయం ?" అన్నాడు

ఇంతలో బైట కారు హారన్ మోగింది

"వస్తాను వేణీ హైదరాబాదునుంచి వచ్చేటప్పుడు నీకేమైనా తెస్తాలే" అంటూ చలమయ్య చంద్రిగాడిని కేకవేసి బెడ్డింగు పట్టించుకొని వెళ్ళిపోయాడు

ఇంకెవరెవరు వెడుతున్నారోనని అలివేణి బాల్కనీలోకి వెళ్ళింది చూడటానికి

చలమయ్యతోపాటు రంగపాండు జీపులో ఎక్కుతూ కనిపించాడు ఆ మరుక్షణంలోనే జీపు కదిలిపోయింది—దుమ్ము రేపుకుంటూ అలివేణి జీపు పోయినవంకే చూస్తూ నిలబడిపోయింది బాల్కనీలో జీపు రేపిన దుమ్ము తేలిపోయింది అలివేణి లోపలకు వద్దామనుకుంటుండగా, దూరంగా రాజారావు ఎవరితోనో మాట్లాడుతూ వస్తూ కనిపించేప్పటికి అటే చూస్తూ నిలబడింది

ఉన్నట్టుండి ఆకాశంలో మబ్బులు అలుముకున్నాయి వర్షం వచ్చే సూచనగా గాలి చల్లగా వీచింది

రాజారావుతో మాట్లాడుతూ వస్తున్న వ్యక్తి ఎనిమిది గజాల దూరంలో విడిపోయాడు రాజారావు ఒకసారి ఆకాశంలోకిచూసి చకచక నడుస్తున్నాడు వర్షం వచ్చేలోగా ఇంటికి చేరుకోవాలని. ఆ తొందరలో పైన బాల్కనీలోంచి అంతవరకూ చూస్తూ నిలబడిన అలివేణిని అతను చూడనే లేదు తలవంచుకొని వడి వడిగా నడుస్తున్నాడు ఆక్షణంలో తను అలివేణి ఇంటిమీదుగా వెడుతున్నానన్న సంగతి కూడా అతను ఆలోచించినట్లు లేదు

ఆకాశంలో మబ్బులు దట్టంగా ఆవరించాయి. మేఘాలు గర్జించాయి

"లక్ష్మీ లక్ష్మీ " అని గట్టిగా అరచింది అలివేణి

అప్పుడే ఆమె ఇల్లు దాటుతున్న రాజారావుకు ఆ స్వరం ఎక్కడో వినినట్లు అనిపించి తలెత్తి చూశాడు ఆ క్షణంలోనే జోరుగా వాన ప్రారంభమైంది

"వర్షం పెద్దదయింది త్వరగా లోపలకురండి తడిసిపోతారు" అంది అలివేణి

రాజారావు ఒక్కసారి వీధివంక చూశాడు. నిర్మానుష్యంగా ఉంది ఒక్కక్షణం అతనికేమీ తోచలేదు ఆలోచించకుండా రాజారావు చకచకా అలివేణి ఇంట్లోకి వచ్చాడు

"లక్ష్మీ లక్ష్మీ ఇప్పుడేవస్తా— కూర్చోండి" అంటూ అలివేణి లోపలకు వెళ్ళింది.

యాదృచ్ఛికంగా రాజారావు కనిపించినందుకు, అనుకోకుండా వర్షంవచ్చి అతణ్ణి లోపలకు తీసుకు వచ్చినందుకు అలివేణి హృదయం ఉప్పొంగిపోయింది... ఆ ఆనందంలో లక్ష్మిని కౌగిలించుకుంది

"ఇదేంటమ్మా—నన్ను కౌగలించుకుంటావు. ఏం దొరవారిననుకున్నావా ?" అంది లక్ష్మి

"ఛ ఇంత సంతోష సమయంలో ఆయనపేరా ఎత్తుతావు" అని లక్ష్మిని కసిరింది.

"ఏమిటమ్మా ఆ సంతోషం ?"

"రాజారావుగారు వచ్చేరే అందులోనూ ఈ రాత్రి మీ దొరవారు హైదరాబాదు వెళ్ళారు

"నిజమేగానమ్మా దొరవారు నిన్నెంతో నమ్మారు ఆరోజునుంచి ఆ కుర్రాయన మీద నీకు మనసుందని నాకు తెలుసు కాని ఈ సంగతి దొరవారికి తెలిస్తే ఇంకేమైనా ఉందా ముందు నాతల తీసేస్తారు" అంది లక్ష్మి

"ఎట్లా తెలుస్తుంది చెప్తే నీవే చెప్పాలి నీవు నా లక్ష్మివికదూ నీ వెంతో మంచి దానివి ఎప్పుడైనా నే నిట్లా చేశానా ? తల్లిలా నన్ను చూసుకుంటున్నావు నా మనస్సు నీకు తెలియదూ ?" అంటూ అలివేణి లక్ష్మిని ఉబ్బేసింది లక్ష్మి ఇంకేమీ మాట్లాడ లేకపోయింది

"మా లక్ష్మి చాలా మంచిది తొంద రగా కాఫీ పెట్టు ఈలోగా నే నాయనకు ఫలహారం పెడతా" అంటూ అలివేణి ఒక వెండి పళ్లెంతో రాజారావు దగ్గరకు వచ్చింది

బయట వర్షం కుండపోతగా పడుతున్నది మధ్య మధ్య ఉరుములు, మెరుపులు

"ఇక్కడకు రాకపోతే తడిసి ముద్దయిపోయే వాణ్ణి" అనుకున్నాడు రాజారావు

"ఫలహారం తీసుకోండి" కిన్నెర మీటుతున్న ట్టుంది స్వరం

రాజారావు ఆమె ముఖంలోకి చూశాడు ఆమె పెదవులపై ఎర్రదనాన్ని చిరునవ్వులోని తెల్ల దనాన్నీ కలియబోసి ఆలోచించాడు వద్దన్నా ఆమె వూరుకోదని తెలిసి రాజారావు ఫలహారానికి ఉపక్రమించాడు

అతనివంక చూస్తూ ఎదురుగా కూర్చుంది అలివేణి

అతణ్ణి చూడంగానే ఏమేమిటేమిటో మాట్లాడు దామనుకుంది కాని ఇప్పుడు ఒక్కమాటా రావడం లేదు

గదిలో చీకట్లు అలుముకుంటున్నాయి అలి వేణికి 'స్విచ్' వెయ్యాలనికూడా తోచలేదు— అతణ్ణి చూస్తూ కూర్చోవడంలో

రాజారావు ఫలహారం చేస్తూ మధ్య మధ్య ఆమె ముఖం లోకి చూస్తూ మళ్ళీ అంతలోనే తల వంచుకుంటున్నాడు

ఇంతలో లక్ష్మి కాఫీ కప్పులతోవచ్చి వాళ్ళ మౌనాన్ని భంగం చేస్తూ, "అదేమిటమ్మా—లైటు వెయ్యకుండా కూర్చున్నావు" అంటూ స్విచ్‌వేసి వాళ్ళిద్దరిమధ్యా ఉన్న బల్లమీద కప్పులుపెట్టి వెళ్ళిపోయింది

వేడి వేడిగా కాఫీ గొంతులో పడేప్పటికి అలి వేణి నోటినుంచి మాటలు వెలువడినాయి

"కబురు చేస్తామన్నారు ఎవరినీ పంప లేదే " మందహాసం చేస్తూ అంది అలి వేణి

"ఏమని కబురు చేయాలో నాకు తోచలేదు"

"అంటే "

"అదే ఆలోచిస్తున్నా"

అలివేణి నవ్వింది "దానికి ఇన్నాళ్ళ ఆలో చించాలా ?" అంది

"నీకు చదువు చెప్పడం తేలికైన విషయం కాదు

"నీకంటే చిన్నదాన్ని . . . . . విజ్ఞానంలేని దాన్ని . . నన్ను మీరు—మీరు అని పిలవ వద్దు" అంది అలివేణి

"గౌరవంఇచ్చి పుచ్చుకోమన్నారు పెద్దలు నాకులేని ఒక గొప్పతనం మీలోఉంది దానిని గౌరవించక తప్పదు"

"నాకు తెలియని గొప్పతనం నాలో ఏముందో"

"సంగీతం మీ సొమ్ము"

"అదుగో—మళ్ళీ నన్ను మీరు అంటున్నారు మీకు సంగీతంఅంటే చాలా ఇష్టంలాగా ఉందే ? ఒక్కపాట వీణమీద పాడనా" అంది కుతుకంతో

"ఇది ఫలాని రాగం, తాళం అని కాస్త తెలుసు పాడాలని ఎంతో సరదా కాని పాడలేను ఒంటరిగా ఉన్నప్పుడు నాలో నేనే పాడుకుంటాను" అన్నాడు రాజారావు

అలివేణి వీణ తీసుకొని దివాసీమీద కూర్చుంది

"రాధా సమేతా కృష్ణా !" అన్న పాట వీణతో గొంతు కలిపి పాడుతున్నది ఆమె పొందుతున్న సంతోషంలో పాట మరింత రక్తిగాఉంది రాజా రావు ఆమె పాటలో కరిగి పోతున్నాడు

బయట వర్షం ఉద్ధృతంగా ఉంది ఆకాశం ఫెళఫెళ లాడింది ఎక్కడో పిడుగు పడినట్టు పెద్ద శబ్దం

బయట జరుగుతున్న ప్రకృతి అట్టహాసం ఆనందంలో తేలిపోతున్న రాజారావుకుగాని, అలి వేణికిగాని తెలియటంలేదు

అలివేణి జయదేవుని గీతం ప్రారంభించింది



సంగీతంలో తనకున్న ప్రజ్ఞనంతా చూపిస్తున్నది

అంతవరకు ఎప్పుడూ ఇంత తన్మయత్వంగా అలివేణి పాడటం వినని లక్ష్మి కూడా గుమ్మంలో నిలబడి ఆశ్చర్యంగా వింటున్నది

గాంధర్వగానం వింటున్నట్టుంది రాజారావుకు తెలియకుండానే ఆమె పాటకు తల వూపుతూ తాళం వేశాడు తరువాత అతనికి చేతులాడలేదు ఆమె పాటలో, వీణానాదంలో తాదాత్మ్యం పొంది నట్టు కళ్ళు మూసికొని సోఫాలో చేరగిలబడి కూర్చున్నాడు

అట్లా అరగంట గడచింది

అలివేణి పాట ఆపి రాజారావు వంక చూసింది అతను కళ్ళు మూసికొని సోఫాలో వాలి ఉన్నాడు ఆమె వీణ ప్రక్కకుపెట్టి అతణ్ణి సమీపించింది అతనిముఖం ఆనందంతో, తృప్తితో మెరుస్తు న్నది ఆమె హృదయం ఏదో అవ్యక్తానందం పొందింది మనస్సులో ఏదో కాంక్ష మెరి సింది అలి వేణి అతనిమీదకువంగి ఫాలభాగాన్ని పర వశమై ముద్దు పెట్టుకుంది ఆ ముద్దుతో వెచ్చగా సోకిన వూర్పులతో రాజారావు కళ్ళు తెరి చాడు ఆ చూపుల్లో నిరసనలేదు వివశంగా అతను ఆమె వంక చూస్తున్నాడు అంతలోనే అతనిలో చైతన్యం కలిగింది తాను ఎటువంటి స్థితిలో ఉన్నాడో తెలుసుకున్నాడు

"తనింత నిగ్రహం లేనివాడా ?" అని ప్రశ్నించు కున్నాడు ఆమెను నెట్టివేసి లేచి నిలుచున్నాడు.

అలివేణి ఆశ్చర్యపడిపోయింది పారవశ్యంతో మునిగితేలుతూ అతనికి దగ్గరగా రాబోయింది.

"ఆగు !" గట్టిగా అరిచాడు రాజారావు

హడలిపోయింది అలివేణి

అతని ముఖంలోకి నిర్మలంగా చూస్తూ నిలబడిపోయింది

"నిన్నేమీ నిందించలేను అలివేణీ ! . నాలాగే నీవూ ఉద్రిక్తత పొందావు అది మన మనో దౌర్బల్యం" ఎంతో శాంతంగా అన్నాడా మాటలు

అలివేణి అతణ్ణి సమీపించింది అతని ముందు వాలి, చేతులను ముద్దాడి "నాకీ అదృష్టం చాలు" అంటూ లేచింది ఆమె చర్యకు, మాటలకు ఆశ్చర్యం పొందాడు రాజారావు

"నిన్నెప్పుడూ గౌరవిస్తాను అలివేణీ ! . నీలో ఇంత ప్రేమ ఉందనుకోలేదు ఈ అను భూతి నే నెప్పుడూ మరిచిపోలేను ఇంక నేను వెడతాను" అన్నాడు రాజారావు

"బయట వర్షం జోరుగా పడుతున్నది . . . ఎలా వెడతారు"

"మరేం ఫరవాలేదు"

"ఈ రాత్రికి ఉండి పొండి మీకేం భయంలేదు "

"వద్దు , అలివేణి . నాకోసం పోలయ్య వూరంతా వెదుకుతాడు ఇక నీకు చదువు చెప్పడానికి నాకు అభ్యంతరంలేదు"

"ఇదివరకున్న అభ్యంతరం ఏమిటో ?" నవ్వుతూ అంది అలివేణి

ఆ నవ్వు సాధారణంగా, స్వతస్సిద్ధంగా అనిపిం చింది రాజారావుకు

"ఇంతవరకు నిన్ను చూస్తే ఏదో బెరుకు మనోవికారం కలిగేది ఇది ఇప్పుడు జయించబడింది ఇప్పుడు నిన్ను చూస్తుంటే ఏదో ఆప్యాయత, వాత్సల్యంతప్ప మరే భావమూ కలగడంలేదు అందుకే నీవు అని అన గలుగు తున్నాను మరి ఎప్పటినుంచి చదువు ప్రారంభిస్తావు ?" అన్నాడు రాజారావు

"మొదట్లో మీతో పరిచయం కలిగించు కుంది నిజంగా చదువుకోవాలన్న ఉద్దేశంతోకాదు అదంతా చలమయ్యగారి పన్నాగం కాని ఇప్పుడు నిజంగానే మీ శిష్యురాలిని కావాలని ఉంది కాని ఇప్పుడది సాధ్యంకాదు" అంది అలివేణి

బయట వర్షం తగ్గుముఖం పట్టింది కాస్త జల్లుపడుతున్నది

వర్షం తగ్గినట్టుంది ఇంక వెడతాను" అన్నాడు రాజారావు

అలివేణి నమస్కరించి "మీలో కృష్ణుణ్ణి చూడగలిగాను" అంది

రాజారావు క్షణం ఆశ్చర్యపడ్డాడు వాత్స ల్యంగా లేవనెత్తి, స్నేహపూర్వకంగా తల నిమిరి "వస్తాను అలివేణీ" అంటూ బయలుదేరాడు

అలివేణి అతడిని వీధి గుమ్మందాకా సాగనంపింది

రాజారావు మెట్లు దిగుతుంటే "చలమయ్య దొర మిమ్మల్ని సాధించాలని చూస్తున్నాడు జాగ్రత్తగా మసులుకోండి" అంది

"మరేం ఫరవాలేదు" అన్నాడు రాజారావు

"ఎప్పుడైనా ఈ దీనురాలికి మీ దర్శనం కలి గిస్తుండండి" ఏదో బాధ అలివేణి గొంతుకలో ధ్వనించింది. (సశేషం

బియోవుల్ఫ్

(26-వ పేజీ తరువాయి)

పరిపాలించాను. నా రాజ్యంలోని పిరికుల కాలి గోరుకు కూడా బాధ కలక్కుండా పరిపాలించాను. ఈ ప్రపంచంలో నాకు శత్రువే లేడని గర్వించాను కాని ఇప్పుడేమైంది? గ్రిండల్‌కు నాతో అకారణవైరం ఏర్పడింది ఎంతోమందిని పోగొట్టుకున్నాను ఎంతో బాధపడ్డాను వీడి అక్రమాలను అరికట్టాలని ఎంతో ప్రయత్నించాను భగవంతుని దయవల్ల ఈనాటికైనా పద్నాలుగేళ్ళపాటు రగిలిన పగ సెగలు చల్లారిపోయాయి ఈ వైరానికి ఒక అంతమంటూ ఏర్పడింది నాకదే పదివేలు శుభంగా వెళ్ళిరా!'' అన్నాడు మహారాజా హ్రోత్గార్

బియోవుల్ఫ్ ఆ సాయంత్రమే తమ దేశంవెళ్ళిపోవటానికి సిద్ధమయ్యాడు అతనిగీట్ మిత్రులు అన్నీ సిద్ధం చేశారు

మహారాజా హ్రోత్గార్ బియోవుల్ఫ్‌కు వీడ్కోలు ఇచ్చే సమయంలో మళ్ళీ ఎన్నో విలువగల వజ్రాలు, రత్నాలు కానుకగా ఇచ్చాడు హైగ్లిక్ మహారాజుకు కూడా ఎన్నో విలువగల కానుకలు పంపాడు తమకు బియోవుల్ఫ్‌పట్ల కల్గిన ఆదరాభిమానాలను మహారాజు దాచివుంచుకోలేక మాటిమాటికి ఆలింగనం ద్వారా, కన్నీటి కడలిద్వారా వ్యక్తం చేశారు.

బియోవుల్ఫ్ అతని మిత్రులు సముద్రం ఒడ్డు చేరారు వెనక కన్పించినసతీరం కావలా అధికారి ఎంతో సహృద్భావంతో గౌరవించాడు గీట్‌వీరులు తాము ఎక్కివచ్చిన ఓడలో స్వదేశానికి ప్రయాణమయ్యారు. పడవ తెరచాపలెత్తి వదలివేశారు స్వదేశానికి వెళ్తున్న వీరులకు వీడ్కోలిస్తున్నట్లు తనరాగారుణ కిరణాలను ప్రసరింపజేస్తూ భాస్కరుడు పడమట కొండకు పరువులెత్తాడు స్నేహితుల ఎడబాటును ఓర్వలేక తలవంచుకు వెనుతిరిగి పోతున్న స్నేహితుల్లాగా డేనిష్ రాజ్యపు కొండలు క్రమక్రమంగా సాగరపు చూపుబాటులో లీనమయ్యాయి ఈ ప్రకృతిని చూస్తూ నిట్టూర్చాడు బియోవుల్ఫ్

* * *

నాటి మధ్యాహ్నానికి గీట్ రాజ్యతీరాన్ని చేరుకుంది ముందు ఎండలో మెరుస్తూ దూరంగా భవనాలు కన్పించాయి. అవే బియోవుల్ఫ్ మామ హైగ్లిక్ మహారాజా నివాసగృహం, దర్బారు భవనమూనూ

బియోవుల్ఫ్ డేనిష్‌రాజ్యంనుంచి తిరిగి వచ్చాడని, రాజభవనం దగ్గరకు వస్తున్నాడన్న వార్త హైగ్లిక్ మహారాజుకు తెలిసింది వెంటనే ఆయన బంధుమిత్రులతో దర్బారు భవనం చేరాడు బియోవుల్ఫ్ తన మిత్రులతోటి, హ్రోత్గార్ ఇచ్చిన బహుమతుల తోటి వచ్చి హైగ్లిక్‌కు నమస్కరించి నిల్చున్నాడు

మహారాజా తన బంధువు క్షేమంగా తిరిగి రావటంపట్ల కల్గిన ఆనందాన్ని వ్యక్తం చేశారు హ్రోత్గార్ మహారాజానుగూర్చి ఆయన కుటుంబాన్నిగూర్చి క్షేమసమాచారాలు అడిగాడు

బియోవుల్ఫ్, మహారాజా ప్రశ్నలకు సమాధానంచెప్పి తన ప్రయాణం ఎలా జరిగింది, డేనిష్ రాజా తనను ఎలా సత్కరించిందీ గ్రిండల్‌తోను, వాడి తల్లితోను తాను ఎలా పోరాడిందీ వివరంగా తెల్పాడు మహారాజా హైగ్లిక్ బియోవుల్ఫ్ విజయంపట్ల తమకు కలిగిన ఆనందాన్ని వెల్లడిస్తూ, బియోవుల్ఫ్‌కు వీరఖడ్గాన్ని భవనాన్ని ఏడువేల ఎకరాల భూమినీ బహుమతిగా ఇచ్చాడు.

కాలం క్రమంగా పారిపోయింది హైగ్లిక్‌కు స్వీడ్ వారితో పోరాటం సంభవించింది ఈ పోరులో హైగ్లిక్, ఆయనకుమారుడు గాయపడి మరణించారు బంధువుల్లో దగ్గరివాడు కావటంవల్ల, ప్రజాభిమానానికి పాత్రుడు కావటంవల్ల బియోవుల్ఫ్ గీట్‌లకు మహారాజయ్యాడు శత్రురాజులకు భయం కలిగిస్తూ బియోవుల్ఫ్ అర్ధశతాబ్దం పరిపాలించాడు కాని వృద్ధాప్యం వచ్చేటప్పటికి, బవసత్వాలు తగ్గిపోయేటప్పటికి విధి ప్రతికూలించింది

బియోవుల్ఫ్ రాజ్యంలో ఎవరో ధనాన్ని ఒక సమాధి సొరంగంలో భద్రపరిచారు దాన్ని ఒక భయంకరమృగం కావలా కాస్తుండేది తలనుంచి తోకదాకా రంపంమాదిరి పెచ్చులు వీపు భాగంలో ఉండేవి దీనికి ఆకాశంలో ఎగరటం, నిప్పులు కురిపించటంలాంటి అపూర్వ శక్తులు కొన్ని ఉండేవి ఈ మృగం పై సొరంగంలోని ధనానికి కాపలా కాస్తుండేది

బియోవుల్ఫ్ రాజ్యంలోని వ్యక్తి ఒకడు ఆ సొరంగంనుంచి ఒక బంగారుగిన్నె ఎత్తుకురావటంతో ఆ దేశ ప్రజలందరు ఈ భయంకర జంతువు ఆగ్రహానికి గురయ్యారు

ఆ గిన్నె దొంగిలించినవ్యక్తి ఈ తప్పు తెలిసి చెయ్యలేదు అతగా డొక బానిస యజమాని నుంచి పరారవుతున్న ఆ నిర్భాగ్యుడికి ఆశ్రయం కావాల్సి వచ్చింది సమాధి సొరంగద్వారం కనబడగానే వాడు పరుగున వచ్చి అందులో ప్రవేశించాడు రత్నాలుపొదిగిన బంగారు కప్పు కన్పించింది అక్కడికి దగ్గరగా నిద్రపోతున్న జంతువును చూచి భయంతో బయటికి పారిపోతూ పోతూ ఈ బంగారుగిన్నెను ఎత్తుకుపోయాడు గిన్నె తీసుకొనిపోయి యజమానికి యిచ్చి సంతోషపరిచాడు.

"భయంకరమృగం" నిద్రలేచి చూచింది. తాను రక్షిస్తున్నవాటిలో బంగారుగిన్నె మాయమైందని తెలుసుకొంది వాడు మళ్ళీ రాకపోతాడా అన్న ఆశతో ఆక్రోశంతో ఆ నిధిప్రాంతం వదిలి చుట్టుపట్ల చాటుగా తిరగసాగింది కాని ఆ ప్రదేశానికి తిరిగి ఎవ్వరూ రాలేదు తాను మూడువందలేళ్ళుగా అతి పదిలంగా రక్షిస్తున్న సంపదను తాను నిద్రిస్తున్న సమయంలో ఎవరో ఎత్తుకుపోవటం దాని కోపాన్ని రెట్టింపు చేసింది ఎలాగైనా ఆ వ్యక్తిమీద పగతీర్చుకోవాలనే కక్ష ఎక్కువైంది రాత్రిపూట బియోవుల్ఫ్ రాజ్యంలో దౌర్జన్యాలు ప్రారంభించింది

"భయంకరమృగం" రాత్రిపూట ఇళ్ళపై నిప్పులు కురిపిస్తుండేది ఆమంటలకు జనం భయపడి పారిపోతుంటే వాళ్ళను తినివేస్తుండేది ప్రజల్లో ఎక్కడ చూచినా ఆందోళన, భీతి ఎక్కువయ్యాయి తెల్లవారేసరికి ఈ జంతువు తిరిగి తన నివాసం చేరుకునేది ప్రజలు క్రమక్రమంగా ఆ ప్రదేశాల్లో తిరగటానికే భయపడసాగారు

ఇది ఇలా ఉండగా, ఒకనాడు బియోవుల్ఫ్ విందుభవనం ఇంకా కొన్ని విలువగల కట్టడాలు పూచికపుల్ల లేకుండా దగ్ధమయ్యాయి "భయంకరమృగం" కారణంగానే

భగవంతుడి ఆజ్ఞలను తా నతిక్రమించినందువల్ల ఈ సంఘటనలు జరుగుతున్నాయేమోననే అనుమానంతో బియోవుల్ఫ్ దైవప్రార్థనలు చేయించాడు ఉపయోగం లేకపోయింది ఎన్నికష్టాలొచ్చినా చలించని అతని రాతిగుండెను కుశంకలు, అధీరత, అనుమానం పీడించి నీరుచేశాయి

ఏవిధంగానైనా ఆ "భయంకరమృగం"ను తుదముట్టించాలని నిశ్చయించుకున్నాడు బియోవుల్ఫ్ చెక్కడాళ్ళకు బదులు ఇనపడాళ్ళను, కవచాలు, శిరస్త్రాణాలు తయారుచేయించాడు ఆ భయంకరమృగంతో పోరాడేందుకు సంసిద్ధంగానే ఉన్నాడు బియోవుల్ఫ్ గ్రిండల్‌ను అతని కుటుంబాన్ని సంహరించి నప్పటినుంచి ఎన్నో విధాలైన ఉపద్రవాలను ధైర్యంతో ఎదుర్కొని జయిస్తూనే వచ్చాడు

తన రాజ్యంలో ఈవిధంగా "భయంకరమృగం" చేస్తున్న ఆగడాలను చూచి వుడుకెత్తిపోయాడు బియోవుల్ఫ్ బానిస బంగారుగిన్నె దొంగిలించుకొని వచ్చాడనే వార్త ఆవాడా ఆవాడా ప్రాకి చిన్నగా రాచనగరు చేరింది బియోవుల్ఫ్ తన గూఢచారులద్వారా ఆ బంగారుగిన్నె ఎవరివద్ద ఉందో తెలుసుకున్నాడు భయంకరమృగం కోపానికి కారణం, దాని గుహనుంచి బంగారుగిన్నె పోవటమేనని నిశ్చయించుకున్నాడు ఆ గిన్నెను తీసుకువచ్చినవాడినికూడా పట్టుకొన్నారు అతని సహాయంతో బియోవుల్ఫ్ ఉక్కుపిడుగుల్లాంటి కొందరు సైనికులు వెంటరాగా "భయంకరమృగం" ఉండే సమాధి సొరంగం సమీపానికి చేరాడు

బియోవుల్ఫ్ అతని బృందం ఆ సమాధి దాపుకు చేరారు అంటే ఆ భయంకరమృగం ఉంది వారికి కొద్ది దూరంలోనే ఆ 'మృగం' యథా

చిటుకు-మా తాత చచ్చేటప్పుడు పదివేలు రూపాయలు వదిలేసి మరీ వెళ్లాడు. ఏమను కొన్నావ్?

లటుకు.-ఇదొక గొప్పట్రా! మా తాత ప్రపంచాన్నే వదిలేసి వెళ్ళాడు తెలుసా?

మండా జగన్నాథరావు (రాయగడ)

ప్రాకారంగానే సమాధిసొరంగంలో ఉన్న ధనరాసులకు కాపలా కాస్తోంది

బియోవుల్ఫ్ తన అనుచరులను దగ్గర ఉన్న కొండ సమీపానికి తీసుకువెళ్లాడు వారితో ఇలా అన్నాడు :

“నేను నా చిన్నతనంలో ఎన్నో యుద్ధాలు చేశాను ఎన్నో విజయాలు సంపాదించాను చివరకు మా మామ హైగ్లిక్, ఆయన కుమారుడు వీరిరువురి మరణంపట్లకూడా నేను ప్రతీకారం సాధించగల్గాను ఈరోజున ఆ పరిస్థితి వేరు నాకు వృద్ధాప్యం వచ్చింది అయినా నేను భయపడటంలేదు ఆ ‘భయంకరమృగం’ సొరంగం వదిలి రావటం జరిగితే దానితో తలపడి పోరాడటానికి సిద్ధంగా ఉన్నాను ఇది గ్రిండల్‌మాదిరి దైనట్నయితే నేను ఆయుధాలు తీసుకువెళ్లను కాని ఈ భయంకరమృగం వదిలే విషపూరితాగ్నినుండి రక్షించుకునేందుకు ఉక్కుడాలు కవచం మాత్రం తీసుకువచ్చాను ఈ మృగానికి ఏ పరిస్థితులలోను లొంగిపోవటం జరగదు భగవదిచ్ఛ ఎలా ఉందోగాని నేను ఈ ధనరాసులు పొందటమో, మరణించటమో జరిగితీరాలి”

“సైనికులారా! మీరంతా ఈ పర్వతంపైనుంచి మా యుద్ధం పరిశీలిస్తూండండి మా పోరాటంలో ఎవరైనా జోక్యం కల్పించుకొని పేరు పొందుదా మనుకుంటున్నారేమో! అలా వీల్లేదు నేను, ఆ భయంకరమృగం — మా ఇద్దరిలో ఎవరు బలవంతులో పరీక్ష చేయండి అంతవరకే మీ పని” ఈ మాటలంటూ బియోవుల్ఫ్ తన ఉక్కుడాలు, కత్తి తీసుకొని ఆ “భయంకర మృగం” ఉండే ప్రదేశానికి రా నారంభించాడు అత డలా సమీపిస్తుండగా, మృగం ఉన్న సమాధి సొరంగం ద్వారంకు రాతి ఆర్చిల్లాంటి కట్టడాలు కన్పించాయి ఎవ్వరూ ఆ ద్వారంపై పే తేరిపార చూడటానికి వీలులేనంతటి వేడితో పొగలు మంటలు వెలువడుతున్నాయి ఆ మంటల్లోకి ఎవడైనా వెళ్తే పెనంమీది అట్టుముక్కలాగా పేలిపోవటం ఖాయం

ఆ మృగాన్ని సొరంగం నుండి బయటికి రప్పించేందుకని బియోవుల్ఫ్ పెద్దగా ధ్వనులు చేయించాడు అతడు చేయించిన నినాదతరంగాలు పర్వతలోయల్లో ప్రతిధ్వనించి క్రమక్రమంగా సొరంగంలోకి ప్రవేశించాయి ఈ శబ్దాలను విన్న ‘మృగం’ ఎవరో మనుష్యులు పరిసరాల్లో సంచరిస్తున్నట్లు పసిగట్టింది వెంటనే అది సొరంగం బయటికి వచ్చి అతివేగంతో బియోవుల్ఫ్‌మీదికి దూకింది అందుకు బియోవుల్ఫ్ కత్తి కటారు పట్టుకు సిద్ధంగానే ఉన్నాడు కదా! సరే అతడు తన పెద్ద ఉక్కుడాలను అడ్డుపెట్టుకుని నిల్చోగలిగాడు ఆ మృగం సుడులుతిరిగే మంటలు, పొగలు వెలువరిస్తూ ఆ డాలును తాకింది మృగం పొగల వేడికి ఉక్కుడాలు నీరైపోయింది ఈలోగా బియోవుల్ఫ్ తన కత్తితో ఆ జంతువు వీపుమీద పెద్ద దెబ్బ కొట్టాడు ఎన్నో యుద్ధాల్లో విజయం సాధించిన ఆ కత్తి దానిదేహంపై ఒక చిన్న గాయమైనా కల్గించలేకపోయింది జీవితంలో అపజయమంటూ ఎరగని బియోవుల్ఫ్ ప్రప్రథమంగా అపజయం కలిగి నిస్సహాయుడుగా స్వయం సంరక్షణ చేసుకోవలసి వచ్చింది దైవం ప్రతికూలిస్తే మానవుడు చేయగలిగిందేముంది?

బియోవుల్ఫ్ కొట్టిన దెబ్బ ఈ జంతువును మరీ రెచ్చగొట్టింది వెంటనే దాని నోటినుంచి పొగలు కక్కుతున్న అగ్నిగోళాలు బియోవుల్ఫ్ దెసకు వచ్చి అక్కడక్కడా పడ్డాయి తన ఆయుధం విఫలం కావడంతో దాన్ని జయించటం అసాధ్యమని బియోవుల్ఫ్‌కు తోచింది తన ఇష్టానిష్టాలతో ప్రసక్తిలేదు మరణం తప్పనిసరి అనేది తోచింది అయితే మానవుడు వీరోచితంగా మరణించుటమే ఉత్తమం కనుక దానికి ఇంతకన్న మంచి మార్గంలేదు

ఈలోగా భయంకరమృగం మళ్లా బియోవుల్ఫ్‌మీదికి దండయాత్ర ప్రారంభించింది మళ్లీ పొగలు, మంటలు కురిపించింది ఈ మంటలు బియోవుల్ఫ్‌ను చుట్టుముట్టాయి వాటి వేడిని తట్టుకోలేక బియోవుల్ఫ్ చాలా బాధపడ్డాడు అతనికి సహాయం వచ్చిన యోధాను యోధులంతా ఎందుకూ కొరగాకుండా తమ నాయకుని వదిలిపెట్టి కాలికొద్దీ పారిపోయారు కాని ఒక్క యోధుడు మాత్రం తన కర్తవ్యాన్ని మరువకుండా తన నాయకుడికి బాసటగా నిలిచాడు అతడే విగ్లాఫ్

బియోవుల్ఫ్ తనకు తోటివారికి చేసిన లాభాలు ఆయనవల్ల తాము పొందిన మడిమాన్యాలు అన్నింటినీ విస్మరించి, జాతికే తలవంపులు తెచ్చేటట్లు తనతోటివారు బ్రతికివుంటే బలుసాకు తినవచ్చునని పరుగెత్తటం చూచి విగ్లాఫ్‌కు బాధ, అసహ్యం కలిగాయి

“మీరంతా పిరికివాళ్లలాగా పారిపోవటం ధర్మంకాదు బియోవుల్ఫ్ తన విందుభవనంలోనూ, సభాభవనంలోనూ ఇచ్చిన బహుమానాలు జ్ఞాపకం తెచ్చుకోండి ఇవన్నీ మనకు ఎందుకిచ్చాడు? మనమేదో పెద్దగా ధైర్యం సాహసం కలవారమని ఆపదల్లో ఆదుకోగలమనీకాని, అబోతుల్లాగా అరగించి కూచోమనికాదు మన నాయకుడు మనకన్న ఎన్నో ఘనకార్యాలు చేసినవాడూ, ఎంతో ధైర్యం గలవాడు గనుక ఒంటరిగా ఈ సాహసకార్యానికి పూనుకున్నాడు కాని మన ప్రియతమనాయకుడు, ఉదారుడు, గంభీరుడు, అతిబలశాలి ఇప్పుడు నిస్సహాయుడుగా, నిర్వీర్యుడుగా ఆపదలో ఉన్నాడు అతణ్ణి రక్షించుకోటం మన ధర్మం అవసరమైతే ప్రాణాలైనా వదలవచ్చుగాని ఈవిధంగా పందలమాదిరి పరిగెత్తటం భావ్యంకాదు ఆయనకు సహాయం చేద్దాం రండి” అని తన సహచరులను హెచ్చరించాడు

తన మాటలకు చుట్టూ ఉన్న పర్వతప్రాంతం ప్రతిధ్వనించిందేతప్ప వినేందుకు సహచరులెవ్వరూ లేరు ఇక్కడ బియోవుల్ఫ్ నానా అవస్థ పడుతున్నాడు అది చూచి సహించలేకపోయాడు విగ్లాఫ్

“మహారాజా! అధైర్యపడకండి మీ చిన్ననాటి సాహసకార్యాలను ఒక్కసారి జ్ఞప్తికి తెచ్చుకొని ఈ జంతువుతో పోరేందుకు ప్రయత్నించండి నేనూ మీకు సహాయం చేసేందుకు వస్తున్నా” అంటూ కత్తి, డాలూ, చేత పట్టుకుని పరుగెత్తి వచ్చాడు. విగ్లాఫ్

ఈ స్వనం బియోవుల్ఫ్ విన్నాడో లేదోగాని ఆ మృగంమాత్రం వింది ఈ కొత్త ధ్వని వినపడేటప్పటికి అది తీవ్రంగా మూడవతడవ బియోవుల్ఫ్ విగ్లాఫ్‌లపైన నిప్పులు కక్కుతూ దాడిచేసింది ఆ వేడికి విగ్లాఫ్ రక్షణకోసం ఏర్పరచుకొన్న డాలు తగలపడిపోయింది వేడికి తట్టుకోలేక విగ్లాఫ్ ప్రక్కకు పారిపోయాడు. విగ్లాఫ్ తప్పుకుంటూ తెలివైనపని చేశాడు కత్తి తీసుకొని తనబలం అంతా ఉపయోగించి ఆ మృగం మెడకు కొంచం దిగువగా దెబ్బవేసి ప్రక్కకు తప్పుకున్నాడు ఆ జంతువుకు ఏర్పడ్డ తీవ్రమైన గాయంనుంచి నిప్పులూ, మంటలూ వెలువడ్డాయి

ఈలోగా బియోవుల్ఫ్‌కు కొంత వ్యవధి ఏర్పడింది తన మొలలో ఉన్న ఒక బారుకత్తిని తీసి దాంతో ఈ మృగంపొట్టను రెండు ఖండాలుగా చీల్చివేశాడు ఆ భయంకరమృగం దారుణంగా పొగలు మంటలు కక్కుతూ చనిపోయింది. ఈ పోరులో కల్గిన గాయాలవల్ల బియోవుల్ఫ్ కూడా కొంతదూరంలో స్పృహతప్పి పడిపోయాడు

బియోవుల్ఫ్ దేహానికి తగిలిన గయాల్లో ఒకటి మంటలు రేప నారంభించింది ఆ జంతువునుంచి తనదేహంలోకి భయంకరమైన విషం ప్రవేశించిందని, తానింక జీవించటం అసాధ్యమని తెలుసుకున్నాడు బియోవుల్ఫ్ ఈలోగా విగ్లాఫ్ దగ్గరున్న కొలనునుంచి నీరు తీసుకువచ్చి, బియోవుల్ఫ్ గాయాలను శుభ్రంగా కడిగివేశాడు. ఇహంలో తనకు రోజులు చెల్లిపోయాయనీ, ఆ చివరిఘడియ సమీపించిందనీ తెలుసుకున్నాడు. బియోవుల్ఫ్ విగ్లాఫ్‌తో ఇలా అన్నాడు

“నాకు సంతానమే ఉంటే నా రాజ్యాన్ని వారికి అప్పగించి శాంతంగా కన్నుమూయవ

భార్య:- ఏమండీ! నే నెంత పొదుపు చేస్తున్నానో చూడండి బీరకాయ కూర చేశానంటే ఆరోజు బీరకాయ చెక్కు పారవేయకుండా పచ్చడి చేసేస్తాను.

భర్త:- చేసేస్తావుగాని, తింటున్న దెవరు?

పడాల లక్ష్మి (పార్వతీపురం)

బియోవుల్ఫ్

పీత విషయం ఇది కాని, నా కా యోగ్యత లేదు. ఎంతో రాజ్యాన్ని పరిపాలించాను నాతో యుద్ధం చేసి గెలిచేందుకు సమర్థులైన రాజు లెవ్వరూ చుట్టుపట్లలో లేరు దైవం ఇచ్చిన భూమిని పాదాన్నిగా భావించి రక్షించి పాలించాను నా జీవితంలో అసత్యప్రమాణాలుచేసి, ఇతర్లతో తగాదాలు కొనితెచ్చుకొని ఎరగను చాలా ఆనందంగా ఉంది ఇంత బాధలో ఉన్నా ఇవన్నీ ఎలా ఆనందించగల్గుతున్నానంటే, రేపు ఈ జీవుడు దేహాన్ని వదలి వెళ్లినప్పుడు సాటిమానవులకు అన్యాయం చేశావని భగవంతుడు నాపై నింద వేయలేడు విగ్లాఫ్ ! త్వరగా వెళ్లి సమాధిక్రింద ఉన్న ధనం రత్నాలు తీసుకురా' ఆలస్యంచేయవద్దు నా రాజ్య ప్రజకు నే సాధించిపెట్టిన ఈ విజయలాభం చూడాలని ఉంది త్వరగా వెళ్ళు"

విగ్లాఫ్ మారుమాట లేకుండా ఆ సొరంగం ద్వారంగుండా నిధిని సమీపించాడు వివిధమైన మణులతో ధగధగమెరిసిపోతున్న ఆ అమూల్య సంపదను తీసుకువచ్చి బియోవుల్ఫ్‌కు చూపించాడు

అప్పటికే బియోవుల్ఫ్ శ్వాస క్షీణించసాగింది ఆయాసం ఎక్కువైంది తికమకపడిపోతున్నాడు తగిలిన గాయాలనుంచి రక్తం విపరీతంగా స్రవిస్తోంది విగ్లాఫ్ బియోవుల్ఫ్ మీద నీళ్ళు చల్లి మళ్ళీ స్పృహలోకి తీసుకువచ్చాడు విచారంగా ఆ ధనంవంక చూస్తూ ఇలా అన్నాడు బియోవుల్ఫ్

"ఈ అమూల్యసంపదను నా ప్రజకు అందించేందుకు ఈమాత్రమైనా అవకాశం కల్పించినందుకు పరమేశ్వరుడికి ధన్యవాదాలు నా జీవిత అధ్యాయం ఇంకో క్షణంలో ముగియబోతోంది నా మరణానంతరం ఈ శరీరాన్ని దహనంచేయండి సముద్రసమీపంలో పీటకయ్యను ఏర్పాటు చేసి నా అవయవశేషాలపైన అందమైన స్థూపాన్ని ఏర్పాటు చేయండి. అక్కడ ఆగే ఓడలన్నీ జ్ఞాపకం ఉంచుకునేటట్లుగా ఆ కయ్యకు నాపేరు పెట్టండి" అంటూ తన మెడనున్న బంగారుపట్టీ, తన కిరీటం, కవచం తీసి విగ్లాఫ్‌కు ఇచ్చి "మా వంశానికి చెందినవాడివి నువ్వొక్కడివే నా బంధుగుల్లో సాహసోపేతులైన రాజులందర్నీ విధి తుడిచేసింది వారి దోవనే నేనూ. పోతున్నా" ఈ చివరిమాటలో ఆ మహానాయకుని శిరస్సు తామరతూడువలె ప్రక్కకు వాలిపోయింది అది అతడు జీవితంలో సాధించిన అంతిమవిజయం, జీవితానికి అంతం కూడా,

తర్వాత, మారుమూలల దాగిన మహావీరులంతా భుజాలు చరుచుకుంటూ ఒక్కొక్కరే వచ్చారు. వారికి ముందర కన్పించిందల్లా బియోవుల్ఫ్ చైతన్యరహితమైన దేహం, బియోవుల్ఫ్ చంపిన భయంకరమృగం ఆ యోధుల అసమర్థతకు, పిరికితనానికి వారిని విగ్లాఫ్ అనేకవిధాల దూషించాడు

గీట్ ప్రజలంతా తమ ప్రియతమనాయకుని అంత్యక్రియలు ఎంతో గౌరవప్రదంగా జరిపారు చితిని బంగారుగొలుసులతోటి, శిరస్త్రాణాలతోటి, డాళ్లతోటి అలంకరించారు వాటి మధ్య బియోవుల్ఫ్ దేహాన్ని ఉంచారు సాయుధులైన వీరభటులు చితికి నిప్పంటించారు రగుల్కొన్న చితి మండ నారంభించింది పొగ చుట్టుపట్లకు ప్రాకిపోయింది బియోవుల్ఫ్‌స్మృతికి చింతిస్తున్న దానివలె ఆకాశం పొగ తాగి నీలమైంది

సముద్రపుకయ్యను ఏర్పాటుజేసి గీట్ వీరులు బియోవుల్ఫ్‌అవశేషాలపైన ఎత్తైన మండపాన్ని, నగిషీలకట్టడాన్ని నిర్మించి దానికి బియోవుల్ఫ్ పేరు పెట్టారు బియోవుల్ఫ్ ప్రాణాలు విడిచిన సొరంగంలో తమతమ బంగారుపతకాలు దాచిపెట్టి గీట్ యోధులు దానిచుట్టూ ప్రదక్షిణం చేస్తూ బియోవుల్ఫ్‌పట్ల తమ గౌరవభావాన్ని వ్యక్తంచేశారు

ప్రపంచంలోని రాజు లందరిలోను బియోవుల్ఫ్ ఉత్తమోత్తముడని, ఉదారుడని, సౌమ్యస్వభావుడని ప్రజలు ఇప్పటికీ పొగడుతుంటారు

(అయిపోయింది) ★

ధ్రువతార

(23-వ పేజీ తరువాయి)

చదువుకుంటున్నాడు అడుగుల చప్పుడు వినవచ్చి తల పైకెత్తిచూశాడు మురళి నమస్కారంచేసి "కాళిదాసు మేష్టారికి వళ్ళు తెలియని జ్వరం తగిలిందండి" అని చెప్పాడు

పట్టాభి "ఏమిటీ ? జ్వరం తగిలిందా ?" అంటూ ఆదుర్దాగా లేచి చొక్కా తొడుక్కుని తలుపుకు తాళంవేసి బయలుదేరుతూ, "అందుకా ఇవాళ చాలా నీరసంగానూ, ముభావంగానూ కనుపించాడు" అనుకున్నాడు

దోవలోనే ఒక తెలిసిన డాక్టరును వెంటబెట్టుకుని యిద్దరూ కాళిదాసు యిల్లు చేరుకున్నారు పొద్దుగూకుతున్నది పనిమనిషి కొద్దిసేపటి క్రితమే దీపాలు వెలిగించింది అందరూ లోపలికి వెళ్ళారు మురళి మందులసంచి తీసుకుని వచ్చాడు డాక్టరు చిన్నవయసువాడు ఆయన రాగానే ముందు చుట్టూచూసి రూబెన్‌తో 'ఆ కిటికీ తలుపు తియ్యండి' అన్నాడు తర్వాత కాళిదాసు మంచంప్రక్కగా ఒక కుర్చీలో కూర్చుని, అతని మొహంమీదినుంచి దుప్పటి తొలిగించి దాదాపు అయిదు నిముషాలసేపు పరీక్ష చేశాడు కాళిదాసు కొద్దిగా వణుకుతున్నాడు అప్పుడప్పుడు మూలుగుతున్నాడు

తర్వాత డాక్టరు లేచి, 'మందు కలిపియిచ్చి పంపిస్తాన'ని చెప్పి మురళిని వెంట తీసుకుపోయాడు 'రెండు గంటల కొకసారి చొప్పున మూడుసార్లు వాడమ'ని చెప్పి మందు పంపించాడు పట్టాభి ఆ రాత్రి అక్కడే పడుకుని వేళ తప్పకుండా మందు యిచ్చాడు

కాళిదాసు స్థితి అయోమయంగా వుంది ఆరాత్రి అంతా అతనికి స్మృతిలేదు నిర్విరామంగా మూలుగుతూనే వున్నాడు . వుండి వుండి ఏమిటో కలవరిస్తూనే వున్నాడు

ఆ జ్వరం అయిదు రోజులపాటు విడవనేలేదు ఆ విషజ్వరం ఆ అయిదు రోజులలోనే అతని జవసత్వాలను పీల్చివేసింది. పూర్తిగా మామూలు స్థితికి వచ్చేసరికి అతడు ఎముకలపోగులా తయారైనాడు తెలివిరాగానే అతడు మొదట తన తల్లికి విషయం తెలియజేశారా ?' అని అడిగాడు పట్టాభి "లేదు ఆ అడ్రసు మాకు తెలియదుగా !' అని చెప్పగానే నిట్టూర్చి సంతృప్తిగా తలవూపి ఆమెకు తెలిస్తే అనవసరంగా ఆదుర్దా పడుతుంది అన్నాడు

అతడు సెలవు 'మరో మూడు రోజులు పొడిగించాడు పట్టాభి స్కూలు వేళలు మినహాయించి మిగిలిన కాలమంతా అక్కడే గడిపేవాడు. మురళీ రూబెనూ, పరీక్షలు జరుగుతూ వుండటంవల్ల రాత్రిపూట వచ్చి చదువుకుని తెల్లవారగానే వెళ్ళిపోతున్నారు గోవిందుమాత్రం ఎవరి జోలీ సొంటీ లేకుండా శ్రద్ధగా చదువుకుంటున్నాడు

కాళిదాసు రోజల్లా ఉత్తరంవైపు వరండాలో వాలుకుర్చీలో కూర్చుని గడిపేవాడు అక్కడ కూర్చుంటే కొంత ఆకాశభాగమూ, అందులో ఏ అదృశ్యచిత్రకారుడో క్షణక్షణానికీ రంగులు మార్చి చిత్రాలు గీస్తున్నట్టు మారే మబ్బులూ పెద్ద బ్రహ్మజెముడు పొదలో రెండు మూడు అందమైన పూలూ, దూరంగా వంటరిగావున్న ఒక చెట్టూ, అప్పుడప్పుడు పల్టీలు కొడుతూ మేఘాలలో ఎగిరిపోయే పక్షులూ తప్ప మరేమీ కనిపించేదికాదు అయినా కాళిదాసు అలా నిశ్శబ్దంగా గంటలకొద్దీ కూర్చుని వుండేవాడు 'పసివాణ్ణి పెందలాడే యింటికి తీసుకురమ్మ'ని పనిమనిషితోచెప్పి మిగిలిన సమయమంతా వాడితో ఆడుకుంటూ గడిపేవాడు తిండివేళకు కాసిని గింజలు ఉడకేసుకుని ఏదో ఆధారువు చేసుకునేవాడు

ఒకనాడు మధ్యాహ్నం పట్టాభి, శంకరశాస్త్రి కలిసి కాళిదాసు యింటికి వచ్చారు అతడు వళ్ళు తెలియని జ్వరంతో పడివుండగా కూడా శంకరశాస్త్రి ఒకసారివచ్చి చూసి వెళ్ళాడు

కాళిదాసు ఆ యిద్దర్నీచూసి లేచి నవ్వుతూ "రండి" అన్నాడు పరీక్ష పేపర్లు చూపించేందుకు వచ్చిన మురళీ, రూబెనూ లోపలనుంచి రెండు కుర్చీలు తీసుకువచ్చి అక్కడ వేశారు

శంకరశాస్త్రి కూర్చుని, "ఇంతవరకూ అదృష్టమే ఇంతకుముందు నేను వచ్చినప్పుడు స్పృహ లేనేలేదుగా" అన్నాడు పట్టాభి సిగరెట్టు ముట్టించి ఒక్కసారి పొగపీల్చి వదిలి, "ఎలా తయారైనాడో చూడండి వారం రోజుల్లో 'నరాల నాగప్ప' అయినాడు" అన్నాడు

కాళిదాసు నవ్వాడు తర్వాత ఒక్కక్షణం ఆగి శంకరశాస్త్రితో "అన్నట్టు మీపని వెనకబడిపోయింది రేపు బయలుదేరివెళ్ళి మాట్లాడివద్దాం" అన్నాడు శంకరశాస్త్రి "అలాగే నీ వీలుచూసుకుని పోయివద్దాం ముందు మాట్లాడివస్తే, యీ సంవత్సరం కాకపోతే పై సంవత్సరం

అయినా ఫరవాలేదు" అన్నాడు.

మరో అయిదు నిముషాలు కూర్చుని శంకర శాస్త్రి వెళ్ళిపోయాడు మధ్యాహ్నం మూడు గంటలు దాటింది కాళిదాసులేచి "ఇంక కాఫీ ప్రయత్నం చెయ్యాలి" అని చెప్పి వంట యింట్లోకి వెళ్ళాడు.

పట్టాభి సిగరెట్టు పొగ వదులుతూ ఆలోచించి ముందు గదిలోకివెళ్ళి మూలగావున్న క్యారం బోర్డు బయటికితీసి చాపమీద వుంచాడు మురళీ రూబెనూ లోపలికి వచ్చారు పట్టాభి వారినిచూసి, "ఏమోయ్ ! ఇవాల్టితో ఆఖరుకదూ మీ పరీక్షలు? ఎలా వ్రాశారు ?" అని ప్రశ్నించాడు రూబెన్ "బాగానే వ్రాశామండి" అన్నాడు వాళ్ళిద్దరూ కూడా బోర్డుముందు కూర్చున్నారు పట్టాభి పెద్దగా "ఓ మహాకవి ! త్వరగా రా ! యిక్కడ వేచివున్నాం" అని కేక వేశాడు

కాళిదాసు చేతులు తుడుచుకుంటూ ముందు గదిలోకివచ్చి "అరె ! మళ్ళీ మొదలుపెట్టారూ ? నేను మాత్రం ఆడలేను నా చేతుల్లో సత్తువ లేదు" అన్నాడు

పట్టాభి నవ్వి "ఫరవాలేదులే మరో పది నిముషాల్లో కాఫీ తాగుతావుగా కూర్చో" అన్నాడు

నలుగురూ ఒక ఆట ఆడారు కాళిదాసూ, మురళీ గెల్చారు కాళిదాసు లేచి "ఉండండి నీళ్ళు మరిగివుంటాయి పోడివేసి వస్తాను" అంటూ లోపలికివెళ్ళి ఏకంగా కాఫీ కలుపుకునే తీసుకుని వచ్చాడు కాఫీలు పూర్తిచేసి మరో గంటసేపు ఆడుకున్నారు

పనిమనిషి పిల్లవాణ్ణి తీసుకుని, చేతిలో పాల సీసాతో రాగానే ఆట ఆపివేశారు కాళిదాసు పసివాణ్ణి దగ్గరికి తీసుకుని ముద్దు పెట్టుకున్నాడు. తర్వాత పట్టాభివంక తిరిగి "నువ్వొకనాడు వీణ్ణి చూసేందుకువచ్చి" నీకు దొరికిన చిరంజీవి ఎక్కడ అని అడిగావు వీడి కాపేరు ఖాయం చేశాను" అన్నాడు పట్టాభి "ఏపేరు ? చిరంజీవి అనేనా ? చక్కగా ఉంటుంది అయితే మా అమ్మాయికొక చక్కనిపేరు ఆలోచించి చెప్పమన్నానుగా ? నేను రేపే బయలుదేరి వెడుతున్నాను" అన్నాడు

కాళిదాసు నవ్వి "పిల్లను చూడనిదే పేరెలా సూచించను ? 'రంభ' అని పేరు పెడితే అది అనాకారి అయితే ఎలా ?" అన్నాడు

పట్టాభి లేచి "హారిని ! మా అమ్మాయినే ఎగతాళి చేస్తున్నావా ? అయితే సరేలే మా నాయనమ్మ పేరో, మా ఆవిడ అమ్మమ్మగారి పేరో సిద్ధంగానే వుండివుంటాయి ఎందుకీ వృథాప్రయాస" అన్నాడు

మర్నాడు కాళిదాసు బడినుంచి వస్తూ ఒక చెక్క ఉయ్యాల కొనుక్కుని వచ్చాడు దాన్ని ముందుగదిలో కట్టి పిల్లవాడికి కనిపించేట్టుగా పైనుంచి రకరకాల బొమ్మలు కట్టాడు ఆపని అంతా పూర్తి చేసేందుకు మురళీ, రూబెనూ గోవిందూ, ముగ్గురూ శక్తివంచన లేకుండా శ్రమదానం చేశారు ఆ తర్వాత కాళిదాసు దుస్తులు మార్చుకుని మురళిని వెంటబెట్టుకుని బయలుదేరుతూ, రూబెన్‌తో "నువ్వూ, గోవిందూ 'క్యారమ్సు' ఆడుకుంటూ వుండండి మరో అరగంటలో వచ్చేస్తాము" అని చెప్పాడు. అలాగే శంకరశాస్త్రితో కలిసి మురళి తల్లితో పెళ్ళి విషయం మాట్లాడేందుకు నిశ్చయమైంది దారిలో మురళి కాళిదాసుకుచెప్పి ముందుగా తన యింటికి వెళ్ళిపోయాడు

కాళిదాసు వెళ్ళేసరికి శంకరశాస్త్రి భార్యా సమేతుడై సిద్ధంగా వున్నాడు అందరూ బండీ మాట్లాడుకుని మురళి యింటికి చేరుకున్నారు అప్పుడే సూర్యాస్తమయం అవుతున్నది అది చిన్న పెంకుటిల్లు ఇంటిముందు ఆవరణ వుంది వాకిట ఒక బాదంచెట్టు వుంది. ఈశాన్యమూలగా బావి, దాని పక్కగా అరటిచెట్లూ వున్నాయి ఒక ప్రక్క చిక్కుడుపాదు, పందిరిమీదికి అల్లుకునివుంది

మురళి పంచలో కూర్చుని తల్లితో ఏదో మాట్లాడుతున్నాడు వీరిని చూసి లేచి నుంచున్నాడు ఆమెలేచివెళ్ళి గుమ్మం వెనకగా నుంచున్నది ఆమెకు ముప్ఫయియేళ్ళపైనే వుంటుంది వయస్సు. అప్పుడే ఆమె జుట్టు తెల్లబడుతున్నది

ఒకరు:-"అది సరేకాని, తన రాజీనామా వార్త మనపత్రికలో పడిన విషయం గురించి మేయరు గారు చాలా కోపంగా వున్నా రటగా? ఎందుకు?"

ఇంకొకరు."ఆ.. ఏమీ లేదు; పొరపాటున "ప్రజాక్షేమం" శీర్షిక కింద పడింది లెండి."

బి. సుధాకర్ (విశాఖపట్నం)

మురళి చాపలు రెండు తెచ్చి పంచలో వేశాడు. శంకరశాస్త్రి భార్యమాత్రం లోపలికివెళ్ళి గుమ్మం పక్కనే కూర్చుంది కాళిదాసూ శంకరశాస్త్రి మురళీ, చాపమీద కూర్చున్నారు

కాళిదాసు మురళి తల్లి నుద్దేశించి "నిన్న మీతో చెప్పానే, ఆ శంకరశాస్త్రిగారు వీరే ! మీతో మాట్లాడి వెళ్ళిన తర్వాత అన్ని విషయాలూ వీరితో చెప్పాను ఆయన అనేది ఏమిటంటే, 'పిల్లకు పదమూడేళ్ళు వచ్చాయికదా, వ్యక్తురాలయ్యే వయస్సు కూడా అందువల్ల 'అవున'నిపించుకుంటే శుభకార్యం ఎప్పుడైనా ఖాయం చేసుకోవచ్చున'ని ! అందరికీ వీలువడితే యీ సంవత్సరమే జరుపుకో వచ్చు కాదూ అంటే తర్వాత ముహూర్తాలు వుండకపోవు !" అన్నాడు

ఆమె గుమ్మం వెనకనుంచి వినయంగా "మీరు వాడి యోగక్షేమాలు విచారిస్తున్నవారు మీకెలా తోస్తే అలా చెయ్యండి పిల్లవాడు పై చదువులకు పోవాలికదా ! ఎలాగూ కావలసిన వారెవరూ లేకుండా నేనూ ఉండలేను 'మనవాళ్ళంటూ ఎవరైనావుంటే ఏ అవసరం వచ్చినా ఆసరాగా వుంటారు అందువల్ల త్వరపడితే నాకూ మంచిదే. ఇంతవరకూ ఎలాగో రోజులు వెళ్ళబుచ్చాను. అయినా అన్నివేళలా మనవికావుగదా ! మీరు తెలిసినవారు మీకు ఉచితమని తోచినది చెయ్యండి" అన్నది

తర్వాత వారు కొద్దిసేపు మాట్లాడుకున్నారు. శంకరశాస్త్రి "కన్నప్పటినుంచి పెంచాను కాబట్టి చెబుతున్నాను అది తెలివైనపిల్ల అందరితోనూ కలుపుగోలుగావుండే స్వభావం కలది కాబట్టి మీతో కలిసిపోగలదని నా అభిప్రాయం ఏదో, కాళిదాసు శ్రమపడి చేసినందుకు 'మనం మనం' వేరులు లేకుండా వుందాం మీరు మంచి రోజు చూసుకునివచ్చి పిల్లను చూసుకోండి 'తథాస్తు' అనుకుని తాంబూలాలు పుచ్చుకుందాం ఆ తర్వాత తిరిగి అనువైన ముహూర్తం నిర్ణయించుకో వచ్చు" అన్నాడు

అందరూలేచి సెలవు తీసుకుని బయటికి వచ్చారు. కాళిదాసు వెనక ఆగి మురళిని "ఏమోయ్ ! నీ కిష్టమేనా ?" అని అడిగాడు మురళి కొద్దిగా సిగ్గుపడి, నెమ్మదిగా "ఆ అమ్మాయి అయితే నా కెప్పుడూ యిష్టమేనండి" అన్నాడు, తల్లి వింటుందేమోనని సంకోచిస్తూనే అయినా ఆమె వినడం, సంతోషించడం రెండూ జరిగాయి

కాళిదాసు వారిని బండిలో పంపించి యింటికి వచ్చాడు పనిమనిషి పిల్లవాణ్ణి ఉయ్యాలలో పడుకోబెట్టి జోల పాడుతున్నది రూబెన్ కూడా అక్కడే వున్నాడు పనిమనిషి లోపలికి వచ్చిన కాళిదాసును చూసి ఉత్సాహంగా "ఉయ్యాలలో పడుకుని బాబు ఎంత హాయిగా నిద్ర పోతున్నాడో చూడండి" అన్నది కాళిదాసు ఉయ్యాలదగ్గరికి వెళ్ళి చూశాడు. తెల్లని పొత్తిగుడ్డలలో, కళ్ళు మూసుకుని, హాయిగా పడుకునివున్నాడు చిరంజీవి కాళిదాసు అలాగే ఒక్క నిముషంసేపు కన్నార్పకుండా చూశాడు రూబెన్ పక్కనే నుంచునివుండి, "ఇందాకటినుంచి ఎంత గోల చేశాడని ! పైన యీ చిలకలున్నాయి చూశారా, వీటిని చూస్తూ చేతులూ కాళ్ళూ వూగిస్తూ చక్కగా ఆడుకున్నాడు" అని చెప్పాడు

కాళిదాసుకు ఆ పసివాణ్ణి చూస్తూవుంటే ఆదరం పొంగి పొరలుతున్నది అతడు, హాయిగా అమాయకంగా నిద్రపోతున్న ఆ పసివాణ్ణి మెత్తగా ముద్దు పెట్టుకుని 'మా బాబు, మా చిరంజీవి' అనుకున్నాడు తర్వాత అతడు చొక్కావిప్పి లోపలికి వెళ్ళి భోజనంచేసి వచ్చేసరికి మురళి కూడా వచ్చాడు

చేతులు తుడుచుకుంటూ కాళిదాసు కుర్చీలో కూర్చుని పనిమనిషి నుద్దేశించి, "స్కూలు యింక రెండు రోజులు మాత్రమేవుంది నేను ఎల్లుండి రాత్రికే బయలుదేరి మా అక్కగారి వూరికి వెడదామనుకుంటున్నాను. మరి నీ ఆలోచన చెప్పు ఏం చేద్దామంటావు ?" అని అడిగాడు "సెలవు అంతా అక్కడే వుంటారా ?" అని అడిగింది. ఆమె కాళిదాసు కుర్చీలో వెనక్కువాలుతూ "ఏమో, చెప్పలేను అక్కడికి వెళ్ళి చాలా కాలమైంది వస్తే తొందరగా రానివ్వరు" అన్నాడు.

మురళి, "మేష్టారూ! మే మిక్కడే వుంటాం కదా! ముఖ్యమైన సామానంతా ఒక గదిలో పడేసి, తాళంపెట్టి మిగిలిన యిల్లంతా మా కొప్ప జెప్పి పొండి మా యిద్దరికీ ఏమీ తోచదు రూబె న్‌కు ప్రశాంతంగా యింట్లో కూర్చునే పదు పాయం కూడా లేదు ఎప్పుడూ సమ్మెటమోత కర్ణకఠోరంగా వినిపిస్తూనే వుంటుంది ఇంక నా సంగతి సరేసరి ఇంట్లో ఏమీ తోచదు అందు వల్ల యిద్దరం యిళ్ళలో అన్నాలుతిని ఇక్కడే మిగిలిన కాలమంతా హాయిగా గడుపుతాం కాల క్షేపానికి అదీ ఏదీ వుండనే వున్నారు" అన్నాడు క్యారంబోర్డువైపూ, ఉయ్యాలవైపు చూపిస్తూ

కాళిదాసు నవ్వి "సరే నాకేమీ అభ్యంతరం లేదు అలాగే చేద్దాం అయితే మీరు యీవిధంగా కేవలం ఆటలతోటే సెలవులన్నీ వ్యర్థం చెయ్యటం నా కిష్టంలేదు అందువల్ల నా దగ్గరవున్న పుస్త కాలలో ముఖ్యమైనవి ఏరి మీకు యిచ్చిపోతాను ఇద్దరూ కలిసి వాటిని చదివి అర్థం చేసుకోవాలి మీకు సహాయంగా ఇంగ్లీషు డిక్షనరీ, తెలుగు, నిఘంటువూ కూడా యిచ్చిపోతాను చదివిన ప్రతి పుస్తకంలోని సారాంశాన్ని మీరు స్వంత మాటలతో వ్రాసివుంచాలి తెలుగైనాసరే ఇంగ్లీ షయినాసరే నేను వచ్చిన తర్వాత మీరు ఏమాత్రం కృషి చేసిందీ తెలుసుకుంటాను అలా చేయ టంవల్ల రేపు కాలేజీలో చేరిన తర్వాత మీకు చాలా కష్టం తప్పుతుంది ఇప్పుడు హైస్కూల్లో మీకు అర్థం కావడంకోసమని ఇంగ్లీషు పాఠాలు కూడా తెలుగులో చెప్పే దుస్థితి దాపురించింది కాని కాలేజీలో చేరేసరికి ఒక్కసారిగా అన్ని వైపులనుంచి ఇంగ్లీషే వినిపిస్తుంది అందువల్ల మీరు మొదట్లో గాభరాపడి పాఠాలు అర్థంకాక చాలా అవస్థ పడవలసి వస్తుంది ఇప్పుడు నేను చెప్పిన పద్ధతిలో మీరు రోజూ కనీసం రెండు గంటలు కృషిచేస్తే చాలు తర్వాత ఎంతో బాధ తప్పుతుంది" అన్నాడు

వారిద్దరూ ముక్తకంఠంతో 'సరే' అన్నారు కాళిదాసు కళ్ళు మూసుకుని ఒక్కక్షణం కుర్చీలో వెనక్కువాలాడు అతడు ఆలోచిస్తున్నాడు దేశంలో యిప్పుడొక అవ్యవస్థ ఏర్పడివున్నది కుల వ్యవస్థ జాతిలోని ఐకమత్యానికి గొడ్డలి పెట్టుగా వున్నదనీ, ఆ భేదాలను రూపుమాపితే గాని దేశం బాగుపడదని సమానత్వాన్ని ప్రబో ధించడం మంచిదే అయిందికాని దానివల్ల మన దేశంలో వృత్తులు దారుణమైన దెబ్బ తిన్నాయి ఇప్పటి చదువేమో కేవలం మనుషులను యంత్రా లుగా, బానిసలుగా తయారు చేస్తున్నాయి దేశంలో కష్టపడి పని చెయ్యటం నామోషీ అయింది కడుపులో చల్ల కదలకుండా సాధ్య మైనంత తక్కువ పనిచేసి, సాధ్యమైనంత ఎక్కువ జీతం సంపాయించాలని ఉద్యోగులూ వారిచేత వెట్టిచాకిరీ చేయించి చాలీ చాలని జీతాలతో సరి పెట్టాలని ఉద్యోగాలిచ్చేవారూ ప్రయత్నిస్తున్నారు పిల్లల భవిష్యత్తు విషయంలో రాజ్యాంగంకానీ, పరిపాలకులుకానీ, తండ్రులు కేవిధమైన హామీలూ యివ్వటంలేదు అందువల్ల ప్రతి తండ్రీ తన సంతానంకోసం, ఏ దారిత్రొక్కి అయితేనేం,

ధృవతార

సంపాదించటమే ముఖ్యం అనుకుంటున్నాడు ప్రతి రంగంలోనూ సామాన్య పౌరుడికి పోటీ ఎక్కువైంది దీనికితోడు పన్నులభారంతో అతడి నడుం విరిగిపోతున్నది పన్నులు ఎక్కువగా వసూలు చెయ్యకపోతే 'ప్లానింగ్' దెబ్బ తింటుం దని ప్రభుత్వం రక రకాల పన్నులను సృష్టించి ఒంటె మూపుమీద ఒక్కొక్కటిగా బరువులను వేసినట్టు వ్యాపారస్తులమీద విధిస్తున్నది. అన్ని రకాల పన్నులనూ, రక రకాల మార్గాలలో ఎగ గొట్టి, తప్పనిసరి అయినవాటిని సామాన్య పౌరుడి దగ్గర వసూలు చేస్తున్నారు వ్యాపా రులు చదువుకున్న చదువులకు అర్థమూ, పర మార్థమూ లేకుండా పోతున్నది. దేశంలో తెలివిగా ఆలోచించి, ఉచితానుచిత విమర్శ చేసుకుని, సద సద్వివేకంతో తమకున్న వోటు హక్కును వినియో గించేవారు తక్కువ కొద్దిమంది తెలివిగల వారికీ, సంఖ్యాబలం ఎక్కువగావున్న మందబుద్ధు లకూ గూడా వోటు హక్కు వచ్చింది అందువల్ల ఆ విషయంలో గూడా చదువుకున్నవారి తీర్పుకు

ఒకరు - సినిమా బాగా లేక పోయినా, జనము వస్తూనే వున్నారు. గిట్టుబాటు అవచ్చు.

ఇంకొకరు - ఆ! ఆ సినిమాకు వచ్చిన కొద్దిమందీ హాలు యజ మానికి చుట్టాలూ తెలిసినవారూ నండీ

జి వి శ్రీధర్ (మద్రాసు)

విలువలేకుండా పోతున్నది ఒక మూలనుంచి భోగాపేక్ష అవినీతి, వ్యభిచారమూ విశృంఖ లంగా విహారం చేస్తూ పసి మనసులను కలు షితం చేస్తున్నాయి . . ఈ పిల్లల అవధానం ఆకట్టుకుని వారికి జ్ఞానాన్ని ప్రసాదించే నిజ మైన విద్యాబోధన రూపుమాసిపోయింది . . . ఇప్పటి ఈ చదువులవల్ల వారిలో మానసిక గ్లాని ఏర్పడుతున్నది

ఇటువంటి ఈ అవ్యవస్థలో భవిష్యత్తుమీద ఏవో ఆశలతో కలలుకంటూ గాలిమేడలు కట్టు కునే యీ పసివారిని చూస్తే జాలి వేస్తున్నది

ఆలోచిస్తూ వుండగానే కాళిదాసుకు నిద్ర పట్టింది మురళి, రూబెనూ ఉత్తరంవైపు పంచలోకి వచ్చి పడుకున్నారు రాత్రిపూట విహ రించే ఏదో పిట్ట చిత్రంగా అరుస్తూ ఎగిరి పోతున్నది . ఆకాశంలో తూర్పున సప్తర్షి మండలం మెరుస్తున్నది . చల్లనిగాలి తెరలుతెర లుగా వీస్తున్నది . పున్నాగ పూల వాసన గాలిలో తేలి వస్తున్నది

రెండు రోజుల తర్వాత సరిగా యిదే వేళకు కాళిదాసు ఒక చిన్న 'సూట్ కేస్'లో తన బట్టలు సర్దుకుని ప్రయాణానికి సిద్ధమైనాడు మురళీ, రూబెనూ, అతనివెంట స్టేషనుకు బయలుదేరారు

విరంజనశర్మగారి యింటిముందుకు వచ్చేసరికి కాళిదాసు ఆకస్మాత్తుగా ఆగిపోయాడు అతని మనస్సు అన్యమనస్కతతో మళ్ళీ కలవరపడింది. కాళి దాసు నిబ్బరంగా తమాయించుకుని నిలబడ్డాడు ఆ యింటి పంచలో రాధ మాత్రం కూర్చుని వున్నాడు వాడి లాగూ చొక్కా మాసి వున్నాయి జుట్టు పెరిగి భుజాలమీద పడుతున్నది నిరం జనశర్మగారు లోపల ఎక్కడైనా వున్నాడేమో! ఇంట్లో యింక ఏ అలికిడీలేదు వారికి, దూరపు బంధువొకామెవంటచేసిపెడుతున్నదని అతడువిన్నాడు

కాళిదాసు మళ్ళీ నడక సాగించి కొద్ది నిముషా లలోనే రైలుస్టేషన్ చేరుకున్నాడు స్టేషను నిండా ఎక్కడెక్కడికో పోవలసిన జనమూ, ఎక్క డెక్కడినుంచో వచ్చిన జనమూ, క్రిక్కిరిసి వున్నారు ఎక్కడివారక్కడ సర్దుకుని కూర్చుని కొందరూ, చోటు చేసుకుని పడుకుని కొందరూ రైళ్ళకోసం నిరీక్షిస్తున్నారు 'ప్లాట్‌ఫారం' అంతా అరుపులతో కేకలతో 'రణ గొణ ధ్వని'గా వుంది

మురళి టిక్కట్టు తీసుకుని వచ్చాడు తమ యిద్దరికీ రెండు ప్లాట్‌ఫారం టికెట్లు కూడా తెచ్చుకున్నాడు కాళిదాసు సూట్‌కేస్ ఒకచోట వుంచి వాళ్ళతో మాట్లాడుతూ నిలబడ్డాడు "మీరు యిల్లు జాగ్రత్తగా చూస్తూ వుండండి . రోజు లసలే బాగాలేవు ఎవడిమానాన వాడు ప్రశాం తంగా బతికేందుకు కూడా వీలు లేకుండావుంది. ఎక్కడికయినా వెళ్ళేటప్పుడు తలుపులు జాగ్ర త్తగా వేసి మరీ వెళ్ళండి 'పిల్లవాణ్ణి జాగ్ర త్తగా చూడమన్నా'నని అప్పలమ్మతో చెప్పండి" అన్నాడు కాళిదాసు వారిద్దరూ 'సరే'నంటూ తలలూపారు

పెద్దగా శబ్దం చేస్తూ రైలు వచ్చింది. జనం దిగేవారిని దిగనీయకుండా ఎగబడుతున్నారు. దిగేవారు 'ముందు దిగనియ్యండిబాబూ!' అని కేకలు పెడుతున్నారు మధ్య మధ్య త్రోపుడు బండ్లతో తిరిగేవారి అరుపులూ, కిళ్ళీలూ, సోడాలూ అమ్మేవారి కేకలూ దిమ్మెక్కిస్తున్నాయి.

కాళిదాసు సూట్‌కేసును పైనవుంచి మళ్ళీ వారితో, "చూడండి ఆ యింగ్లీషు పుస్తకాలూ తెలుగు పుస్తకాలూ నేను జాగ్రత్తగా ఆలోచించి మీకు తగినవి ఏరి తీసి యిచ్చాను అవి మీకు చాలా ఉపయోగపడతాయి వాటిని చదవండి కాలాన్ని వ్యర్థంగా మాత్రం పాడు చెయ్యవద్దు ఇంగ్లీ షులో ఒక సామెత తెలుసుగా!" 'సోమరి మనసు సైతానుకు ఆఫీసు వంటిది" అన్నాడు

బండికూతవేసి కదలబోతూవుండగా అరేళ్ళ పిల్లను వెంటబెట్టుకుని, చేతిలో ఒక చిన్న పెట్టెతో ఒకామె హడావిడిగావచ్చి ఆ పెట్లో ఎక్కింది బండి ఒక్క వూపుతో కదిలింది. రూబెనూ, మురళీ "వుంటాం మేష్టారూ" అంటూ చేతులూపారు కాళిదాసు క్రమక్రమంగా దూరమై పోతున్న వారిద్దరిని కనిపించినంతసేపు చూసి తర్వాత తన సీటులోకి వచ్చి కూర్చున్నాడు (సశేషం)

మాధవపురం వెళ్ళినా ఆయన ఇంట్లోనే దిగేవాడు. ఈసారి నన్ను కూడా తనతోరమ్మని బలవంతం చేశాడు ఇష్టంలేకపోయినా ఒప్పుకున్నాను తెలిసినవాళ్ళ నొకసారి చూసిరావచ్చుగదా అని

రైలుబండి వేగం తగ్గింది రెండు మూడు సార్లు కూత వేసింది దూరంగా మాధవపురం ఫేక్టరీ గొట్టాలు కనిపించాయి

"అసలు పిడికేంవచ్చిందో తెలియటంలేదు రంగారావుకి రాస్తే అతనూ చెప్పిచూశాట్ట. ఏం లాభం ? సుభద్ర ద్వారా కూడా చెప్పిచూశానని రాశాడు వెళ్ళింతర్వాత చితక్కొట్టాను !" ప్రసాద్ నాకీ సంగతి ఎన్నిసార్లు చెప్పాడో లెక్కలేదు

"బాబూ విసిగించిచంపక ఎన్నిసార్లు చెప్తావ్ ?" అని ఆపేశాను సుభద్ర రంగారావుగారి తమ్ముడి కూతురు తండ్రి చిన్నప్పుడే కారు ప్రమాదంలో చనిపోయాడు అప్పటినుంచీ రంగారావుగారివద్దనే పెరిగింది ప్రస్తుతం యం. ఏ. చదువుతున్నదని విన్నాను ఈమెకి సూర్యారావుతో పెళ్ళి కుదురుతుందనీ, సూర్యారావుకి మంచి ఆస్తి ఉంది కాబట్టి రంగారావుగారి అభ్యంతరం ఏమాత్రం ఉండదనీ కూడా విన్నాను

బండి స్టేషన్‌లోకి వచ్చి ఆగింది సూర్యారావు రాలేదు కాని, రంగారావుగారి మనిషి కారుతో వచ్చాడు అతను చెప్పాడు రంగారావుగారు వూళ్ళోలేరనీ, ఇంట్లో అతిథులెవరో దిగారనీ సూర్యారావు అక్కడే ఉన్నాడనీ ప్రసాద్ ఇది విని మళ్ళీ వణికాడు "చూశావా ? ఈ వూళ్ళోనే ఉండి రాలేదు రాస్కెల్ . . " అని ప్రారంభించాడు

నేను మళ్ళీ అతని సణుగుడిని ఆపేశాను "చెప్పావుకదుటోయ్ ! నాకర్థమయింది ఇక అవు పోనీ రామిరెడ్డిగారు వూళ్ళో ఉన్నారేమో కనుక్కో' అన్నాను

"ఉన్నారయ్యా !" అని రంగారావుగారి మనిషి వెంటనే చెప్పాడు

"ఓ వెంకట్రత్నంగారి కుక్క సంగతేనా ?" అని ప్రసాద్ అడిగాడు. వెంకటరత్నంగారు మా స్నేహితులలో మరొకడు మాధవపురం వెడుతున్నామని తెలిసి మాకొక పనిపెట్టాడు అక్కడ రామిరెడ్డిగారి దగ్గిర మంచి జాతి కుక్క ఒకటుంటే దానిని తిరిగి వచ్చేప్పుడు మాతో తీసుకురమ్మన్నాడు చిన్నపిల్ల కాబట్టి ఏమాత్రం ఇబ్బంది ఉండదని సరేనని ఒప్పుకున్నాం సంభాషణ మార్చటానికి సందు చిక్కిందని నేను "అదే ! రామిరెడ్డి కుక్కను డెలివరీ తీసుకోమని ఒకటే రాస్తున్నాట్ట అదెటువంటిదో ? మన్నందర్నీ కరిచిపారేస్తుందేమో'' అన్నాను కాని లాభంలేకపోయింది ప్రసాద్ విచారంగా రోడ్డువైపు చూస్తూ వూరుకున్నాడు

రంగారావుగారి ఇంటిచుట్టూ ఎత్తుగోడ కట్టారు కాని అది అందరూ అన్నట్టు నిజంగా 'కోట' కాదు లోపల ఆయన స్వయంగా నివసించే 'భవంతి'కాక మరికొన్ని చిన్న ఇళ్ళున్నాయి తోట చాలా పెద్దది చక్కగా కూడా ఉంది మాకోసం ఏర్పాటు చేసిన ఒక 'గెస్ట్ హవుస్' ముందు కారాగింది ఇది రంగారావుగారి భవంతికి

నిరీక్షణ

(17-వ పేజీ తరువాయి)

వంద గజాలదూరంలో ఉంటుంది అప్పటికే మధ్యాహ్నం రెండు దాటింది సూర్యారావు ఇంట్లోలేడని తెలిసింది. అందుచేత కొంతసేపు పడుకుని విశ్రాంతి తీసుకుంటే బావుంటుందని ప్రసాద్‌కి నన్ను చెప్పాను ఇంట్లో తక్కినవారంతా కూడా నిద్రపోతున్నారు కనుక ప్రసాద్ కూడా తేలికగానే ఒప్పుకున్నాడు. మా భోజనం రైలులోనే కానిచ్చాం

* * *

సరిగ్గా అయిదు గంటల పది నిముషాలకు ఇద్దరం 'భవంతి'లోకి వెళ్ళాం సుభద్రా, సూర్యారావులిద్దరూ తోటలో ఉన్నారని తెలిసి మేమూ తోటలోకి నడిచాం అప్పటికి ఎండ బాగా తగ్గిపోయింది తోటమాలీలు చెట్లకు నీళ్ళు పడుతున్నారు చల్లగావుంది సుభద్ర ఎవరితోనో తోటలో మాట్లాడుతున్నదని ఒక తోటమాలి చెప్పాడు కొన్ని పొదల అవతల మాటలు వినిపించాయి "సుభద్ర గొంతుకలా వుంది రా పోదాం !" అని

ఒకడు:-చూడడానికి నువ్వు గాడిద మల్లే వున్నా నీది మానవ హృదయమేరా!

ఇంకొకడు:-అదేరా—నీకూ, నాకూ వున్న భేదం.

పి. సుధాకర్ (విశాఖపట్నం)

ప్రసాద్ అటు వెళ్ళాడు ఆ పొదలు కొంచెం ఎత్తుగా పెరిగిఉండటంచేత మనుష్యులు కనిపించటంలేదు

గుబురుగా పెరిగిన పొదలను ఒక పెంటగన్ చుట్టూ గోడలాగ ఏర్పడేట్లు కత్తిరించినట్లున్నారు ఈ 'గోడ'కి వారగా రెండు మూడు సిమెంటు బెంచీలు కనిపించాయి కాని అక్కడ మాట్లాడుతున్నవారిద్దరూ మంచుమనే ఉన్నారు సన్నగా, గిరజాల జుట్టుతో తెల్లటి పైజామా పైన వదులైన జుబ్బా వేసుకున్న పాతికేళ్ళ యువకుడు తనముందు "ఈజెల్''మీదఉన్న చిత్రం వైపు వయ్యారంగా చేతులు వూపుతూ ఏదో చెప్తున్నాడు. కళ్ళు సగం మూసుకుని మాట్లాడటంవల్ల అలా అనిపించిందేమోకాని చాలా తన్మయంలో ఉన్నట్లున్నాడు కుడిచేతిలో కుంచె చిత్రకారుడని తెలుపుతోంది అతని మాటలు శ్రద్ధగా వింటున్న అమ్మాయి సుభద్ర అని గ్రహించాను సుమారు ఇరవైసంవత్సరా లుండవచ్చు అందగత్తెననిపించింది. మమ్మల్ని చూడగానే "ఏం ప్రసాద్‌గారూ ! చాలా రోజులైంది చూసి మధ్యాహ్నం వచ్చారుటగా ?" అని చిరునవ్వుతో పలకరించింది. తనమాటకి అర్థమేమిటో ఆలోచించి ఉండవచ్చు చిత్రకారుడు కొద్దిగా ముఖం చిట్లించాడు తల వెనక్కిపెట్టి మావైపు చిరాకుగా చూశాడు ప్రసాద్ ఏదో అనబోతూఉండగా సుభద్ర "ఈయనే మదన్‌మోహన్‌గారు. ప్రఖ్యాత చిత్రకారులు వారు నిన్ననే పూర్తిచేసిన "నిరీక్షణ' అనే చిత్రం గురించి చెప్తున్నారు వీరే ప్రసాద్‌గారని పెదనాన్నగారి స్నేహితులు. పెద్ద ఫుట్‌బాల్ ప్లేయర్ ! . . " అని నావైపు ప్రశ్నార్థకంగా చూసింది ఫుట్‌బాల్‌ప్లేయర్ అన్నప్పుడు మదన్‌మోహన్ ముఖ కవళిక కొద్దిగా మారడం గమనించాను ఇంతలో ప్రసాద్ "ఇతను నా ఫ్రెండ్ వెంకట కృష్ణారావు వ్యాపారస్థుడు మీ పెదనాన్నకి కూడా తెలుసు" అని నన్ను పరిచయం చేశాడు సుభద్ర మర్యాదగా మళ్ళీ చిరునవ్వు నవ్వి నమస్కరించింది మదన్‌మోహన్ ఒకసారి కనుబొమలు పైకెత్తి వూరుకున్నాడు ప్రసాద్ ఇవేమీ పట్టించుకున్నట్లు లేదు ఇటూ అటూ చూస్తూ, "ఆ ! ఆ . . అవునుగాని సూర్యారావేడీ ?" అని అడిగాడు

"ఏమో తెలీదు !" సుభద్ర సమాధానం ముక్తసరిగా ఉంది

"ఇందాకట్నుంచి వెతుకుతున్నా ! అయిపేలేడే . " అన్నాడు ప్రసాద్ ఏదో దిగులు పెట్టుకున్నవాడిలాగ

"తోటలోనే ఇందాక చూశానే "సుభద్ర అయిష్టంగానే సమాధానమిచ్చిందనిపించింది "ఇక్కడ్నుంచి పది నిముషాలలో తిరిగివస్తానని వెళ్ళి ఇంకా రాలేదు తోట వెనకవైపునేమైనా ,"

"అంతవరకూ ఇక్కడేఉంటూ అయితే అసలు వీడి వ్యవహారం ఏమిటి ? ఉత్తరానికి కాకపోతే టెలిగ్రాంకన్నా జవాబివ్వడేం ?" అని అడుగుతూ ప్రసాద్ సిగరెట్ వెలిగించి ఒక సిమెంటు బెంచి మీద చేరగిలబడ్డాడు

"ఏమో !" అని సుభద్ర మదన్‌మోహన్ వైపు ముఖం తిప్పేసుకుంది "మదన్‌మోహన్ గారూ ! మీరిందాక 'నిరీక్షణ' గురించి చెప్తున్నారు . . "

మదన్‌మోహన్ చిరునవ్వుతో తన కళ్ళను పూర్తిగా తెరవకుండానే చిత్రంవైపు తిరిగాడు. ప్రసాద్ ఇదంతా ఏమిటన్నట్లు నోరు తెరిచి చూడటం ఒక కంట గమనించాను నేనూ చిత్రం కేసి చూశాను నాకీ విషయాలేమీ తెలియవు ఆ చిత్రంలో ముఖ్యంగా నేను చూడగలిగింది, కళ్ళు పెద్దవిచేసి ఏడుపు మొహం పెట్టిన అమ్మాయి. ఒక చెయ్యి నోటివద్ద మరొక చెయ్యి నిటారుగా పక్కన ఉంచుకుని చూస్తోంది అన్నివైపులా కావలసినన్ని చెట్లూ, కొండలూ, ఏరూ వగైరా లున్నాయి మదన్‌మోహన్ చిత్రం గురించి చెప్పటం ప్రారంభించాడు ఒక్కొక్క వాక్యం పూర్తిచేసేముందు చేతులు రెపరెపలాడించి, కళ్ళు మూసుకునినాడు. 'చిత్రకళ' నేర్చుకుంటే వచ్చేది కాదన్నాడు కొందరికి అదంతటదే అబ్బుతుందన్నాడు మరికొందరికి 'కళ' అనే మాట అర్థమే తెలియదని తేల్చాడు వారు కేవలం 'దేహ వ్యాయామం'లోనే మునిగిపోతారనే విషయం వివరిస్తూ

నిరీక్షణ

ఉండగా ప్రసాద్‌వైపు తిరిగి చూశాను సిగరెట్ పొగ దట్టంగా వదుల్తూ కళ్ళు మూసుకుని వింటున్నట్లు కనిపించాడు సుభద్ర చేతులు కట్టుకుని శ్రద్ధగా వింటోంది

“ కేవలం కాళ్ళూ చేతుల వాడించే వారు ఎంత ప్రసిద్ధి అయినా ” అని మదన్‌మోహన్ అంటున్నాడో లేదో పెద్ద వస్తు ఒకటి వచ్చి అతని తలమీద పడింది “అవ్ !” అని అరిచి కిందపడిపోయాడు పడటంలో చిత్రం మీదపడ్డాడు అది కాస్తా ఫౌంటెన్ చుట్టూఉన్న నీళ్ళకుండీలో పడిపోయింది మేమంతా మొదట ఈ దృశ్యాన్ని చూస్తూ నుంచుని ఉండిపోయాము ముందు కోలుకొని నేనే మదన్‌మోహన్‌ను లేవడానికి సహాయం చేయబోయాను అతను నన్ను విదిలించుకుని రెండు చేతులతో తల పట్టుకుని లేచి నుంచున్నాడు

“అయ్యో ! దెబ్బ తగిలిందా ?” సుభద్ర కూడా అప్పటికి తేరుకుని అడిగింది నేను అతని తలపైన వచ్చి పడినదేమిటా అని చుట్టూ చూశాను సిమెంటు బెంచి దగ్గిర ఫుట్‌బాల్ కనిపించింది ప్రసాద్ గబగబా దానిని ఎత్తి ఆశ్చర్యంగా పరీక్షించడం మొదలుపెట్టాడు నేను నీళ్ళలో సగం సగం తేలుతున్న చిత్రపటాన్ని బయటికి తీయటానికి ఉపక్రమించాను

“అహ్హహ్హ ! హ్హ !!” అనే పెద్ద నవ్వు వినపడింది ఎవరా అనుకుంటే మదన్‌మోహన్‌వైపు వేలుజాపుతూ ఒక ఏడెనిమిదేళ్ళ కుర్రాడు విరగబడి నవ్వుతున్నాడు మదన్‌మోహన్ తల చేతులతో మరికొంచెం గట్టిగా నొక్కుకుని కళ్ళు మూసుకొనడం నాకు కొంచెం నవ్వు పుట్టించిన మాట నిజం కష్టంమీద ఆపుకున్నాను సుభద్ర చరచర ఆ కుర్రాడి దగ్గిరకెళ్ళి “ఏమిటా నవ్వు” అని గదమాయించింది అతను తికమకపడి నవ్వడం ఆపి “ఏం లేదు !” అన్నాడు సుభద్ర ఏమనాలో తోచక ఊరుకుంది

ఇంతలో “నా ఫుట్‌బాల్ ! ఏది ?” అంటూ ఒకతను అక్కడికి వచ్చాడు ఇతనే సూర్యారావయి ఉంటాడని ఊహించాను పాతిక సంవత్సరాలుండవచ్చు ఆరడుగులపైన, కండరాలు తిరిగి ఉన్నాడు పొట్టిక్రాపుతో ఒక బనియన్ మాత్రం వేసుకుని ఉన్నాడు సుభద్రకి అతన్ని చూడగానే కోపం ఆగినట్లు లేదు “ఫుట్‌బాల్ తన్నిందెవరు?” అని తీవ్రంగా అడిగింది

సూర్యారావు దానికి జవాబివ్వకుండా ప్రసాద్ వైపు చూసి “అరె ! ప్రసాద్ ఎప్పుడొచ్చావ్ ?” అని ఆశ్చర్యం ప్రకటించాడు కాని ఆశ్చర్యం కృత్రిమంగా తోచింది నాకు వస్తున్నావని తెలిస్తే స్టేషన్‌కి వచ్చేవాడ్నే !” అని ఒకక్షణమాగి అన్నాడు

“రాకపోడం మంచిదయింది వచ్చుంటే స్టేషన్ లోనే కాళ్ళిరగ్గొట్టుండేవాణ్ని ! ఇప్పుడైనా ఫుట్‌బాల్ అనేది ఒకటుందని జ్ఞాపకం ఉన్నట్లుంది కనుకనే బ్రతికిపోయాన్ !” అని ప్రసాద్ చేతిలోని ఫుట్‌బాల్ సూర్యారావుమీద విసిరాడు సూర్యారావు దాన్ని పట్టుకుని “నీ దగ్గరేఉంచు !” అంటూ తిరిగి బలంగా విసిరాడు కాని ఎందుచేతనో ప్రసాద్‌మీదకు కాక నేరుగా వెళ్ళి మదన్‌మోహన్ పొట్టలో తగిలింది ఈసారి అతను అరవలేదు మూలిగి, పొట్టని తడుముకుంటూ ఫౌంటెన్ కుండీ అంచుమీద కూర్చున్నాడు బాధగా ముందుకు వంగి మళ్ళీ మూలిగాడు సూర్యారావు “అరెరే ఎంతపని జరిగిందంటూ అతనిదగ్గర కెళ్ళాడు మదన్‌మోహన్ అతనివైపొకసారి కొరకొర చూసి తిరిగి ముందుకు వంగాడు సూర్యారావు అతని జబ్బ పట్టుకుని సానుభూతితో ఏదో అడగబోయాడు మదన్‌మోహన్ అతని పట్టు విడిపించుకోబోయి, తికమకపడి వెనక్కి ఒరిగి గభాలున నీళ్ళలో మునిగిపోయాడు మళ్ళీ చిన్నపిల్లవాడి నవ్వుతో ఆ ప్రదేశం ప్రతిధ్వనించింది

రెండు మూడు నిముషాల తర్వాత తడిసి నీళ్ళు కారుతూ మదన్‌మోహన్, అతని కిరువైపులా సుభద్రా, సూర్యారావురావు ఇద్దరూ కలిసి ఇంటివైపు నడిచి వెళ్ళిపోయారు సూర్యారావు ఏదో చెప్తున్నా మిగిలిన వారిద్దరూ మౌనంగా నడిచి వెళ్ళారు

చిన్నపిల్లవాడు ఫౌంటెన్‌కుండీలో తేలుతున్న ‘నిరీక్షణ’ పైకి తీశాడు భద్రంగా తడిపోయేట్టు విదిలించి ప్రసాద్ కిచ్చాడు ప్రసాద్ దానిని విసిరి అవతల పారవేయబోతే నేనే వారించి బెంచిమీద ఆరబెట్టాను

“ఏరా అప్పారావ్, ఏమిటిదంతా ?” అని ప్రసాద్ ఆపిల్లవాడి నడిగాడు అప్పారావంటే రంగారావుగారి కొడుకని ప్రసాద్ ఒకసారి నాతో చెప్పాడు అప్పారావు విరగబడి నవ్వి, “మదన్‌మోహన్‌గార్నిచూస్తే నవ్వొచ్చింది” అన్నాడు

* * *

రాత్రి భోజనం తర్వాతగాని సూర్యారావుతో మాట్లాడే అవకాశం కలుగలేదు మేం ముగ్గురం మా ‘వసతి’ వరాండాలో కూర్చునుండగా ప్రసాద్ సూర్యారావుని నిలదీసి అన్ని విషయాలూ తెలుసుకున్నాడు మదన్‌మోహన్ రంగారావుగారి బాల్య స్నేహితులలో ఒకరి కొడుకు కొంచెంగా పేరు పొందిన చిత్రకారుడు అతని బొమ్మలు కొన్ని కేలండర్ల ద్వారా కూడా ప్రఖ్యాతమయ్యాయి రంగారావుగారి ఆహ్వానంపైనే వచ్చి నెల రోజులుగా అక్కడ ఉంటున్నాడు వచ్చిన వారంలోనే సుభద్ర ‘చిత్రకళ’ పైన ఆసక్తి చూపించటం ప్రారంభించింది. ఇది సూర్యారావుకి నచ్చలేదు సుభద్రను మందలించబోయాడు దాని ఫలితంగా ఆమెకు కోపం వచ్చి మదన్‌మోహన్‌పైన అభిమానం ప్రదర్శించటం ప్రారంభించింది అంతవరకూ సూర్యారావు ఆట గురించి చెవి కోసుకుని వినేది కాస్తా ‘లలిత కళల అవశ్యకత’పై ఉపన్యాసా లివ్వటమేకాక, జీవితం నిండుగా ఉండాలంటే చిత్రాలు వేయలేనివారు కనీసం చూసైనా సంతోషించాలనటం మొదలుపెట్టింది బండగా శరీరం పెంచినదానివల్ల లాభం లేదని చెప్పింది

దీనికంతా కారణం మదన్‌మోహనేనని సూర్యారావు గ్రహించగలిగాడు గ్రహించిన తర్వాత సుభద్రతో అంటే “ఈర్ష్య” కూడనిదని హితవు

బోధించింది మూర్యారావుకి అన్నిటిమీదా శ్రద్ధ తగ్గి చివరకు ప్రసాద్ టెలిగ్రాంలు కూడా 'లెక్క చెయ్యటం మానేశాడు జీవితమే దుర్భర మయిపోయిందని మాతో అన్నాడు ఆ సాయంత్రం మదన్‌మోహన్ తలమీద ఫుట్‌బాల్ పాదలచాటు నుండి విసిరింది తనేనని ఒప్పుకున్నాడు కాని సుభద్ర దురభిప్రాయం అధికమయింది బాగా కోపం తెచ్చుకున్నది మదన్‌మోహన్ నీళ్ళలో పడటంవల్ల—తనే తోశానని ప్రసాద్ మళ్ళీ ఒప్పుకున్నాడు—జలుబుచేసి జ్వరం రాగలదని భయపడుతున్నాడని చెప్పింది మోటుమనుష్యు లీ విషయాలు తెలుసుకోలేకపోవటంలో ఆశ్చర్యం లేదని వ్యగ్యంగా కూడా అన్నదిట ఇదంతాచూస్తే సుభద్రతో తన కసలు పెళ్ళి జరగదేమోననే అనుమానంగా ఉందన్నాడు మూర్యారావు

"పెద్ద చిక్కే వచ్చిందే!" అన్నాడు ప్రసాద్

"అవును సుభద్ర వాడివలలో పడేట్లుంది" అన్నాడు మూర్యారావు

"అదికాదోయ్ నీ పెళ్ళి సంగతికాదు! నీ ఫుట్‌బాల్ ప్రాక్టీస్ సంగతేమిటాఅని ఆలోచిస్తున్నా • " ప్రసాద్ విచారంగా అన్నాడు

ప్రసాద్ వైఖరి మూర్యారావుకి నచ్చకపోవచ్చునని నేను కల్పించుకున్నాను "రంగారావుగారేమంటారో ?" అన్నాను

"అబ్బే, అదేం లాభంలేదు రంగారావుగారి కత వంటే ఇష్టం అదీకాక వాడు చాలా డబ్బున్నవాడు" మూర్యారావు చాలా నిరుత్సాహపడిపోయాడు

"ఇలా ప్రేమ సమస్యలతో చంపితే నీకు ఫుట్‌బాల్ 'కోచింగ్' ఎలా ఇస్తాన్రా ?" అని విసుగ్గా అడిగాడు ప్రసాద్

"మూర్యారావు తన్నెదుర్కొన్న విషమ సమస్య పరిష్కారంకోసం బాధపడుతూ ఉంటే ఈ ఫుట్‌బాల్ గొడవేమిటి ప్రసాద్!" అని నేను మందలించాను

ముగ్గురం ఎంత ప్రయత్నించినా మూర్యారావుకి వచ్చిన ఈ చిక్కు విడదీయలేకపోయాం

మర్నాడు పొద్దున మూర్యారావు బాగా దిగాలుపడిపోయి చెప్పాడు సుభద్ర తనతో మాట్లాడమే మానేసిందని ప్రసాద్ తను సుభద్రనే కలుసుకుని పరిస్థితి వివరంగా చెప్పివేస్తే తీరిపోతుందన్నాడు నాకంత నమ్మకం కుదరలేదు, అసలే మూర్యారావంటే కోపంగా ఉన్నప్పుడు సత్యమే అయినా ఇదే అని అనుమానం కలిగింది కాని ప్రసాద్ వినలేదు మూర్యారావుని పంపేసి సుభద్ర మదన్ మోహన్‌తో వరాండాలో మాట్లాడుతోందంటే అక్కడికి వెళ్ళాం మదన్‌మోహన్ ఒక స్వెటర్ తొడుక్కుని కుర్చీలో కూర్చుని ఏదో చెప్తున్నాడు అతనిముందు ఎన్నో చిత్రపటాలు నేలమీద పరిచిఉన్నాయి సుభద్ర అతని మాటలు వింటూ అప్పుడప్పుడు ఆ పటాలవైపు చూస్తోంది. చిత్రకళమీద మరొక ఉపన్యాసం జరుగుతోందని గ్రహించాను మేము రావటం చూసి మదన్‌మోహన్ జేబురుమాలు బయటికి తీసి ముక్కుచీదాడు

"పాపం బాగా జలుబు చేసింది ప్రసాద్‌గారూ! అన్నది సుభద్ర ఆమె మాటలలో కావలసినంత సానుభూతి ప్రతిధ్వనించింది.

"అయ్యో పాపం! అలాగా ... అది సరేగాని సుభద్రా! నీతో ఒక విషయం చెప్పాలి ఓసారి ఇటొస్తావా ?" అని ప్రసాద్ ఆమెను పక్కనేఉన్న హాలులోకి తీసుకు వెళ్ళాడు నేను మదన్‌మోహన్ అక్కడ మిగిలిపోయాం

"జలదోషం తీవ్రంగా ఉన్నదండి ?" అని నే నడిగాను

"ఊ!" అని మూలిగి మదన్‌మోహన్ ముఖం అటు తిప్పేసుకున్నాడు అయినా నిరుత్సాహపడక "మందు పుచ్చుకోండి లేకపోతే జ్వరంలోకి దింపగలదు" అని సంభాషణ కొనసాగించాను అతను మళ్ళీ మూలిగితే, నాతో మాట్లాడటానికి ఇష్టపడటంలేదేమో ననుకున్నాను

కొంతసేపటికి ప్రసాద్, సుభద్ర లిద్దరూ తిరిగి వచ్చేశారు ప్రసాద్ ముఖం తేలవేసికొని ఉన్నాడు సుభద్ర కోపంగా కనిపించింది

"ఇందాకేదో చెప్తూంటే మధ్యలోవెళ్ళిపోయా, క్షమించండి!" అన్నది సుభద్ర మదన్‌మోహన్‌తో అతను వెంటనే ప్రారంభించాడు "అన్ని కళలలోనూ చిత్రకళ పవిత్రమైనది కేవలం భౌతికంగానేకాక " ప్రసాద్ సంజ్ఞ చేయుటంతో ఇద్దరం అక్కడ్నుంచి నిష్క్రమించాం 'ఏమైంద'ని అడిగాను

"నువ్వన్నంత పనీ జరిగింది! మూర్యారావు సంగతి తనతో ప్రస్తావించవద్దంది విన్న జరిగిన దానికి మూర్యారావుమీద కోపం తెచ్చుకోటం అనవసరమేమో నన్నాను 'పాపం అతని స్వభావమే అంత' అతన్నని లాభంలేదంది"

"కనకపు సింహాసనమున పద్యం ఒకటి చదవలేదన్నమాట" అన్నాను

"ఏమిటీ ?" అని ప్రసాద్ అడిగాడు

"ఏంలేదు ఏదో గుర్తుకివస్తే "

"ఇదేదో మన ప్రాణంమీదకే వచ్చేట్లుంది పోనీ మూర్యారావుకీ చెప్పి చూస్తా! సుభద్ర కాకపోతే వేరే అమ్మాయే దొరకదా వాడికి ?" అన్నాడు ప్రసాద్ విచారంగా

నేను మాట మార్చడానికని "సరేలే కాని వెంకటరత్నంగారి కుక్క సంగతేం చేశావ్ ? అదీ కాక నే నిక్కడింకా ఎన్ని రోజులుండగలన్ ? రేపు రామిరెడ్డిగారిదగ్గర్నుంచి దాన్ని తీసుకుని మెయిలుకెళ్ళిపోతా ఏ అవస్థ నువ్వు పడు" అన్నాను

టీచరు:-ఓ రే రా ము ఈ వాక్యము హిందీలోనికి మార్చి చెప్పరా!

రాము:-ఏమిటి సార్!

టీచరు:-తాజమహాల్ పాలరాతితో కట్టబడింది

రాము:-తాజ్‌మహాల్ దూద్ కా పత్థర్ సే బనా హువా హై!

వి పాండురంగయ్య (నల్లగొండ)

"పరిస్థితి ఎంత ప్రమాదంగా ఉందో నీ కర్థమైనట్లులేదు మూర్యారావుకి నే నిచ్చిన సలహా దంతా ఏమిగాను ? —అదిగో వాడే వస్తున్నాడు"

నిజంగానే మాకొక వంద గజాల దూరంలో మూర్యారావూ, రంగారావుగారబ్బాయి అప్పారావూ కనిపించారు "లేయ్! మూర్యారావ్!" అని ప్రసాద్ అరిచాడు కాని వాళ్ళిద్దరూ ఎందుకో అమాంతంగా తోటలోకి త్వరత్వరగా నడుచుకుంటూ వెళ్ళి మాయమైపోయారు ప్రసాద్ వాళ్ళు వెళ్ళినవైపొకసారి ఉరిమిచూసి కోపంగా తన కాలి కెదురుగాఉన్న రాయి నొక తన్ను తన్నాడు.

"అదికాదు వెంకట కృష్ణారావు! మనమిలా చేతులు కట్టుకూర్చుంటే లాభంలేదు ఏదైనా ఉపాయం పన్నాలి ఈ "ఆర్టిస్టుగాడి పని పట్టించాలి వీడి బండారం బయట పెట్టాలి వాడెటువంటిదద్దమ్మో నిరూపించాలి"

"ఎలా ?" ప్రసాద్ మాట కడ్డమొస్తూ అడిగాను

"ఎలాగా ? ఆ ఎలాగో అలా! మనం తలచుకుంటే ఇదో లెక్కకాదు పందొమ్మిదొందల నలభై ఆరులో మా వాడొకడు ఆడనని అలిగి కూర్చుంటే గొడుగుపెట్టి నెత్తిమీద కొట్టాం గొడుగు విరిగినా వాడికి బుద్ధొచ్చింది ఇంకోసారి "

ఇంకోసారి ఏం జరిగిందో తెలుసుకునే అవకాశం లేకపోయింది మా వెనుక పెద్ద టపాకాయ పేలిన శబ్దం వినిపించింది వెంటనే వచ్చినవైపు పరిగెత్తాను సుభద్ర మదన్‌మోహన్‌లు ఇంతకు ముందు కలుసుకున్న వరండాలో హైస్థాయిలోనున్న గొంతుకలు వినిపించాయి

అక్కడ దృశ్యంచూసి ఆగిపోయాం మదన్‌మోహన్ ఒళ్ళు దులుపుకుంటున్నాడు సుభద్ర తీ అప్పారావు రెక్క పుచ్చుకుని కొట్టబోతోంది మూర్యారావు అతన్ని విడిపించడానికి ప్రయత్నిస్తున్నాడు

"ఏం జరిగింది ?" అని ప్రసాద్ ఆత్రంగా అడిగాడు అప్పారావేదో చెప్పబోతే సుభద్ర "ఛీ నోరు మూసుకో సిగ్గు లేకుండా" అని గదమాయించింది

మూర్యారావు "పాపం వాడేంచేస్తాడు టపాకాయ వెలిగించటంలో తెలీక చేతిలోనే పేల్తుందని చప్పున విసిరేస్తే అదొచ్చి ఇక్కడ పడింది పాపం ఆర్టిస్టుగారు దడుసుకున్నారా ? సుభద్ర ఇదేం తెలుసుకోకుండా బయట నుంచున్నవాడ్ని ఇక్కడికి లాకొచ్చింది" అని తాపీగా చెప్పాడు

"నా కన్నీ తెలుసు పాపం మదన్‌మోహన్‌గారు కుర్చీలోంచి క్రిందపడిపోయారు నేనే అదిరిపోయా" అన్నది సుభద్ర కోపంగా మదన్‌మోహన్ మా అందరివంకా గంభీరంగా చూసి నిష్క్రమించాడు సుభద్ర ఏదో చెప్తుంటే కూడా వినిపించుకోలేదు అప్పారావీ అదను చిక్కించుకుని పారిపోయాడు మదన్‌మోహన్‌వెంట సుభద్రా

ఆమె వెంట సూర్యారావు అదృశ్యమయ్యారు.

* * *

ఆ సాయంత్రం వెంకటరత్నంగారి కుక్కని సేకరించేందుకు రామిరెడ్డి ఇంటికి వెళ్ళాం ఆయన వద్దగాఉన్న చిన్న కుక్కపిల్ల నొకదానిని చూపి వెంకటరత్నంగారి కివ్వబోయేదదే నన్నాడు అది మమ్మల్ని చూడగానే ఒకసారి 'గుర్ర్' మన్నది తర్వాత ఆయన కొప్పడేవరకూ మొరగటం మానలేదు

"మొరిగే కుక్క మాత్రమేకాదు కరవటం కూడా అలవాటుంది" అన్నారు రామిరెడ్డిగారు చిరునవ్వుతో

"ఇంత చిన్న కుక్కా !" ప్రసాద్ ఆశ్చర్య పడ్డాడు

"ఊరికే చెప్పాను కొందరికి కుక్కలంటే భయం మీకు లేదనుకో—ఏమండీ వెంకటకృష్ణారావుగారూ ?"

"అదేంలేదు, రేపు నేనే తీసికెళ్తున్నా" అన్నాను

"రేపే ? రెండు మూడు రోజాలుండరా ? మూడు రోజులవరకూ దాన్ని పంపటానికి వీల్లే దని డాక్టరన్నాడే ఇంజెక్షన్లేవో ఇస్తున్నాడు

"అయితే ప్రసాద్ తీసుకొస్తాడు నేను రేపే పోతా" అన్నాను నేను

"చూద్దాంలేవోయి అవతల చస్తూంటే ఇదేదో పెద్ద సమస్యలాగ చెప్తావు" అని ప్రసాద్ విసుక్కున్నాడు

"పోనీ అంతదాకా మీతోటలోకి తీసుకుపొండి అలవాటైనా అవుతుంది డాక్టర్ని అక్కడికే వచ్చి ఇంజక్షనివ్వమంటాను"

రామిరెడ్డిగారి సూచన ఆమోదించాం కుక్కపిల్లకి బెల్ట్ తగిలించి ఎందుకైనా మంచిదని మూతికి చిక్కంవేసి మా వెంట తీసికెళ్ళాం అల్లరి చేస్తే కొప్పడి కోర్లో ఒక మూల కూర్చోపెట్టాం

అప్పారావు కుక్కపిల్లని చూచి చాలా సంబర పడ్డాడు ఆ రెండు మూడు రోజులూ తన దగ్గరే ఉంచుకోనిమ్మని కోరాడు మేమూ అడ్డు చెప్పలేదు

మదన్‌మోహన్ తన గదిలోనే విశ్రాంతి తీసుకుంటున్నాడేమో మా కంట బడలేదు సూర్యారావు బాగా దిగాలుపడిపోయాడు ప్రసాద్ మళ్ళీ ఏదో చెప్పబోతే ముఖం చిట్లించుకుని అక్కడనించి వెళ్ళిపోయాడు సుభద్ర ఆ పూళ్ళోనే తెలిసినవాళ్ళింటికి వెళ్ళి రాత్రి భోజనమయిన తర్వాత గాని రాదని అప్పారావు చెప్పాడు

నాకా రాత్రి అర్జంటుగా వూరికి రావలసిందని టెలిఫోను వచ్చింది అధైర్యపడొద్దని ప్రసాద్‌ని మందలించి వచ్చేప్పుడు వెంకటరత్నంగారికుక్కని తీసుకురావలసిందని కూడా చెప్పి తెల్లవారి బండిలో మావూరు వెళ్ళిపోయాను అక్కడనించి అత్యవసరంగా ఢిల్లీ వెళ్ళవలసి వచ్చింది

* * *

ప్రసాద్ అంతకుముందే రెండు మూడు సార్లువచ్చి వెళ్ళాడనీ, తను కూడా అవసరంగా మద్రాసు వెళ్ళవలసి వచ్చిందని చెప్పిడ , తిరిగి వచ్చింతర్వాత తెలుసుకున్నాను. వెంకటరత్నంగారింటికి టెలిఫోను చేశాను తన కసలు కుక్క అందనే లేదని ఆయన చెప్పాడు ప్రసాద్ తన కసలు కనిపించనే లేదన్నాడు ఆశ్చర్యం వేసింది ప్రసాద్‌కి ఉత్తరంరాసి కనుక్కుందామా అనుకున్నాను వారం రోజుల్లో వస్తాడుకదా అని వూరుకున్నాను

ఒకరోజు ప్రసాద్ దగ్గిరనుంచి పెద్ద ఉత్తరం వచ్చింది ఆత్రంగా చింపి చూశాను

డియర్ వెంకటకృష్ణారావు,

అసలు ఉత్తరాలే రాయని నేను నీ కింత పెద్ద ఉత్తరం ఎలా రాయగలిగానో అనుకుంటూ ఉండి ఉంటావు నే నిక్కడనుంచి మరో నెలరోజులదాకా రాకపోవచ్చు అంతవరకూ ఆగలేక రాసేస్తున్నా !

నువ్వు పొద్దున్నే ఆరు గంటలకే వెళ్ళిపోయావు ఎనిమిదింటికి రంగారావు బావగారు శ్రీధరరావుగారు అనుకోకుండా వచ్చారు ఆయన నీకు తెలిసుండదు ఆరడగుల పైచిలుకు, రెండువందల పౌన్ల బరువున్నా చాలా నెమ్మది మనిషి కవులూ, కళాకారులూ, అందులో చిత్రకారులూ అంటే వల్లమాలిన అభిమానం మదనమోహన్ చిత్రాలన్నీ చూడాలన్నాడు సాయంత్రం ఆయనకోసం అని పెద్ద హాలులో మదన్‌మోహన్ చిత్ర ప్రదర్శనం ఏర్పాటు చేశాడు హాలు చుట్టూ వాటిని అమర్చాడు సూర్యారావు రోజంతా కనిపించలేదు అప్పారావుకి కుక్కపిల్లతో సరిపోయింది. సుభద్ర శ్రీధరరావుగారు వీరిద్దరే ప్రేక్షకులు నాకు మనస్సు సరిగాలేక బయటికి వచ్చేశాను వరండాలో కొంచెం సేపు నుంచొని విసుగేసి తోటలోకి వెళ్ళాను మనం మొదట చూసిన ఫౌంటెన్ దగ్గిర సూర్యారావు కనిపించాడు

నన్ను చూడగానే ఇక తనని విసిగించి లాభం లేదన్నాడు సుభద్ర సుఖమే తన ఆశయం కాబట్టి ఆమెకోసం తను త్యాగం చేయటానికి నిశ్చయించానని తెలియజేశాడు నేను చెప్పేది వినిపించుకోకుండా వెళ్ళిపోయాడు నేను కూడా విసిగిపోయి బెంచీమీద కూర్చున్నాను

"ప్రసాద్‌గారూ !" అన్న అరుపు విని ఉలిక్కిపడి చూశాను అప్పారావు రొప్పుకుంటూ వచ్చి 'టైగరిటొచ్చిందండీ' మీరు చూశారా?" అనడిగాడు

"టైగరా?" అన్నాను.

"అరే ! టైగర్ టైగర్" అంటూ ఈల వేసుకుంటూ వాడు వెళ్ళిపోయాడు అసలే ఖర్రెత్తిఉన్న నాకు టైగర్‌కోసం వెతికితే సూర్యారావు వ్యవహారం మర్చిపోవచ్చునని "నే కూడా వస్తానాగ"మన్నాను ఇద్దరం వెతకటం ప్రారంభించాం ఒక తోటమాలి కుక్కపిల్ల రాజాగారి భవంతిబైట పరుగెత్తటం చూశానన్నాడు. అటు నడిచి వెళ్ళాం భవంతి సమీపిస్తూ ఉండగా లోపలనుంచి కుక్క మొరగటం వినిపించింది. అప్పారావొక్కగంతేసి ముందుకు పరుగెత్తాడు. అదే సమయంలో సూర్యారావు కూడా అటొస్తున్నాడు కుక్క మొరగటం విని ఒకసారి తలెత్తి దాచేశాడు ఇంతలో అరుస్తున్న స్త్రీకంఠం కూడా వినిపించింది అంతే వాడులోపలికి దౌడు తీశాడు. వాడివెంట నేనూ వెళ్ళా

అందరికన్నా ముందు సూర్యారావు హాలులో ప్రవేశించాడు లోపల దృశ్యం నాకాశ్చర్యం కలిగించింది హాలు మధ్య కుక్కపిల్ల — టైగర్ కూర్చుని మొరుగుతోంది ఒక కుర్చీమీదికి ఎక్కి శ్రీధరరావు 'ఉస్ ఉస్' అంటున్నాడు. సుభద్ర ఒక పెద్ద బల్లమీద నుంచునిఉంది. మదనమోహన్ అదే బల్లమీద ఆమె వెనుక నక్కి భయంగా టైగర్‌వైపే చూస్తున్నాడు

సూర్యారావు "టైగర్" అని అమాంతంగా గర్జించాడు అప్పారావు కూడా "నోనో" టైగర్ అన్నాడు అది పాపం మొరగటం ఆపి వీరివైపు తిరిగి తోకాడించుకుంటూ వచ్చేసింది సర్వారాయుడు దాన్ని ఎత్తుకున్నాడు

నేను శ్రీధరరావుగారు కుర్చీ దిగటానికి సాయపడ్డాను సూర్యారావు సుభద్రను బల్లమీదనుంచి దింపటం గమనించాను మదనమోహన్ తర్వాత దిగాడు

"నాకు కుక్కలంటే భయం ! చిన్నప్పుడు నన్నొకటి కరచింది" అన్నారు శ్రీధరరావుగారు మొహంమీది చెమట తుడుచుకుంటూ

"అబ్బే దానిదేముందిలెండి" నేనన్నాను

అది నన్ను కరవబోతే దాన్నించి బల్లమీది కెక్కి నుంచున్నాను" సుభద్ర మదనమోహన్ వైపు చూస్తూ అన్నది

అతను "నాకూ భయంవేసింది ఏంచేయాలో తెలీక మీరు బల్లమీదికెక్కడంచూసి నేను అనుసరించాను" అన్నాడు సన్నగా చిరునవ్వు విసిరాడు కాని గొంతుకలోని భయం దాచుకోలేకపోయాడు.

"అవును గమనించాను" అన్నది సుభద్ర. "పెద్ద ప్రమాదం తప్పించుకున్నా"

శ్రీధర్‌రావుగారూ నేనూ కలిసి బయటికెళ్ళాం గంట సేపటి తర్వాత సూర్యారావు నా దగ్గరికి వచ్చాడు తన సమస్య పరిష్కారం అయిపోయిందన్నాడు సుభద్రకు మదనమోహన్ భీరుత్వం కనువిప్పయిందిట సూర్యారావు టైగర్‌ని అంత ధైర్యంగా, సాహసంగా ఎదుర్కొనటం ఆమెను కదిల్చివేసిందిట ఎప్పుడు కావలిస్తే అప్పుడు వచ్చి ప్రాక్టీసు ప్రారంభిస్తానన్నాడు కాని కుక్కపిల్ల తన కిప్పించాలని షరతు పెట్టాడు


మదనమోహన్ ఆ సాయంత్రం బండికి వాళ్ళవూరికెళ్ళిపోయాడు కుక్కపిల్ల విషయమై వెంకటరత్నంగారికి నచ్చచెప్పగోరుతాను"

ప్రసాద్ ★

పంతులుగారు.—ఏం వోయ్ శర్మా! నీ పెళ్ళికి మీ ఆఫీసులో ఏమిచ్చారు?

శర్మ -వారం రోజుల సెలవు.

పోలు లక్ష్మారెడ్డి (పెడన)



విశ్వకాంతి వారి "విశ్వాస స్త్రీ"లో పుష్పలత, ఆనంద్



విశ్వకాంతి వారి విశ్వాస స్త్రీ లో పుష్పలత.

చిత్ర సమీక్ష :

"కొండవీటి సింహం కుక్కని గుర్రాన్ని ఎందుకు పెంచుతున్నాడో ఇప్పుడుతెలిసింది మానవుడి ఎంగిలి తిన్నా అవి బ్రతికున్నంతకాలం విశ్వాస పాత్రంగా ఉంటాయి కొండవీటి అధిపతి ముద్దుకృష్ణ భూపతి తనకు ద్రోహం తలపెట్టిన భైరవునితో అన్నమాట లివి ఈ నమ్మికనే ధృవపరుస్తూ పిల్లి సంత ఎక్కువ నిడివి ఆ శునకాశ్వద్వయంపైనే వెచ్చించి దేవర్ ఫిలింస్‌వారు తమిళంలో నిర్మించిన కొంగునాట్టు తంగం చిత్రాన్ని విశ్వకాంతి ఫిలింస్‌వారు విశ్వాసస్త్రీగా తెలుగులోకి తర్జుమా చేశారు మహాసిన్ థియేటర్లో ఈ చిత్రాన్ని విడుదలకు పూర్వం ప్రత్యేకంగా ప్రదర్శించారు

కథ జానపద సాంఘికం కొండవీటిసీమను పరిపాలించే ముద్దుకృష్ణ భూపతి (ఎం ఆర్ రాధ) కట్టుకున్న భార్యను విడిచి విలాసవతి అముద (జయలక్ష్మి) తో కాలం గడుపుతుంటాడు ఆయన అసలు భార్య (పండరీబాయి) ని ముద్దుకృష్ణప్పతో కలపాలనే ప్రయత్నంలో సేవకుడు ప్రాణాలు పోగొట్టుకుంటాడు ఆ సేవకుని అండ ముద్దుకృష్ణప్ప కుమార్తె రత్నం (పుష్పలత) ఆ భూపతి ఆయన భార్యను ఏలుకునేట్లు ప్రయత్నిస్తానని శపథంచేసి కొండవీటి సింహం అనే పేరుతో ముసుగు వేషంలో భూపతిని కలుసుకుంటుంది భూపతి సైనికులు దివాన్ రాజవీర నాయకత్వాన కొండవీటి సింహాన్ని చంపాలని రావటం ప్రమాదంలో ఉన్న రాజవీర (ఆనంద్) ను కొండవీటి సింహం రూపంలో ఉన్న రత్నం రక్షించటం జరుగుతుంది భూపతిపై ముసుగు వీరునికి ఉన్న ఆగ్రహానికి కారణం తెలిసిన రాజవీర తన దివాను పదవిని వదలి భూపతిని దూషించి రత్నం నివాసం చేరుతాడు భూపతి సైనికుల వాతబడ్డ రత్నాన్ని రక్షించి నివాసం చేర్చే సమయంలో కొండవీటిసింహం స్త్రీ అని రాజవీర తెలుసుకోవటం జరుగుతుంది రత్నంతో కలిసి తాను భూపతినుంచి విలాసవతిని వేరుచేయాలని నిశ్చయించుకుంటాడు

కొండవీటి సింహాన్ని పట్టుకోలేని అముద కసితీరక సైన్యాధిపతి భైరవుని సహాయం ఉళ్లను దోపిడీ చేయించి ఆ నేరాన్ని కొండవీటి సింహంపై తోసివేయాలని ప్రయత్నించి పరాభవం పొందటం జరుగుతుంది

రాజవీరకు రత్నానికి మధ్య ప్రేమలత చిగురించి పుష్పించబోయే సమయంలో రత్నం తల్లి లక్ష్యపెట్టక లేని ప్రతిజ్ఞలు చేసినందుకు రత్నాన్ని రాజవీరను మందలించటం విజయం సాధించిగాని తిరిగి రానని రాజవీర మారువేషంలో భూపతి ఆస్థానాని కెళ్లటం జరుగుతుంది ఈలోగా రత్నం మామూలు మారువేషంలో భూపతిని కలుసుకొని ఆయనభార్యను తిరిగి స్వీకరించి ఏలుకోమని బలవంతం చేయటం జరుగుతుంది సేవకునితో లేచిపోయిన భార్యను తిరిగి ఏలుకోటం అసాధ్యమని చెప్పగా విన్న మనస్కయ్యై తిరిగి పోతుంది పోస్యగాని రూపంలో ఉన్న రాజవీర చెప్పిన సలహా విని ముద్దుకృష్ణ భూపతి అముద భైరవులు మాట్లాడుకుంటున్న ప్రదేశానికి వెళ్తాడు


తన ఆనందానికి అడ్డువస్తున్న పట్టమహిషిని చంపించాలని ప్రయత్నించావని, కాని విశ్వాసపాత్రుడైన సేవకుని సహాయంవల్ల రాణి ఆమె కుమార్తె బ్రతికి బయటపడ్డారనీ రాణి సేవకునితో లేచిపోయిందని ప్రచారంచేసి భూపతి మనస్సు విరిచాననీ అముద భైరవునితో చెప్తుంది ఈ మాటలు విన్న భూపతి అముదను దూషించి బంధించాలని ప్రయత్నించటం తత్ఫలంగా తానే తన సేవకుడు మాత్ర పోస్యగాని రూపంలో ఉన్న రాజవీరతో సహా బంధితులు కావటం వారిని రక్షించేందుకు రత్న మారువేషంలో వచ్చి వారిని రక్షించి భూపతిని తనవెంట తీసుకుపోవటంజరుగుతుంది ఈలోగా బదమరచిన రాజవీరకు భైరవుని సైనికులకు మధ్య యుద్ధం జరుగుతుంది భూపతి సేవకుడు మాత్ర (రాజగోపాల్) జనాన్ని రెచ్చగొట్టి భైరవుని సైనికుల్ని బంధింపజేస్తాడు పారిపోతున్న అముదను భైరవుని రాజవీర వెంటాడుతాడు దారితో అముద భయోద్రేకం వల్ల మరణిస్తుంది భైరవునితో రాజవీర పోట్లాడి చంపివేస్తాడు

రత్నంతో ఆమె నివాసానికి వెళ్లిన ముద్దుకృష్ణ భూపతి తన భార్యను చూచి ఆనందిస్తాడు రత్నం తన కూతురేనని గ్రహిస్తాడు రత్నం రాజవీరల వివాహంతో కథ ముగుస్తుంది

కథ అటు జానపదం ఇటు సాంఘికం కాకుండా ఉంది చిత్రనిర్మాణంలో అసలు నిర్మాతలే తగినంత శ్రద్ధ చూపించలేదనిపిస్తుంది ముద్దుకృష్ణప్ప గృహంబైట విద్యుత్తీగెలు విద్యుద్దీపాల్లాంటివి కనిపిస్తాయి లోపల మాత్రం పురాతన రాజరికపు అలంకరణలు మాత్రం కన్పి



"విప్రవస్త్రి"లో పుష్పలత




వరలక్ష్మీ వ్రతం లో సత్యనారాయణ ప్రభృతు

స్తాయి విద్యుద్దీప యుగంలో కత్తులు కటా ర్లతో జమీందారుకు కొంత సేన లాంటివి ఉండడం న్యాయస్థానాలంటూ లేకపోవటం కొంత వింత కల్గిస్తుంది

చిత్రం చూస్తున్నంతసేపు నోరుగల మానవు లకు నోరులేని జంతువులకు విశ్వాసంలో గల తేడాను నిరూపించటమే నిర్మాతల లక్ష్య మనిపి స్తుంది కథకు నాయికా నాయకులు రత్నం రాజవీరులే అయినా ప్రాధాన్యం శునకాశ్వాల్కే అని ఎవరైనా అనుకున్నా తప్పులేనంత నిడివిని వాటి ఘనకార్యాల ప్రదర్శనకు వెచ్చించటం జరి గింది అక్కడక్కడా మానవుల నటనకన్నా కూడా వాటి నటనే బాగా ఉంది నోరులేని జంతువులకు అంత చక్కటి శిక్షణ ఇచ్చి ప్రదర్శించిన తమిళ చిత్ర నిర్మాతలను నిజంగా ప్రశంసించాలి నాయికా నాయకులుగా పుష్పలత ఆనంద్ కథో చితంగా నటించారు

జూనియర్ సముద్రాల మాటలు సొంపుగా సాగాయి ఆధునిక పద్ధతులకైన కొన్నివిను ర్మలు కూడా చూపించారు కథకులు సీనియర్ సముద్రాల వ్రాసిన పాటలు పామర్తి సంగీత నిర్వ హణంతో ఎసందుగా మేళనం పొందాయి

తర్జుమా విషయంలో నిర్మాతలు తగినంత శ్రద్ధ చూపలేదేమో అనిపిస్తుంది ఒక పాత్ర సంభాషణలను ఒకరిచేత చెప్పించినప్పుడు పాడినా ఆ గాత్రంతో సరిపోగల వ్యక్తినే గాయకునిగా నియమించటం సహజం ఒకేపాత్రకు ఇద్దరి చేత పాటలు పాడించటంవల్ల రాజాపాత్ర సంభాష ణలు చెప్పినప్పుడు తరువాత అదే పాత్రకు ఘంట సాల పాట పాడినప్పుడు కలిగిన వైరుధ్యం




విప్రవస్త్రి'లో ఒకదృశ్యం

స్పష్టంగా కన్పించింది పాత్రకు సంభాషణలు చెప్పే గాత్రానికి దగ్గరిగా ఉండే గాయకుని ఎన్నికకు సామాన్య చిత్రాల్లో కన్న తర్జుమా చిత్రాలలోనే ఎక్కువ విలువుంటుంది ఆ అవకాశాన్ని నిర్మాతలు సరిగా వినియోగించుకోలేదేమో అనిపించింది ఇక మంచైనా నిర్మాతలు ఈ పద్ధతి నుపయోగిస్తా రేమో—

ఏవో ఇలాంటి లోపాలు సాధారణంగా ప్రతి తర్జుమా చిత్రానికుండేవి ఒకటి రెండు ఉన్నా చిన్నచిన్న లోపాలకే చిత్రాలు అపజయం పొందే రోజులివి కావు గనుక పుష్కలమైన ప్రకృతి దృశ్యాలు కత్తి యుద్ధాలు శునకాశ్వ చాకచక్యాలు ప్రదర్శిస్తూ అన్నివిధాలా నాడియా — జాన్కా వాస్ స్టంటు చిత్రాలను జ్ఞప్తికితెచ్చే ఈ విప్రవస్త్రి నిర్మాతలకు డబ్బు ప్రేక్షకులకు కాలక్షేపం కలిగించవచ్చు

"నాగరాజ్"



కాంతతో

ఉయ్యాలో వుంచి వూపరాదా!

ఎత్తుకొని నిలిచేవు ఎంతసేపు!

అంజలీదేవి

వార్తా ఖ ర ణం

ఆ వ్యక్తి అల్లరి చిల్లరిగా తిరిగే రకం అన్న గారు చేసిన అన్యాయాలవల్ల చిన్న తనానే ఇల్లు వదలి అందరి జేబులూ పద్మాలుగేళ్ళపాటు కాయ్ రాజా కాయ్ అంటూ కొట్టేస్తూ తిరిగిన వ్యక్తి అయితే మనస్సు వెన్నకన్న మిన్న ఈ అల్లరిరాజా రాజా తాను కొట్టేసిన మనీపర్సుతో ఒక ఫోటోను అన్నగారుగా గ్రహిస్తాడు అన్నగార్ని కల్సుకోవాలని ఎంతో ఆశతో ఇంటికి వస్తాడు ఆ అన్న రఘు ఈ వ్యక్తిని గుర్తుపట్టినా పట్టనట్లు నటించి అవమానిస్తాడు—ఈ సన్నివేశాన్ని రాజశ్రీ ప్రొడక్షన్స్‌వారు ఇటీవల గోల్డెన్ స్టూడియోలో చిత్రీకరించారు ఇందులో రఘుగా కాంతారావు రాజాగా నాగేశ్వరరావు పాల్గొంటున్నారు శ్రీ పి రావ కృష్ణారావు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో ఇంకా రేలంగి నాగభూషణం రాజసులోచన గిరిజ దేవిక నటిస్తున్నారు ఇందులో శ్రీ నాగభూషణానికి ప్రముఖపాత్ర వుందట చిత్రానికి సంగీతం ఘంటసాల రచన: సముద్రాల జూనియర్) పాటలు సముద్రాల కొసరాజు, ఆరుద్ర అలంకరణ పీతాంబరం ఛాయ కమాల్ ఘోష్

ఇంతవరకు చిత్రం 6 రీళ్ళవరకు తయారైంది ఈ చిత్రానికి ఇంకా పేరు పెట్టలేదు తమిళ నాటకం రక్తపాశం ఈ చిత్రానికి ఆధారమట ఈ కథే వాలరోజాల క్రింద భాయిభాయి అనే చిత్రంగా తయారైంది

నూతనచిత్రం ఖైదీ నెం 911 కు విరలాచార్య దర్శకత్వం

వరలక్ష్మీవ్రతాన్ని విజయవంతంగా నిర్మించిన దర్శక నిర్మాత శ్రీ బి విఠలాచార్య మోడరన్ థియేటర్సువారి కొత్త చిత్రానికి దర్శకత్వం వహించబోతున్నారు

హిందీలో ఖైదీ నం 911 తమిళంలో కైది కన్నాయిరం గానూ ప్రజాదరణ పొందిన చిత్ర కథను తెనుగులో మోడరన్ థియేటర్సువారు నిర్మిస్తున్నారు ఈ చిత్రానికి శ్రీ విఠలాచార్య దర్శకత్వం వహిస్తారు

ప్రోత్సాహికులకు మరింత ఉత్సాహం కల్పిస్తూ వార్ని పైకితీసుకురావాలని ప్రయత్నించే శ్రీ విఠలాచార్య ఈ చిత్రంలో మరికొన్ని కొత్త ముఖాలను పరిచయం చేయగలరని ఆశించవచ్చు

నటీనటుల ఎన్నిక ఇంకా పూర్తి కాలేదని తెలుస్తోంది

నవీనచిత్రావారి సవతికొడుకు

జయరాం ప్రొడక్షన్స్‌వారు తమ సంస్థ పేరున్ను నవీన చిత్రగా మార్చారు వీరు నిర్మిస్తున్న సాంఘిక చిత్రానికి సవతి కొడుకు అని పేరు పెట్టారు ఇంతవరకు 8 రీళ్ళకుపైన తయారైంది ఇంతవరకు మూడు పాటలు చిత్రీకరించారు

యువ దర్శకుడు వై రంగారావు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో యన్ టి రామారావు రేలంగి గుమ్మడి సి యస్ ఆర్ జానకి గిరిజ వాసంతి హేమలత ప్రభృతులు నటిస్తున్నారు ఈ చిత్రానికి సంగీతం టి వి రాజు ఛాయ: జానకిరాం కళ జయరామరెడ్డి కూర్పు కె సత్యం నృత్యం వి జె శర్మ రచన బైరాగి

నవంబరులో చిత్రాన్ని విడుదల చేయాలని నిర్మాతల ప్రయత్నం



రఘురాం ప్రొడక్షన్స్‌వారి తండ్రులుకొడుకులులో చలం.

భక్తిసమాచార చిత్రం 'భద్రాచల సీతారామ కళ్యాణం'

ఎవడబ్బ సొమ్మని రామచంద్ర
కులుకుచు తిరిగేవు —

ఈ మాటలు భద్రాచల సీతారామాలయ నిర్మాత కంచర్ల గోపన్న అన్నవి. ఆ మహామనిషి అనన్య సామాన్య భక్తికి నిదర్శనంగా భద్రాద్రిలో వెలసిన సీతారాములకు కళ్యాణోత్సవాలు ఈనాటికీ మహా వైభవంతో జరుగుతున్నాయి. ఉత్సవాల కార్యక్రమం వేడుకలు దర్శనీయ ప్రదేశాలు వీటన్నిటితో మంచి సంగీతం కూర్పుతో కళ్యాణరావ్ అండ్ కె. ఎస్. ప్రకాశ ఎస్. దురారావు నిర్మించిన భద్రాచల సీతారామ కళ్యాణోత్సవాలు అన్న సమాచార చిత్రాన్ని (డాక్యుమెంటరీ) ఇటీవల విడుదలకు పూర్వం శ్రీవ్యూ పారడైజ్ లో ప్రత్యేకంగా ప్రదర్శించారు.

వాస్తవానికి ఇది అన్ని సమాచార చిత్రాల్లాంటిదే. ప్రభుత్వ సమాచార చిత్రాల్లో ఒక నిముషం చూడగలిగితే ఈ చిత్రంలో శ్రీరామ నవమి లాంటి నేత్ర ర్వపం ముక్తిదాయకన్న



శ్రీ భవవారి భికారిరాముడులో రమణారెడ్డి, కాంతారావు



సావిత్రిఫిలింస్ వారి సాంఘికచిత్రంలో కాంతారావు సావిత్రి


అయినవుత్సవాన్ని ఈ ఇరవై నిముషాలు చూపి అవతరిస్తాం

అమరజీవి పొట్టిశ్రీరాములు అంతిమయాత్రన్ని తయారైన సమాచార చిత్రం తర్వాత ప్రయివేటు రంగంలో సమాచార చిత్రాల్నింటిని తయారుకాలేదు అందరు చలనచిత్ర నిర్మాతల మాదిరే తెనుగువారు కూడా ఉత్తమ సమాచార చిత్రాలు నిర్మించటంలో తీసిపోరని నిర్మాత దర్శకుడు శ్రీ ఎస్ దుర్గారావు నిరూపించారు ఈ సమాచార చిత్రానికి సంగీతం ఎస్ రాజేశ్వరరావు వ్యాఖ్యాన రచయిత ఇంటూరి వెంకటేశ్వరరావు, వ్యాఖ్యా. ఎ. వి. సుబ్బారావు (జూనియర్) ఛాయ అజిత్‌కుమార్ శబ్దగ్రహణం : వాల్కస్టూడియో: ఫిల్మ్‌సెంటర్

ముందు ముందు శ్రీ దుర్గారావు ఇంకా మంచి మంచి సమాచారం చిత్రాలు ప్రయివేట్ రంగంలో నిర్మిస్తారని ఆశించవచ్చు

ప్రే మ కాను క

ప్రాతపని పూర్తవుతోంది త్వరలో సెట్ మీదకు వెళ్లేందుకు నిర్మాత శ్రీ డి పి నాయుడు ప్రయత్నిస్తున్నారు కథా రచయిత శ్రీకృష్ణ ఈ చిత్రంలో కొందరు నూతన నటీనటులు పరిచయం కాగలరని తెలుస్తోంది. ★



విజయావారి జగదేక వీరునికథ లో సి యస్. ఆర్ రాజనాల విజయలక్ష్మి

కథ కాని కథల రచయితలకు

వి జ్ఞ ప్తి

రచయితలీశీర్షికకు కేవలం 'హాస్య సంఘటనల'నే పంపుతున్నారు. నిత్యజీవితంలో చిత్రవిచిత్రాలైన సంఘటనలెన్నో తటస్థిస్తూ ఉంటాయి వాటిని గురించి కూడ వ్రాస్తే బాగుంటుందని రచయితలకు మనవిచేసున్నాము.

మనము—మన రాష్ట్రం

(14-వ పేజీ తరువాయి)

రాష్ట్రంలో ఇతర పురపాలకసంఘాధ్యక్షులకు మార్గదర్శకమైన ప్రవర్తన కాబోదు

గుల్జార్‌హౌస్ ప్రాంతంలో వర్తకులపై జరిగిన లాటీఛార్జికి నిరసనగా శ్రీ నాయుడు క్రితం 29 న ఉపవాసం చేసినప్పుడు, అలా ఉపవాసం చేయడం సరైనపని కాదని భావించినవారు కూడా పోలీసులు (లాటీఛార్జికి తగిన కారణం ఉన్నట్లు స్పష్టమవుతున్నా) అతిగా ప్రవర్తించారేమోనని అనుమానపడ్డారు దరిమిలా శ్రీ నాయుడి అసలు ఉద్దేశ్యమేమిటో బయటపడింది వారు నిరసిస్తున్నది పోలీసుల లాటీచార్జిని కాదని, ఆక్రమణలను తొలగించాలన్న కార్పొరేషన్ ఉత్తర్వును, ఆ ఉత్తర్వునమలుజరప పూనుకొన్న కార్పొరేషన్ సిబ్బందినీ అని తేలిపోయింది తొలగించిన అరుగులు తిరిగి కట్టించి యివ్వాలని కమీషనర్‌తో ఆయన ఘర్షణ పడటమే ఇందుకు తార్కాణం

చట్టవిరుద్ధంగా వ్యవహరించే వర్తకులపై ఈ అవ్యాజప్రేమ, అనవసర ఆవేశం ఎందుకో తెలియదు వృత్తిరీత్యా శ్రీ నాయుడు వర్తకులా అంటే కాదు స్వయంకృషితో బాగా పైకి వచ్చిన న్యాయవాది, న్యాయశాస్త్ర విషయాలు తెలిసి ఉండవలసినవారు అయితే ఇంకా యువకులే అవడంచేత యువజనోద్యమంతో చిరకాల సంబంధం ఉండటంవల్ల ఆలోచనకన్నా, ఆవేశం పాలు కొంచెం ఎక్కువ ఉన్నట్లున్నది పదవీ బాధ్యతలు సంపూర్ణంగా గుర్తించినమీదటగాని ఈ వ్యత్యాసం చక్కబడదేమో

ఇక్కడ ఈ తగాదా కేవలం చట్టానికి, నిబంధనలకు సంబంధించినది వర్తకులు ఆక్రమించుకున్న స్థలంవల్ల ఇతరులకు ఇబ్బంది కలుగకున్నా, కార్పొరేషన్‌కు లాభం లేకపోయినా, వారట్లా ఆక్రమించుకోడానికి చట్టం సమ్మతించదు. కార్పొరేషన్ ఉత్తర్వులు అమలు జరపడం, చట్టం ప్రకారం తగుచర్యలు తీసుకోడం కమీషనర్ విధ్యుక్తధర్మం ఈ వ్యవహారంలో ప్రభుత్వం కమీషనర్‌నే బలపరుస్తుంది గాని మేయర్‌ను కాదు చట్టవిరుద్ధంగా వ్యవహరించే వారిని మేయర్ బలపరిస్తే, ఆయన కూడా చట్టాన్ని అతిక్రమించినట్లవుతుంది కార్పొరేషన్ స్థలాలు ఎవరు బడితే వారు ఆక్రమించుకోడం తన అభిమతమైతే, అందుకు కార్పొరేషన్‌ను, ప్రభుత్వాన్ని ఒప్పించి ఇప్పుడున్న నిబంధనను రద్దు చేయించుకోవచ్చు అంతేగాని చౌకబారు కీర్తికోసం, ఏదో సామాన్య రాజకీయ నాయకుడిలా ప్రవర్తించడం వ్యక్తిగతంగా తనకుగాని, తను అధిష్ఠించిన పదవికి గాని ప్రతిష్ఠ తెచ్చేది కాదు

అవసరమైతే పదవికి రాజీనామా ఇచ్చి, వర్తకులకు నాయకత్వం వహించి, తీసివేయించిన అరుగులను తిరిగి కట్టించుతానని శ్రీ నాయుడు శపథం చేశారు రాజీనామా యివ్వడం తేలికే కాని తీసివేయించిన అరుగులు తిరిగి కట్టించడం అంత తేలికైన పనికాదు కాంగ్రెస్‌పార్టీచే ఏకగ్రీవంగా ఎన్నికైనవారికి నన్ను ధీమా ప్రమాదకరం. ముక్కోపమైనా సహిస్తుంది గాని ... కాంగ్రెస్ సహించదు.

హరివంశం

(15-వ పేజీ తరువాయి)

మరియు విచిత్రమై, మరియు ఏకమై, మరియు అద్వితీయమై సార్థకత చెందుచున్నది

భవాన్ అక్షరమవ్యక్తం అచింత్యం గుహ్యముత్తమం
కూటస్థమకృతం కర్తృః సనాతనమనామయం
సాంఖ్య యోగేచయా బుద్ధిస్తత్వార్థ పరినిష్ఠితా
తాం భవాన్వేద విద్యాత్మా పురుషః శాశ్వతోధ్రువః
త్వం వ్యక్తశ్చ తథావ్యక్తస్త్రస్తః సర్వ మిదం జగత్

భవన్మయా వయందేవ భవానాత్మా భవాన్ప్రభుః

ప్రభువు మందహాసవదనారవిందుడై రథమును నడుపుచున్నాడు హృషీకములకు అధిపతియైన వాని చేతులలో గుర్రములు చెప్పినట్లు వినుచున్నవి రథము సుఖముగా, హాయిగా, ఆనందముగా ముందుకు సాగుచున్నది

అనాదిమధ్య నిధనః సర్వాత్మా పురుషోత్తమః
స్రష్టాత్వం త్వంచ సంహర్తా త్వమేకో లోకభావనః
భవాన్బ్రహ్మచరుద్రశ్చమహేంద్రోవరుణోయమః
భవాన్కర్తా వికర్తాచ లోకానాం ప్రభురవ్యయః

రథము ముక్తిమండపమును సమీపించుచున్నది కైలాసము భూమికి దిగినట్లు, నంది నిలబడినట్లు, ఆదిశేషుడు తోకచుట్టలుగా పడగ విప్పి నిల్చినట్లు ముక్తిమండపము ఒప్పుచున్నది శ్రీకృష్ణదేవుని రథమునకు అన్నివైపులనుండి దివ్యగానములు చెలరేగి సర్వదిక్కులను ముఖరితములు చేయుచున్నవి

పరాంచ సిద్ధిం పరమంచ దేవం
పరంచ మంత్రం పరమం మనశ్చ
పరంచ ధర్మం పరమం యశశ్చ
త్వమాహు రగ్ర్యం పురుషం పురాణం

రథము పురాణపురుషుని శరీరమును పోలి కదులుచున్నది నొగలుపై భగవంతుడు చిన్మయస్వరూపుడై వెల్గొందుచున్నాడు మహానందునకు గాని, సుదామునకుగాని, వామాక్షికిగాని ఒడలు తెలియుటలేదు దివ్యగానములు వారి సర్వ శరీరములను, సర్వకోశములను ఆక్రమించుకొని, వారిని వారుకాకుండ చేయుచున్నవి బలరాముని రథమునందునను స్థితి ఇట్టులే ఉన్నది దారుకుడు రథము తోలుచున్నాడా ! వానికే తెలియుటలేదు వినిపించుచున్న దివ్యసంగీతమునబడి రథము కదలుచున్నదో ! వానికి తెలియదు ఒక్క బలరామదేవుడు మాత్రము మందహాసముచేయుచు రథములో నున్నాడు

పరంచ సత్యం పరమం హవిశ్చ
పరం పవిత్రం పరమంచ మార్గం
పరంచ హోత్రం పరమంచ యజ్ఞం
త్వమాహు రగ్ర్యం పురుషం పురాణం

రథములు యజ్ఞకుండములవలెనున్నవి రామకృష్ణులు అగ్నులవలె వెల్గొందుచున్నారు గీతములు సమిధలును, హవిస్సులును అగుచున్నవి ముక్తిమంటపము సూర్యచంద్రులకన్నను కాంతివంతమై, చల్లనై కన్పించుచున్నది

పరం శరీరం పరమంచ ధామ
పరంచ యోగం పరమాంచ వాణిం
పరం రహస్యం పరమాం గతించ
త్వమాహు రగ్ర్యం పురుషం పురాణం

రథములు ముక్తిమంటపముముందు ఆగినవి భగవంతుడు రథమును దిగినాడు బలరామదేవుడును రథమును దిగినాడు అంతలో వారిని ఎవ్వరో సంబోధించినట్లయింది

"భగవన్ "

"దండపాణి !"

"స్వామి తమ సన్నిధానమునకు వేచిఉన్నారు "

అంతలో ముక్తిమంటపము దివ్యతేజస్సులతో నిండిపోయినది వాక్కులే తేజస్సు లయినవి అక్కడ అప్పుడు తేజస్సులు తప్ప మరి యేమియు లేవు

పరం ప రస్యాపి పరం రహస్యం
పరం ప రస్యాపి పరం పరంయత్
పరంపరస్యాపి పరం తపోయత్
త్వమాహు రగ్ర్యం పురుషం పురాణం.

నాల్గు వేదములు నాల్గు ముఖములుగా స్తోత్రములు చదువుచున్నట్టు లున్నది ఆ వేదములు ఏ పరమపురుషుని కీర్తించినవి, ఆ పరమపురుషుడొక్కడై అక్కడ వెల్గుచున్నాడు అక్కడ రెండు అనునది లేదు అంతయు ఒక్కటిగా నున్నది ఇంద్రియములకు, ఇంద్రియార్థములకు బుద్ధికి, మహత్తుకు, అవ్యక్తమునకు అతీతమైన, పరమైన పురుషునిస్వరూపము ఒక్కటే ఉన్నది అది రూపమా!అది అరూపమా! ఆ రూపమునకన్న పరమైనదిఉన్నదా ! ఏది కాష్ఠమో, ఏది గతియో అది ఒక్కటి మాత్రమున్నది అక్కడ పరమశివుడు ఉన్నాడా! విష్ణువు వున్నాడా! ఆ భేదములు అక్కడ కన్పించుటలేదు ఏవో మూర్తులుకాని మూర్తులు పరతత్వములై వెల్గుచున్నవి ఆ వెల్గులే అర్థ్యనులను ఈనుచున్నవో! అసలు ఆ వెల్గులే అర్థ్యనులో ! అప్పుడు కాశికలోని సర్వాకాశములయందును ఈ శ్లోకములు విన్పించినవి

నమస్తుభ్యం జగన్నాథ మాయినే మాయదాయినే
నమ ఆద్యాయ బీజాయ నిర్గుణాయ గుణాత్మనే
అచింత్యాయ సుచింత్యాయ
తస్మై చింత్యాత్మనేనమః
హరాయ హరి రూపాయ
బ్రహ్మణే బ్రహ్మదాయినే
బుద్ధిప్రియాయ బుద్ధాయ ప్రబుద్ధాయ సుఖాయచ
హరయే విష్ణవే తుభ్యం నమః సర్వాత్మనే గురో
నమోవిష్ణో నమోవిష్ణో
నమోవిష్ణో నమోహరే
నమస్తే వాసుదేవాయ
వాసుదేవాయ ధీమతే
నమ కృష్ణాయ కృష్ణాయ సర్వావాస నమోనమ
నమో భూయో నమస్తేస్తు పాహిలోకాన్ జనార్దన

★

పొలపొంగు...

(9-వ పేజీ తరువాయి)

విషయానికైనా బాధపడిపోతాడు ఎదటివాళ్ళ బాధలో పడి తను ఎంత మునిగిపోయినా, వాళ్ళు తన బాధలో మునిగిపోరని, మునిగిపోవాలనుకోవటం మనకు అర్థంకాని స్వార్థమని కృష్ణకు యింకా తెలియదు

కృష్ణయొక్క సమస్య తను పరిష్కరించలేనని సుందరానికి తెలుసు ఆమాటకొస్తే కృష్ణదేకాదు, ఎవరి సమస్యా తను పరిష్కరించలేడని సుందరానికి తెలుసు ఎందువల్లనంటే ప్రతి మనిషికీ కొన్ని అభిరుచులూ అలవాట్లూ ఉంటాయి ఒక ఆలోచనాపరిధి ఉంటుంది వాట్లను దాటటానికి సాహసించడు ఎప్పుడూ తన కొచ్చిన ప్రతి సమస్యా ఆ హద్దుల్లో పరిష్కారం కావలసిందే అట్లా పరిష్కారంకాకపోయినంతమాత్రాన తన అసమర్థత ఒప్పుకోడు ఎదుటివాళ్ళ సంకుచితత్వాన్ని నిందిస్తాడు తన పరిధిని తాను దాటి ఏ విధంగా రాలేకపోతున్నాడో అదే విధమైన అశక్తతతో యితరులు కూడా నిండి ఉండవచ్చనే ఆలోచనరాదు

సుందరం కృష్ణను యింటికి తీసుకువెళ్ళాడు. తలుపు తియ్యగానే 'నాన్నా, నాన్నా' అంటూ ముద్దులొలికే రెండేళ్ళ కుర్రాడు పలకరించాడు. ఆ నవ్వు గది అంతా నిండిపోయింది

'ఇంత స్వచ్ఛంగా నవ్వగలిగితే ఎంత బాగుండును' అనిపించింది కృష్ణకు

'కూర్చోవోయ్ కృష్ణా, యిప్పుడే వస్తాను' అని లోపలికి వెళ్ళాడు సుందరం ఇటూ అటూ చూశాడు కృష్ణ ఇంకా సుభద్రను గురించే ఆలోచిస్తూన్నాడు

ఇంతలోకే సుందరంభార్య రమ కాఫీ తీసుకొచ్చింది నవ్వుతూ

డ్రెస్ మార్చుకుని సుందరంవచ్చి పక్కన కూర్చున్నాడు ఆ గదిలో ఎటు జూసినా లేసులూ, ఎంబ్రాయిడరీ వర్కూ కనిపిస్తోంది

కృష్ణ వాట్లవైపే చూడటంచూసి 'అవి రమ అల్లినవే ఆమధ్య ఎంబ్రాయిడరీ నేర్చుకుందోయ్ ఏదో పరీక్ష ప్యాసైంది కూడాను అక్కడే ఉద్యోగం కూడా యిచ్చారోయ్ ఎనభై రూపాయ లిస్తారనుకో డబ్బుమాట అట్లాఉంచి చాలా ఇష్టం ఎంబ్రాయిడరీ అంటే ' అంటూ చెప్పుకుపోతున్నాడు సుందరం

' కొత్తలో హిందీ నేర్చుకోమన్నాను. లేకపోతే ఇంటర్‌మీడియట్‌కు చదవమన్నాను, నా యింటరెస్టుకొద్దీ మొదట మర్యాదగా కాదనలేదు కాని, మొత్తంమీద ఆ పనిచెయ్యలేదు నేనే కొంతకాలంఆగి 'మరి నీకు ఏదియిష్టం' అన్నాను అప్పటికే తను కుట్టి చూపించటానికి సిద్ధంగా ఉంచిన ప్లాస్టిక్ పూలసజ్జ చూపించింది 'సరే అయితే మరి చేనేత పరిశ్రమ కేంద్రంలో చేరరాదూ ?' అన్నాను నవ్వి వూరుకుంది ఒక నెలరోజులు పోయేసరికి యింట్లో కర్టెన్స్, టేబుల్ క్లాత్స్ తయారయ్యాయి.

'ఏమిటి సంగతి' అంటే 'మీమాటే పాటింపా' నన్నది అప్పుడు తెలిసింది నాకు యితరుల అభి రుచుల్ని ఎట్లా గౌరవించాలో" అని ఒక్క గుక్కలో కాఫీ తాగినట్లు చెప్పుకుపోతూ ఆగాడు కృష్ణవైపు తిరిగి కృష్ణ చాలా సీరియస్‌గా ఆలో చిస్తూన్నాడు, తెగక ముడి పడక

'అదికాదోయ్, నువ్వు ఎప్పుడూ నీ అభిరు చులూ, నీ సాహిత్యం — వీట్లనుగురించి గొడవే కాని మా చెల్లెలు సుభద్ర సంగతి ఎప్పుడైనా ఆలోచించావూ' అన్నాడు సూటిగా

గుమ్మందగ్గర రమ కనిపించడంతో సుందరం ఆ మాటని ఆపాడు అక్కడే

'రమా, కృష్ణగారింటికి వెడదామా ?'

'ఓ, అట్లాగే, అంతకన్నానా ?'

ఇంత అకస్మాత్తుగా తమ యింటికి వీళ్ళు వస్తా రనుకోలేదు అందువల్ల కొంచెం కంగారుపడ్డాడు కృష్ణ తీరా యింటికి తీసుకువెడితే సుభద్ర సరిగ్గా మాట్లాడుతుందో, మాట్లాడదోననే సంశయం మన సులో పీకుతూనేఉంది అయినా ఆలోచించే వ్యవధిమాత్రం ఎక్కడిది ?వాళ్ళు రానే వచ్చారు ఎంతో అనుమానంగా 'సుభా' అంటూ తలుపు తట్టాడు కృష్ణ 'వూ' అని తలుపుతీసింది సుభద్ర ఎదురుగా యింతమందినిచూసి కొంచెం గాబరాపడ్డ మాట నిజమేగాని వెంటనే తమాయించుకుంది నవ్వటానికి ప్రయత్నించింది

'రండి లోపలికిరండి' అంటూ ఎంతో ఆపేక్ష తెచ్చిపెట్టుకుని ఆహ్వానించింది

'కాఫీ తాగివచ్చాం కాఫీ మాత్రం యివ్వ కండేం, కోపం వస్తుంది' అంది రమ

'అయితే టీ తీసుకోండి' అని టీ కలిపియిచ్చింది

తన భార్య యింత కలుపుకోరుతనంగా ఉంటుం దని కృష్ణకు మొదటిసారిగా తెలిసింది

'రేపు మా యింటికి తప్పకుండా రావాలి సుమండీ సాయంత్రం మీకోసం నేనూ, మావారూ మా అబ్బాయీ, టీ కాచుకుని ఉంటాము' అన్నది రమ

'అంతకంటేనా' అంది సుభద్ర

హాలులో కృష్ణ, సుందరం మాట్లాడుకుంటు న్నారు లోపలనుంచి నవ్వులు వినిపిస్తున్నాయి అయిదు నిమిషాలు కలిసిఉంటేచాలు ఎంతో ఆపేక్ష గుమ్మరిస్తూ మాట్లాడుకోగలరు ఆడవాళ్ళు

రమ వాళ్ళూ వెళ్ళిపోయిన తర్వాత సుభద్ర అడిగింది తెచ్చి పెట్టుకున్న కోపంతో

'ఒక్కసారైనా తీసుకెళ్ళారూ వాళ్ళ ఇంటికి ? వాళ్ళ అబ్బాయి ఎంత బాగున్నాడండీ మన రఘు లాగ'

'అప్పుడే మీ రిద్దరూ ఫ్రండ్స్ అయిపోయా రన్నమాట అయితే నేనంటేనేనా నీకు పడనిది ?'

'మీకు సమాధానం చెప్పడం కష్టంబాబూ' అంది

మర్నాడు రమ యింటికి వెళ్ళింది సుభద్ర బాబూ, రఘూ నవ్వుతూ, కేరింతాలుకొడుతూ ఆడుకుంటూన్నారు అపళాన వాళ్ళిద్దర్నీ వది లేస్తే యిల్లుపీకి పందిరేసేసేలాగ ఉన్నారు చూస్తే

దేశభాషావారపత్రికలలో సర్క్యులేషన్ ప్రకారం 'ఆంధ్రసచిత్రవారపత్రిక' ఐదవస్థానం ఆక్రమిస్తున్నది.

పాలపొంగు..

అటూ యిటూ చూసి "మీకు ఎంబ్రాయిడరీ బాగా వచ్చునుకుంటా? ఎటుజూసినా మీరే కనిపిస్తున్నారు చెప్పద్దూ ?'

మర్నాటినుంచీ రమ దగ్గరకు ఎంబ్రాయిడరీ నేర్చుకోడానికి వెళ్ళడం మొదలెట్టింది

ఇంటిపనులు పూర్తి చేసుకుని, రఘుని పనిమనిషి దగ్గర వదలి, రమ యింటికి వెడుతూ ఉండేది రమ ఎప్పుడు జూసినా తీరికగా ఉన్నట్లు కనిపించేది ఏదో పుస్తకం చదువుతూ వుండేది తను వెళ్ళేసరికి

నెల తిరిగేసరికి సుభద్రకు కుట్టుపనిమీద ఆశక్తికన్న రమమీద స్నేహం పెరిగింది ఇంట్లో కర్టెన్లమీద డిజైన్లూ, రంగు రంగుల టేబుల్ క్లాతు, రఘుకు చైనీస్ డిజైనులో జుబ్బాలూ అన్నీ బాగానే ఉన్నాయి కాని కృష్ణకిమాత్రం అసంతృప్తి వదలలేదు మునుపుఉన్న రుస రుసలూ బుస బుసలూ కాస్త తగ్గాయి యిద్దరి మధ్యా.

ఇట్లా ఉండగా ఒక ఆదివారంనాడు రమ సుభద్రను 'టీ' కి రమ్మని పిలిచింది రఘుతోబాటు సుభద్ర వెళ్ళింది సుభద్ర వెళ్ళేటప్పటికి రమ ఏదో పుస్తకం చదువుతోంది సీరియస్‌గా

ఇంచుమించు రోజూ కలుసుకోవడంవల్ల బాగా చనువు ఏర్పడిందేమో యిద్దరి మధ్యా—అనేసింది సుభద్ర—

'మీరు కూడా రచయిత్రో కవయిత్రో కారు కదాకొంపతీసి'

రమ సమాధానం చెప్పలేదు 'కూర్చో'మని సంజ్ఞ చేసింది రమ చేతిలో 'అనురాగం—అగాధం' అన్న నవల ఉంది ఆమె వేళ్ళు రచయిత పేరుని దాచేశాయి

కొంచెం తేరుకుని పేజీలు తిరగబడిపోకుండా పుస్తకాన్ని పట్టుకుని రమ యిట్లా అంది :

'ఇప్పుడే ఒక్క అయిదు నిముషాలు చాలా 'క్లయిమాక్సు'లో ఉంది కథ భార్యాభర్తల మధ్యన అతి చిన్న విషయాలపై గాలి దుమారాలు రేగాయి. అవి మొదట్లో ఏం చేసినట్లు కనిపించకపోయినా, రాను రాను వాట్ల ప్రభావం చూపించాయి. అన్యోన్యంగా ఉండవలసిన వాళ్ళిద్దరిమధ్యా అగాధం ఏర్పడింది . . . . 'అని మళ్ళా నవలలో మునిగిపోయింది

టీ పాయిమీద ఏదో పత్రిక పడిఉంది పేజీలు తిరగేసింది 'తెగిన రాగబంధాలు' అన్న కథ కనిపించింది ఆ కథకు ఎవరో ప్రముఖ చిత్రకారుడు బొమ్మవేశాడు భార్యా భర్త లిద్దరూ ఎడమొఖం పెడముఖం పెట్టుకుని కూర్చున్నారు. మధ్యలో పూలపందిర యిస్సురుమంటున్నట్లుంది. గబగబా కథ చదివేసింది సుభద్ర మొదటిసారిగా అంత ఉద్వేగం కలిగింది సుభద్రకు ఆ కథ తనను గురించే రాసినట్లనిపించింది రాసిన రచయిత తనకు తెలియదే. తన భర్తగాని మారు పేరుతో రాయులేదుగదా?

ఏవేవో ఆలోచనలు దొర్లాయి

'ఇంతకాలంబట్టీ తనుగాని మూఢంగా ప్రవర్తించలేదుకదా. . . .'

ఒక్కసారి బుర్రలో రైళ్ళు తిరిగాయి.

అటు తమకు రేడియోలోంచి వచ్చే విషాద గీతాన్ని వింటున్నాడు మహా అర్థం అయినట్లుగా.

రమ పుస్తకం పూర్తిచేసి బాధగా పెట్టింది టీపాయిమీద.

'క్షమించాలి. మిమ్మల్ని 'టీ' కి పిలిచిన సంగతే మర్చిపోయాను పుస్తకంలో మునిగిపోయి.... మిమ్మల్ని....మీతో మాట్లాడకుండా యింత సేపు ఉన్నందుకు క్షమిస్తారుకదూ....'

'ఇందులో క్షమించడానికేముందిలెండి. నేనూ పత్రికలో ఏదో కథ చదువుతున్నాను....'

'హృదయం కదిలిస్తోంది కథ.....' అని కొంచెం ఆగి 'మీరు చదివారా' అంది రమ.

ఆ పుస్తకంపైపే తదేక దీక్షగా చూస్తున్న సుభద్రకు రమ మాటలు అంతగా వినపించలేదు. అంతకన్నమిన్నగా 'అనురాగం—అగాథం' అన్న పుస్తకంపేరూ, 'కృష్ణ' అనే రచయిత పేరు నియాన్‌లైట్ల కాంతితో కనిపించాయి.

'మర్చిపోయా. మనం 'టీ' తాగాలికదూ. అంది రమ.

'ఊ......' అంది సుభద్ర.

టీ తాగిన తర్వాత ఎవరికీ మాట్లాడటానికి ఏమీ దొరకనట్లు కూర్చున్నారు.

'రేపు కుట్టుకువస్తున్నారుకదూ' అంది రమ ఏదో అది క్రొత్తవిషయమైనట్లు.

''ఊ.....' అంది సుభద్ర.

ఎంతో కాలంబట్టీ తేలని సమస్య పరిష్కారం అయినట్లు అనిపించింది ఆక్షణంలో. ★

మనము—మన దేహస్థితి

(12-వ పేజీ తరువాయి)

లేరింగ్సులో డిఫ్తీరియా, టాన్సిల్‌మీద నుంచి దీనికి ఏర్పడవచ్చు. లేదా, అక్కడే ఆరంభించవచ్చు. పెద్దవారిలో యీ స్థితి చాలా సకృత్తు. చిన్న పిల్లల్లోనే యీ స్థితి కనుపిస్తుంది. శ్వాసనాళానికి యీ పొర అడ్డం కలిగించి వూపిరి తీసేటప్పుడూ, విడిచేటప్పుడూ కూడా కూత వంటి శబ్దం వినిపిస్తుంది అడ్డం అధికమైనకొద్దీ. ప్రక్కటెముకల మధ్య కండరములు, పొట్టమీద కండరములూ లోపలికి పీక్కుపోతూ ఉచ్ఛ్వాస నిశ్వాసములు రెండూ ఒకేకాలం తీసుకోడం జరుగుతుంది. ఆరోగ్యస్థితిలో వూపిరి విడవడానికి పట్టే కాలం కంటె నాలుగు రెట్లు కాలం వూపిరి పీల్చడానికి పడుతుంది. ఉచ్ఛ్వాస నిశ్వాసముల మధ్య యీ రేషియో మారినప్పుడల్లా శ్వాసకోశంలో ఏదో వ్యాధి ఏర్పడిందనే అర్థం. ప్రక్కటెముకల మధ్య కండరములు లోపలికి పీక్కుపోవడం పిల్లల్లోనూ, పెద్దవారిలోనూ కూడా చాలా ప్రమాదకరమయిన లక్షణం. అది ఏర్పడగానే అతిశీఘ్రంగా వైద్యసహాయం పొందవలసి ఉంటుంది. లేరింగ్సు ముఖద్వారమును డిఫ్తీరియా పొర అడ్డగించినప్పుడు యీవిధమైన లక్షణం ఏర్పడుతుంది. క్రమంగా ఆ పొర ఆ ద్వారాన్నే మూసివేసి వూపిరే ఆడని స్థితి యేర్పడుతుంది. పాలువడితే ముక్కువెంట, నోటివెంట బయటకు వస్తవి. అప్పుడు మామూలు డాక్టర్లు ఏమీ చేయలేరు. శస్త్రచికిత్సలో ఆరితేరినవారు ముఖ్య శ్వాసనాళమయిన ట్రాకియా కోసి అందులోనుంచి ఒక లోహనాళం పంపుతారు. వూపిరితిత్తులు పనిచేస్తున్నందున ఆ కృత్రిమ ద్వారం ద్వారా ఉచ్ఛ్వాస నిశ్వాసములు జరుగుతూ తర్వాత వ్యాధికి వైద్యం సాగించడానికి అవకాశం ఏర్పడుతుంది. అతి శీఘ్రకాలంలో యీ శస్త్రచికిత్స జరుగకపోతే మరణం తప్పదు. శ్వాసకోశానికి ఆటంకం రాగానే ధాతువులలో ఆక్సిజన్ తగ్గి శరీరం నీలమైపోతుంది.

ముక్కులో డిఫ్తీరియా ఏర్పడినప్పుడు నెత్తురుతో కలిసిన నీళ్ళ వంటి పలుచని చీమిడి ముక్కులవెంట వస్తుంది. ముక్కులలో టార్చిలైట్ వేసి చూస్తే నాసికారంధ్రం వెనుకవైపున యీ పొర కనిపించవచ్చును.

డిఫ్తీరియా పొర సకృత్తుగా చెవి బయటభాగాల్లోనూ, ఆడపిల్లల జాత్యాంగము లబిహ ప్రదేశంలోనూ (Vulva) ముడ్డివద్ద, చర్మం మీద పుండ్లమీద ఏర్పడవచ్చును. గొంతులో ద్రవం పరీక్షించితే అందులో డిఫ్తీరియా క్రిమి కనుపిస్తుంది. కాని అక్కడ పొర కనుపించదు. టాన్సిల్ మీద తెల్లని పొర, తీవ్రమైన టాన్సిలైటిస్‌లోనూ టాన్సిలైటిస్ ఫలితంగా టాన్సిల్ చుట్టూ ఏర్పడే ఏబ్సెస్‌లోనూ, గవదబిళ్ళలు వచ్చినప్పుడూ నెమ్మోనియాలోనూ మారవచ్చును. కాని ఆ వివరములు తెలుసుకోవలసింది వైద్యులు. జ్వరం, జలుబు, గొంతునొప్పి ఏర్పడగానే కంఠం పరీక్షించి చూడడం అత్యవసరం. అక్కడ ఏ రకమయిన తెల్ల పొర కనిపించినా డిఫ్తీరియా కాదు అని తేలేవరకు అది డిఫ్తీరియాగా భావించడమే కర్తవ్యము. పరీక్ష చేసేవరకూ ఆగక వైద్యుడి దగ్గరకు పరిగెత్తి వెంటనే డిఫ్తీరియా నివారక సీరమును ఉపయోగించాలి. తాత్సారం చేసినవారు దుఃఖానికి పాలుగాక తప్పదు.

డిఫ్తీరియా క్రిమి శరీరంలో నుంచి ఒక విష పదార్థం (Toxin) బయటికి వస్తుంది. దాని ప్రభావంవల్ల గుండెలో కండరములు దుర్బలములై చివరకు హృదయస్పందనమే ఆగిపోతుంది. దురదృష్టవశాత్తు యీ స్థితి గొంతులో పొర అంతరించి నయమైంది అనే స్థితిలో, రెండవ వారంలో ఏర్పడుతుంది. మొదటివారంలో కాళ్ళు చేతులు చల్లబడి నీరుచూపి, టెంపరేచరు 95 కి పడిపోయి హృదయం ఆగిపోవచ్చును. నరముల లోపలి భాగములు క్షీణించి అంగిలిలో కండరములు శక్తిహీనములై మ్రింగుతుంటే పాలు ముక్కుల వెంట వస్తవి. కంటి నరములు చెడి మెల్లకన్ను ఏర్పడవచ్చును. కంటిపాప, కాంతి భేదమును బట్టి చిన్నదీ పెద్దదీ కాకుండా వుండిపోవచ్చును. పేరింగ్సు నరములు చెడి మ్రింగడం కష్టమై మ్రింగినప్పుడల్లా దగ్గు రావచ్చును. లేరింగ్సులో కండరములు చెడి శబ్దం రాకపోవడమో, గొంతు బొంగురుపోవడమో ఏర్పడవచ్చును. కాండమును వక్షోదర భాగములుగా విభజించే, డయాఫ్రమ అనే కండరములు, ప్రక్క ఎముకల మధ్య కండరములు శక్తిహీనములై వూపిరి తీయడం, విడవడం కష్టసాధ్యం కావచ్చును. మెడలోనూ, కాళ్ళ చేతులలోనూ, కాండంలోనూ ఉన్న కండరములు శక్తిహీనములై, మెడ వాలిపోవచ్చును. రోగి కదలలేక పోవచ్చును. ఈ పై లక్షణములన్నీ వ్యాధి ఉధృతంగా ఉన్న మొదటి రోజుల్లో రావు. మొదటి వారం నుంచి 8 వ వారం వరకు ఏర్పడుతవి. అయితే లక్షణములు అంకురించిన మాసం రోజుల లోగా తగిన చికిత్సతో యీ శక్తిహీనత (Paralysis) నివారించవచ్చును. నెమోనియా చెవిలో నుంచి చీము, మూత్రాశయ రోగములు, శాశ్వతమైన హృదయ దౌర్బల్యము డిఫ్తీరియా వల్ల ఏర్పడవచ్చును.

ఒకప్పుడు డిఫ్తీరియాకు నివారణ ఉండేది కాదు. డిఫ్తీరియా అందరికీ రాదు. ఎవరిలో యీ వ్యాధి యేర్పడే స్వభావం ఉన్నదో తెలుసుకునే పరీక్షా విధానాన్ని షిక్ అనే శాస్త్రజ్ఞుడు కనిపెట్టేడు. ఈ పరీక్షతో డిఫ్తీరియాకు లొంగే స్వభావం తత్వంలో ఉన్నదని తేలినప్పుడు డిఫ్తీరియా రాకుండా ఇమ్యూనిటీ యిచ్చే ఇంజక్షను తీసుకుంటే, ఈ వ్యాధి రాదు. వచ్చినా తేలికగా వచ్చిపోతుంది. బిడ్డలకు ఆరు మాసములు రాగానే ఈ ఇంజక్షనులు యివ్వడం మంచిది.

ఈ వ్యాధి ఏర్పడిందని అనుమానము ఏర్పడగానే యాంటి డిఫ్తీరియా సీరం తగిన మోతాదులో యిచ్చివేయాలి. అది వైద్యుల పని. వెంటనే వైద్యసహాయం పొందడం అవసరం. ఆలస్యంగా వెళ్తే ఎవరు చేసేది ఏమీలేదు.

డిఫ్తీరియాసీరం, పెన్సిలిన్ బలోక్మైసిన్ అనే మందులు వచ్చేక డిఫ్తీరియాతో కలిగే మరణ సంఖ్య తగ్గిపోయింది. ఈ వ్యాధితో మరణించే వారిలో ఎక్కువమంది చికిత్స పొందనివారూ, ఆలస్యంగా చికిత్స ప్రారంభించినవారు మాత్రమే.

డిఫ్తీరియా రోగికి పరిపూర్ణ విశ్రాంతి అత్యవసరం. మంచంమీద వెల్లకిలా పరుండబెట్టి అతనిని కాపాడాలి. ఈ వ్యాధిలో అటునుంచి యిటు కదలినంతమాత్రాన హృదయం ఆగిపోయిన సందర్భాలున్నవి. డిఫ్తీరియా రోగిని ఆరు వారములు యితరులతో కలపకుండా ఉంచడం అవసరం. హైడ్రోజన్ పెరాక్సైడ్ ఒక చెమ్చా గ్లాసు నీళ్ళలో వేసి పుక్కిలించడం మంచిది. ఆహారం కేవలం ద్రవరూపంలో ఉండాలి. మెడ నెప్పికి కాపడం పెట్టవచ్చును. పరిపూర్ణ విశ్రాంతి ఎనిమిది వారములయినా అత్యవసరం. ★

న్యూఢిల్లీ లేఖ

(7-వ పేజీ తరువాయి)

ఆగస్టు 21 వ తేదీన శ్రీకృష్ణమీనన్ ఇంకో ప్రశ్నకు సమాధానమిస్తూ, చైనా ప్రభుత్వము భారత వ్యోమ పరిధిని తాము అతిక్రమించలేదని తెల్పినట్లు చెప్పారు పాకిస్తాన్ ఆక్రమణలను గురించి వివరాలు లభించాయి కాని చైనా ఆక్రమించటాన్ని గురించి వివరాలు ఏమీ దొరకలేదు

ఈ సందర్భంలో రెండు సమాధానాలు పరిశీలించదగ్గవిగా కనిపిస్తున్నాయి

(1) పాకిస్తానీలు వచ్చి అబద్ధాలకోరులు చైనా వారు అలా కాదు

(2) భారత పాకిస్తాన్‌లు రెంటింకి కలిపిఉన్న వైమానిక సంపత్తికన్నా చైనాకు ఎక్కువ విమానాల బలముంది

ఆక్రమిత ప్రాంతాలను ఖాళీ చేయవలసిందిగా పదేపదే పాకిస్తాన్‌నుకోరే మన రక్షణ మంత్రి, దురాక్రమణ జరిపిన చైనాను ఆ ప్రాంతాలు వదిలివెళ్ళి పోవలసిందిగా ఎందుకుకోరరు? అన్న విషయంనన్ను విమర్శించేవారు వివరిస్తే బాగుంటుంది చైనా భారతదేశంపైన దురాక్రమణ జరిపిందా? లేదా? అన్నదే ముఖ్యవిషయం

* * *

నూనెశాఖమంత్రి ఎప్పుడూ కొత్త విషయాలే వెల్లడిస్తుంటారు ఫ్రెంచి ప్రభుత్వం క్రిందవున్న పెట్రోలియమ్ సంస్థతో ఒప్పందం కుదిరిందని ఆయన పార్లమెంటులో వెల్లడించారు దీని ప్రకారం ఈ ఫ్రెంచి సంస్థ భారత ప్రభుత్వ ఆధిపత్యంలోవున్న నూనె ఇంధన వాయు సంస్థతో, అజ్మీర్ దగ్గరవున్న జైసల్మీర్ ప్రాంతంలో తైలాన్వేషణకుగాను సుమారు మూడేళ్ళపాటు సహకరిస్తుంది ఫ్రెంచి పెట్రోలియం సంస్థ ప్రతినిధులు వాస్తవానికి భారత సంస్థక్రింది ఉద్యోగులు అవుతారు ఫ్రాన్సు ఇస్తున్న 3 కోట్ల డాలర్ల ధనంలోసుమారు 80 లక్షల డాలర్లు ఈ నూనె పరిశోధన పథకానికి వినియోగిస్తారు ఈ పథకం వల్ల చాలా కాలంనుంచి ఈ ప్రాంతంలో నూనె పరిశోధనకై సంప్రతింపులు జరుపుతున్న స్టాండర్డు వాక్యూమ్ కంపెనీకి దెబ్బ తగుల్తుంది

ఇటలీ ప్రభుత్వంక్రింది సంస్థ ఇయన్ ఐ-ఎజిఐపితో మన నూనెశాఖ చేసుకున్న వరపతి ఒప్పందాలను ఆర్థికశాఖ ఆమోదించినట్లు తెలుస్తోంది ఇటాలియన్‌లు 120 కోట్ల డాలర్లు అప్పుగాఇవ్వజూపేరు భారతప్రభుత్వంక్రిందవున్న నూనె సహజవాయువుల సంస్థ ప్రతినిధులుగా కచ్ ప్రాంతంలో నూనె పరిశోధనలకుగాను ఇవ్వజూపిన 10 కోట్ల డాలర్ల ధనం కూడా ఇందులోచేరింది 10 కోట్ల డాలర్లలో యంత్ర సామగ్రి తెచ్చేందుకు, 130 లక్షల డాలర్లు చెల్లించాల్సివుంది మిగతాది 12 ఏళ్ళలోగా తిరిగి చెల్లించాల్సివుంటుంది ఈ అప్పును 6% వడ్డీమీద ఇవ్వటం జరిగింది

ఆర్థికశాఖ ఈ 130 లక్షల డాలర్ల

రొక్కపు చెల్లింపుకు అభ్యంతరం తెలిపినట్లు తెలుస్తున్నది ఈ ముడుపు చెల్లించ దగ్గ ధనం తమవద్ద లేకపోవటం ముఖ్య కారణంగా కూడా పేర్కొందిట ఎట్లాగైతేనేం, ప్రభుత్వం హామీనుచేరిన వెంటనే 48లక్షలడాలర్లు నిక్కచ్చిగా చెల్లించేందుకు అంగీకరించింది ఈ 48లక్షల డాలర్లు ఎలా విదేశీమారకం లభించేది ఇంకా బయటకు రాలేదు

ఇది కాక ఇంకో చిక్కు కూడా వుంది ఇటలీ ప్రభుత్వ చట్టం ప్రకారం, ఋణం గడువు ఆరేళ్ళకుమించి పెంచే వీలు ఇయన్ ఐకి కూడాలేదు దీనిబట్టి ఈ ఒప్పందం ఆరుసంవత్సరాలు మాత్రమే వుంటుందనీ, దాన్నిమళ్ళీ ఆరేళ్ళపాటు పొడిగిస్తారనీ అనుకోవాల్సి వుంటుంది ఇదిలా వున్నా తృతీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో 48 లక్షల డాలర్లకు మించిన చెల్లింపు వుండదు వచ్చే సాధారణ ఎన్నికలైందాకా అసలు చెల్లింపే వుండకపోవచ్చు, కూడా ఈ కోణంనుంచిచూస్తే — నూనె శాఖ మంత్రి ఈ భారం తనకే తెలియని తన వారసునిపై తోస్తున్నా రన్నమాట

ఇంక మూడో సమాచారం, విశాఖపట్నంలో నూనెశుద్ధి కర్మాగారాన్ని నడుపుతున్న కాల్టెక్స్ సంస్థ గూర్చి విదేశీ మారకాన్ని పొదుపుచేసుకునేందుకు గాను భారత ప్రభుత్వం గతసంవత్సరం ప్రైవేట్ రంగంలోవున్న మూడు నూనెశుద్ధి కర్మాగారాల ఉత్పత్తిని వీలైనంత పెంచవలసిందిగా ఆదేశించింది తరువాత ప్రభుత్వం తన విధానాన్ని మార్చుకొని, 1960 స్థాయికే ముడి చమురు దిగుమతి చేసుకోవలసిందని ఈ సంస్థలను కోరింది ఉదాహరణకు కాల్టెక్సు సంస్థ గత ఏప్రిల్—సెప్టెంబరు మధ్యకాలంలో, తనకు అనుమతించినదానికన్న సుమారు 80,000 టన్నుల నూనెను శుద్ధి చేయుగలగివుండేది

"క్రియ ప్రతిక్రియ ఒకదానికొకటి సమానం, ఒకదానికొకటి వ్యతిరేకం" అన్నది ప్రసిద్ధమైన సిద్ధాంతం నూనె శాఖ క్రియఫలంగా కాల్టెక్స్ సంస్థ, విశాఖపట్నంలో ప్రయివేటు రంగంలో మంజూరైన 80,000 టన్నుల ఎరువులు ఉత్పత్తిచేయగల కర్మాగారానికి కావలసిన నాఫ్తాను సరఫరా చేయలేమని తెలియజేసింది (ఈ కార్మాగారం కాలిఫోర్నియా కెమికల్స్ అన్న సంస్థ సహకారంలో ఏర్పడుతోంది)

ఇప్పుడు మూడు అవకాశాలు కన్పిస్తున్నై మొదటిది : ఎరువుల తయారీశాల నెలకొల్పాలనే పథకవిరమణం రెండు ఎరువుల కర్మాగారాన్ని నెలకొల్పేందుకు అనుమితమైన సంస్థకు విదేశంనుంచి నాఫ్తా దిగుమతి అనుమతించటం — ఇందుకోసం ఈ సంస్థకు విదేశీ మారకం కూడా ఏర్పాటు చేయాల్సివుంటుంది మూడు తనపరిశ్రమను విస్తరింపజేసుకున్నప్పుడు కాల్టెక్సు సంస్థ కోరినంత ముడినూనె దిగుమతికి అనుమతించటం

కొన్ని సంస్థలకు కోరిన ముడి నూనె దిగుమతిని అంగీకరించి నూనెశాఖ నూనె కంపెనీలను విడగొట్టాలని ప్రయత్నించింది

తమకు వేసిన పలుప్రశ్నలకు లోక్‌సభలో నూనెశాఖమంత్రి సమాధానంచెప్తూ, భారత ప్రభుత్వం, ప్రస్తుత ఒప్పందాలక్రింద ప్రైవేటు రంగంలోవున్న మూడు నూనెశుద్ధి కర్మాగారాల

న్యూఢిల్లీ లేఖ

ఉత్పత్తిశక్తి విస్తరణ విషయం పరిశీలించేందుకు సుముఖంగా లేదని స్పష్టం చేశారు అంటే ఈ ఒప్పందాలను సవరిస్తే విస్తరణాన్ని అనుమతించవచ్చునని స్పష్టమవుతోంది తమంతట తాము లిఖితపూర్వకంగా బయటపడకుండానే నూనెశుద్ధి సంస్థలు ఒప్పందాలను పునఃపరిశీలన జరపాలని యోచిస్తున్నవనేది నిజం అయితే నూనెశాఖ మంత్రి లోగడ చెప్పినట్లుగానే ప్రభుత్వానికి, ప్రయివేటు రంగంలోని నూనె కర్మాగారాల ఉత్పత్తిశక్తిని విస్తరించేందుకు అనుమతించే కోరికలేదనేది కూడా సత్యమే !


ఒప్పందాల పునర్విమర్శకు సంబంధించినంతవరకు ప్రభుత్వం మంచిపట్టుతోనేవుంది స్టాండర్డ్ వాక్యూమ్, బర్మాషెల్ కంపెనీలైనా, వీటిని పాకిస్తాన్‌తో తాము సమిష్టిగా కుదుర్చుకున్న ఒప్పందం పద్ధతుల్లో సవరించేందుకు, ముందుకు రావలసింది ఆ సంస్థలు భారతదేశంతో చేసుకున్న ఒప్పందంకన్న పాకిస్తాన్‌తో చేసుకున్న ఒప్పందం ఎన్నో రెట్లు పాకిస్తాన్‌కు అనుకూలంగావుందనేది గమనించదగ్గ విషయం

పెట్రోలియం ఉత్పత్తుల్లో ముఖ్యమైన వాటి ధరల విషయంలో 1959 ఏప్రియల్‌నుంచి భారతప్రభుత్వానికి మూడు పాశ్చాత్య నూనెసంస్థలకు మధ్య తాత్కాలిక ఒప్పందాలు కుదురుతూనే వున్నవి పెట్రోలియం ఉత్పత్తులలో ముఖ్యమైనవాటి ధరల స్వరూపాన్ని శాస్త్రీయ పద్ధతులపైన నిర్ణయించేందుకు టారిఫ్ సంఘ మాజీ అధ్యక్షులు శ్రీ దామ్లే అధ్యక్షులుగాను హైకోర్టు న్యాయమూర్తి, అఖిలభారతఖ్యాతిపొందిన కాస్టు అక్కౌంటెంటు సభ్యులుగాను ఒక సంఘాన్ని ఏర్పాటు చేయటం జరిగింది ఈ సంఘం పంపిన నివేదిక ఇప్పుడు నూనెశాఖ పరిశీలనలోవుంది ఇలా వుండగానే ఈ నివేదికపట్ల నూనె శాఖకు అసంతృప్తి నిరుత్సాహం ఏర్పడ్డట్లు వార్తలు ప్రబలిపోయాయి. నివేదిక ఇంకా 'అతి రహస్య' పత్రం క్రింద భావింపబడుతున్నందున ఈ నివేదికపై నూనె సంస్థల భావాలు ఎలావుంటాయో ఇంకా తెలియదు.

ఏది ఎలావున్నా ఈ నివేదికను ప్రభుత్వం నిరాకరించటంపట్ల ఒప్పందల చూసే విధంగా ప్రజలను తయారు చేస్తున్నారని అనుకోవచ్చు ఇంకేదో సందర్భంలో ప్రధానమంత్రి చేసిన సూచన ఈ విషయంలో మార్గదర్శకం కావాల్సివుంటుంది ఈ వారంలో, హక్కులసంఘం నివేదికపైన లోక్‌సభలో మాట్లాడుతూ ప్రధానమంత్రి పార్లమెంటు ఒక సంఘాన్ని ఏర్పాటు చేయటం జరిగినందువల్ల దాని నివేదికను ఆమోదించటంకన్న గత్యంతరంలేదని ఘంటాపథంగా చెప్పారు

తమకు లభ్యమైన ఆధారాల ననుసరించి ఈ సంఘం ఏదో తమకు తోచిన నివేదికను తయారు చేసింది ఇంకో సంఘాన్ని నియమించటం గాని ఈదామ్లే సంఘనివేదికను త్రోసివేయటంగాని, చాలా పొరపాటు పని ★

గళ్లనుడికట్టు-69




అడ్డం

1 పలక ముక్కలై చిందరవందర అయితే ధనము !
3 చెట్లపాదు కదా ! కాలికి తొడుక్కోవచ్చు
5 16 నిలువు కూడా ఇదే
7 అది మిళితము, కాని జాగ్రత్తగా చూస్తే అధికంగానే కనబడుతుంది
9 నెత్తురు
12 అగ్గిరాముడికి బుద్ధిలేకపోతే సరి, బూడిది ఎక్కడికి పోతుంది ?
13 అటునుంచి అయినా బదులేగా !
15 దేని కవతల దేవుడున్నాడు ?
17 తెల్లని ముఖముకలవాడు — అపరంజి గిన్నెలో దాక్కున్నాడా ?
19 పడవే !
20 సంఘటన అనుకునేరు, అందులోనే కూర్పు
21 తిరగబడిన రంగు
23 వ్రాసినది
25 పోటీకి పిలుపు కత్తితో సయితమా ?
28 మంచి వస్త్రం పట్టుకో !
30 అతిగా మాట్లాడు, ప్రవహిస్తుంది !
31 కత్తి ఉంచేది వేగంతో కలిపితే విద్యార్థులు మేలుబంతి చూసి వ్రాసే వ్రాత
34 సీత తండ్రి
38 తలమీద పెట్టుకునేదా ? రాయి తుల్యమా ?
39 ఇదికూడా పలకి సంబంధించినదే కాని ఇంగ్లీషు మాట !
40 వల వెయ్యటం ఆపు ! ప్రేమ ఉన్నది.

నిలువు

1 బిజ్జల మహారాజులో ఒక భావం
2 కదంబ (వృక్షము)
3 మద్య—
4 కత్తి
5 దీనికి రాని చుట్టమును గ్రక్కున విడువంగ వలయు గదా !
6 ముఖంమీద కనిపించేది
7 నిప్పు
8 ఆ తట్టు వడి గల గుర్రము.
10 తిరస్కారం సైతునా ?
11 ప్రమాదం !
12 కరండమా ?
14 తమ్ముడికి కావలసినవాడు
15 అదే' వరమిచ్చు ప్రభువు !
16 చిందరవందర అయిపోయిన గొప్పతనం !
17 వేదాంగమా ? వృక్ష విశేషమా ?
18 పాత్రలు
22 తెర—
24 వేడి కానిది
26 ముక్కుకి తగిలేది !
27 తొడుక్కునేది తొడ్పు !
29 తలక్రిందులుగా ప్రతిజ్ఞ
30 మర్యాదలేకుండా అతను ఉపయోగించు !
32 బేజారయిపోయిన వాటిలో కప్పుకునే దుప్పటి
33 ద్రిమ్మరి తల మార్చేయండి
34 బంట్రోతా ?
35 కుదురుగా పడ్డీకి ఇస్తే తాకట్టుకనిపించు మానదు
36 బాగా తురిమితే పక్షి
37 కర్షకునిలో రక్షణ

68-వ గళ్లనుడికట్టుకు జవాబు



యజమానురాలు పనిమని షితో నీవుఅన్నంతింటున్నావా? గడ్డితింటున్నావా?

పనిమనిషి -మీరు తినగా మిగిలినదే కదండి తింటూంట.

అర్ అప్పారావు (పిఠాపురం)

వినాయకచవితి సంచిక!

ప్రత్యేక ఆకర్షణలు

* బాపు కార్టూన్ కథ
* శకటయోగం - వాకాటి పాండురంగారావు (కథ)
* ఋణానందలహరి - ముళ్లపూడి వెంకటరమణ
* దేవయ్య కథ - ర్యాలి సూర్యనారాయణ
  బాలసాహితి కొత్త సీరియల్ ప్రారంభం!
* గిరీశం లెక్చర్
* హోటలు భోజనం - రంగధామ్ (కథ)
* స్నేహం - 'సుకుమార్'

*** సరికొత్త సినిమా శీర్షిక ప్రారంభం!**

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

నవలల పోటీలు

వివరాలు

(2-8-61 సంచికలో)

దీపావళి పోటీలు

వనితాలోకం వ్యాసరచన పోటీ

వివరాలు

(23-8-61 సంచికలో)

కథల పోటీ

వివరాలు

(9-8-61 సంచికలో)

పొట్టికథలు

ఏకోతి అయితేనేం!

ఒకచోట ఒక పెద్దసభ జరిగింది. ఆసభకు అధ్యక్షత వహించిన పెద్దమనిషి, అందరూ మాట్లాడ్డం అయింతర్వాత, అధ్యక్షుని తుదిపలుకులు చెబుతున్నాడు. ఇంతలో ఎవరో వచ్చి, ఆయనకో కాగితం ఇచ్చి చిన్నగా చెవిలో ఏదో చెప్పి వెళ్ళిపోయాడు. వెంటనే ఆ అధ్యక్ష మహాశయుడు "క్షమించాలి ఇంతకుముందు, అంటే అయిదు నిముషాల క్రితం ప్రసంగించినవారు శ్రీ హనుమంతరావుగారు కాదని, శ్రీ ఆంజనేయులుగారని గమనించవలెను" అని ప్రార్థనపూర్వకంగా సభవైపు చూశాడు. ఇదివిని సభలో నుండి ఒక గొంతుక "ఏకోతి అయితే నేం?" అని అరిచింది!

* * *


భగవంతుడు:–నరుడా నీ కోరికేమి?


నరుడు:–"స్వామీ - నేను సత్కృతుండను గనుక కొన్ని కోరికలు నిర్భయంగా తీర్చమని మిమ్ములను వేడుకుంటున్నాను. నా కోరికలు–"డబ్బింగు సినిమాల సృష్టి", తమిళసోదరుల "తెలుగు పాట", "తాలూకాఫీసు జవాన్ను", "కలెక్టర్ ఆఫీసు డిస్పాచి క్లర్కు"ను, "బడిపంతులు"ని–సృష్టిలో నుండి తొలగించమని" మనవి.

కోట్యాడి రాజారావు (మాచ్ ఖండ్)

Edited Printed and Published by S Radhakrishna at the Andhra Patrika Press 6 & 7 Thambuchetty Street, Madras-1. Chief Editor S. Sambhu Prasad.






తప్పక చూడండి
అపూర్వ సాహస కృత్యాలతో నిండియున్న చిత్రం
VISVA SANTHI PICTURES MADRAS
విశ్వశాంతి వారి
విప్లవస్త్రీ
మాటలు, పాటలు
సముద్రాల (జూనియర్ & సీనియర్)
సంగీతం.. సామర్తి * దర్శకుడు.. తిరుముగం
నిర్మాత
U. విశ్వేశ్వరరావు. B.Sc.